'పాడి'తో మెరుగైన ఫలితాలు రాబట్టండి



12లో

● రైతులకు కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు పిలుపు
● రాకోడులో 'ఏడాదికో దూడ' పథకం ప్రారంభం

'ఏడాదికో దూడ' కరపత్రం విడుదల చేస్తున్న దృశ్యం

www.andhrajyothy.com viziayanagaram

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



12 విజయనగరం

సోమవారం 21 ఆగస్టు 2017



రాయితీ రుణాలకు జీఎస్టీ సెగ

● నిరుద్యోగ యువతపై అదనపు భారం

(కలెక్టరేట్)

ప్రభుత్వం అందిస్తున్న రాయితీ రుణాలకూ జీఎస్టీ సెగ తుగులుతోంది. తప్పని పరిస్థితిలో నిరుద్యోగ యువత భరించేందుకు ముందుకు వస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు, వికలాంగుల సంక్షేమ శాఖలు ఆధ్వర్యంలో ప్రభుత్వం నిరుద్యోగ యువకులకు రాయితీపై రుణాలు మంజూరు చేస్తోంది. ఇవి కూడా కాస్త పలుకు బడి ఉన్న వారికి మాత్రమే అందుతున్నాయి. అష్టకష్టాలు పడి రుణాలు దక్కించుకుంటున్న వాఇకి ఈ ఏడాది నుంచి జీఎస్టీ బెడద తగిలింది. రుణాలు దక్కించుకున్నామన్న ఆనందం కంటే పన్నుల రూపంలో రుణం మొత్తం తగ్గడంతో వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద, మధ్య తరగతి ప్రజలుకు జీఎస్టీ మేలు చేస్తుందని ఆశించినప్పటికీ తీవ్ర నిరాశనే - మిగతా 9లో

'తోటపల్లి'కి నిధుల గండి



తోటపల్లి భారీ సాగునీటి ప్రాజెక్టు

'తోటపల్లి' ప్రాజెక్టు నుంచి నిర్దేశించిన ఆయకట్టుకు నీరందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా భారీగా నిధులు కేటాయించి పనులు పూర్తి చేయిస్తోంది. కాగా కేంద్రం నుంచి అందాల్సిన సాయం సకాలంలో అందకపోవడం, సవరించిన ప్రతిపాదనలు కాదని 2012 నాటి అంచనా వ్యయాన్నే పరిగణనలోకి తీసుకుంటామని పార్లమెంటరీ స్థాయీ సంఘం తేల్చిచెప్పడంతో పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. దీంతో కేంద్ర ప్రభుత్వం నుంచి అందాల్సిన సాయంలో భారీగా కోత పడనుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడుతోంది. రెండు జిల్లాల ఎంపీలు పార్లమెంటులో గొంతు విప్పితేనే నిధులు వచ్చే అవకాశముందని అంతా భావిస్తున్నారు.

● సమీక్షలతో సరిపెట్టిన పార్లమెంటరీ స్థాయీ సంఘం
● కేంద్రం ఇవ్వాల్సింది రూ.17 కోట్లేనన్న బృందం
● ఇక భారమంతా రాష్ట్ర ప్రభుత్వంపైనే!

(పార్వతీపురం)

తోటపల్లి ప్రాజెక్టుకు నిధుల గండం వెంటాడుతూనే ఉంది. సుమారు 775 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణమైన ప్రాజెక్టుకు కేంద్రం నుంచి అందాల్సిన భారీ సాయంలో గండి పడుతోంది. సుమారు రూ.78 కోట్లు వస్తాయని భావించిన యంత్రాంగానికి కేంద్ర పార్లమెంటరీ స్థాయీ సంఘం సభ్యులు ఝలక్ ఇచ్చారు. 2012 నాటి అంచనా వ్యయం మేరకు ఇంకా కేంద్రం నుంచి ప్రాజెక్టుకు కేవలం రూ.17 కోట్లు మాత్రమే రావాల్సి ఉందని తేల్చేశారు. దీంతో ఇప్పుడీ భారమంతా రాష్ట్ర ప్రభుత్వంపైనే పడేలా ఉంది. సాగు నీటి ప్రాజెక్టుల పరిశీలనకు కేంద్ర ప్రభుత్వం హుకుంసింగ్ ఆధ్వర్యంలో నియమించిన స్థాయీ సంఘం సభ్యులు తోటపల్లి భారీ సాగునీటి ప్రాజెక్టుకు సంబంధించి సమీక్షలకే - మిగతా 9లో

సేవా పురుషోత్తముడు

● వినూత్న బోధనతో ఆకట్టుకుంటున్న మాస్టారు 2లో

కబడ్డీకి వరం

మధ్యపేజీల్లో



12లో

సినీనటి కళ్యాణిని సన్మానిస్తున్న దృశ్యం

'ఆదిభట్ల'కు నీరాజనం

● ఘనంగా ప్రారంభమైన జయంత్యుత్సవాలు

గమనిక

'ఆంధ్రజ్యోతి' విజయనగరం టాబ్లాయిడ్ లో ఆదివారం 'ప్రేమోన్మాదం' శీర్షికతో వార్త ప్రచురించిన సంగతి తెలిసిందే. యువతికి నిప్పంటించి... ఆ తరువాత ఆత్మ హత్య చేసుకున్న యువకుడు హరిసంతోష్. ఆయన ఫొటోకు బదులుగా విజయనగరానికి చెందిన మరో యువకుడి ఫొటోను 'ఆంధ్రజ్యోతి' విజయనగరం టాబ్లాయిడ్‌లో ప్రచురించడమైనది. ఈ పొరపాటుకు చింతిస్తున్నాం.

- ఎడిటర్



12లో

సాలూరులో హ్యాపీసండే సందడి

సస్పెండైన ఉద్యోగులకు ఊరట

● ఆరోపణలపై సత్వర విచారణ ● ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

(శృంగవరపుకోట)

వివిధ కారణాలతో సస్పెండైన ఉద్యోగులకు ప్రభుత్వం ఊరట క ల్పించనుంది. వీరిపై విచారణ చేపట్టి సత్వర నాయం జరిగేలా ఉత్త ర్వులను జారీ చేసింది. దీంతో ఇతరేతర కారణాలతో ఉద్యోగాల నుంచి సస్పెండైన ఉద్యోగులకు ఈకొత్త జీవోతో కొంత వెసులుబాటు క లుగనుంది. ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్నవారిలో పలువురు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి వారిపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ), సెంట్రల్ బ్యూరో ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) వంటి సంస్థలు దాడుచేసి కేసులు నమోదు చేస్తున్నాయి. ప్రత్యక్షంగా, ప రోక్షంగా దొరికిన వారిని సస్పెండ్ చేస్తున్నారు. అవినీతికి పాల్పడిన ఉద్యోగులకు శాఖపరంగాను చర్యలకు బాధ్యులవుతున్నారు. అయితే ఏళ్ల తరబడి శాఖాపరమైన దర్యాప్తు పేరిట కాలయాపన చోటుచేసుకుంటుంది. కొన్ని సందర్భాల్లో ఈ దర్యాప్తు వారి ఉద్యోగ విరమణ స మయం వరకు కొనసాగుతోందని అతిశయోక్తి కాదు. దీంతో ఆ రోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగులు మానసికంగా కుంగిపోవడమే కాకుండా వారికి రావాల్సిన పరిహారం పొందలేకపోతున్నారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులు ఇలాంటి వారికి కొంత ఉపశమనం కలిగిస్తున్నాయి. ఉద్యోగులు సస్పెండైతే వారు తమ ఉద్యోగం నుంచి పదవీ విరమణ చేసే లోపే విచారణలన్నీ పూర్తి చేయాలని ఈ జీవోలో ప్రభుత్వం పేర్కొంది. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ద్వారా సస్పెండైన ఉద్యోగుల విషయంలో కొన్ని వెసులుబాటులు కల్పించింది. డిసిప్లినరీ కేసుల విషయంలో మూడు నెలలు, ఇతర కేసుల వి ష యంలో ఆరునెలల గడువు తీసుకుని దర్యాప్తు పూర్తి చేసి సంబంధి ంత అధికారులకు నివేదిక సమర్పించాలి. ఈవిధంగా దర్యాప్తును సకాలంలో పూర్తి చేయకపోతే విచారణ అధికారులు బాధ్యులు కానున్నారు. సస్పెండైన ఉద్యోగుల విషయంలో వారు పదవి విరమణ చే సిన తరువాత ఎట్టి పరిస్థితిలోను విచారణ చేపట్టకూడదని జీవో స్పష్టంచేసింది.

ప్రయోజనమే...



సస్పెండైన ఉద్యోగులకు ప్రభుత్వ ఉత్తర్వులు ఎంతో ఉ పయోగకరంగా ఉంటాయి. ఆ రోపణలు, ఏసీబీకి చిక్కినా ఉద్యోగం నుంచి తాత్కాలికంగా తొలగిస్తారు. చాలా సందర్భాల్లో ఆ ఆరోపణలు రుజువు కావు. ఆ సమయంలో సదరు ఉద్యోగి ఎంతో మానసిక వేదనకు గు రవుతాడు. ఈ స్థితిని ఎదుర్కొంటున్న ఉద్యో గులకు ప్రభుత్వ జీవోతో మేలు చేకూరుతుంది.

-ఎస్.వి.ఎస్‌సుధాకర్, ఏపీఎన్‌జీవో తాలూకా అధ్యక్షుడు, శృంగవరపుకోట

నిర్ణయం మంచిదే..



ఆరోపణలతో సస్పెండైన ఉద్యోగులు విచారణ పూర్తయ్యేలోపే ఉద్యోగ విరమణ చేస్తున్నారు. ఈలోగా విచారణ పూ ర్తయితే ఎంతో ప్ర యోజనం. ఇతరేతర కారణాలు, కొందరు కక్షలకు ఉద్యోగాల నుంచి సస్పెండవుతున్నారు. ఇలాంటి న్యాయం జరగాలి. ప్రభుత్వ కొత్త జీవో అ మలులో జాప్యం లేకుండా చూడాలి.

- జెర్రిపోతులమురళి, ఏపీఎన్జీవో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు,

నాగావళికి జల కళ

● రెండు గేట్ల నుంచి దిగువకు నీటి విడుదల



తోటపల్లి వద్ద దిగువకు నీటి విడుదల ..

తోటపల్లి (గరుగుబిల్లి): తోట పల్లి భారీ సాగునీటి ప్రాజెక్టు పరిధి లోని నాగావళి నదిలో క్రమేపీ వరద ప్రవాహం పెరుగుతోంది. ఆదివారంనాటికి 105 మీటర్ల సామ ర్థ్యానికి గాను 104.04 మీటర్ల నిల్వ ఉంది. పైనుంచి నదిలోకి 5650 క్యూసెక్కులకు పైగా ప్రవాహం రాగా, స్పిల్‌వేకు చెందిన రెండు గేట్ల నుంచి దిగువకు సుమారు 2121 క్యూసెక్కుల మేర నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కుడి, ఎడమ, కుడి, పిల్ల కాలువల నుంచి సాగునీరు సరఫరాను కొంతమేర తగ్గించినట్టు ప్రాజెక్టు డీఈ ఎస్.పాండు తెలిపారు. కుడి కాలువ నుంచి 600 క్యూసెక్కులు, ఎడమ కాలువ నుంచి 414 క్యూసెక్కులు, కుడి పిల్ల కా లువ నుంచి 106 క్యూసెక్కుల మేర సరఫరా చేస్తున్నామ న్నారు. ప్రస్తుతం ప్రమాదం లేనప్పటికీ అప్రమత్తంగా ఉన్నామన్నారు. ఒడిశాలో అధిక వర్షాలు కురిసిన పక్షంలో మరింతగా ప్రవాహం పెరిగే పరిస్థితి ఉందన్నారు.




సువర్ణముఖిలో నీటి ప్రవాహం

సువర్ణముఖిలో నీటి ఉధృతి

సీతానగరం: నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సువర్ణముఖీన దిలో నీటి మట్టం పెరిగింది. జూన్, జూలైల్లో వర్షాలులేక నదిలో నీరుఅడు గంటింది. అయితే ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు నదిలో నీరు ప్రవ హించడంతో ఈ ప్రాంత రైతులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

సేవా పురుషోత్తముడు

●ఆదర్శంగా పురుషోత్తమరావు మాస్టారు ● పేద విద్యార్థులకు చేయూత ● వినూత్నంగా బోధన



బోధనలో పురుషోత్తమరావు

గుర్ల: తరగతి గదిలో పాఠాలు బోధిస్తే గురువు బాధ్యత అంతటితో తీరిపోతోందని అనుకుంటున్న రోజులివి.. ఇంకా ఆశిస్తే పి ల్లలకు మంచి మార్కులు వచ్చేలా కృషి చే స్తే చాలని మరికొందరు భావిస్తుంటారు. కా నీ, అల్లం పురుషోత్తమరావు మాత్రం విద్యా ర్థులను సమగ్ర విజ్ఞానవంతులుగా తీర్చిది ద్దేందుకు కృషి చేస్తున్నారు. పుస్తకాల తో పాటు, జీవితంలోని పాఠాలను విద్యార్థులకు అందిస్తేనే గురువు బాధ్యత పరిపూర్ణ మ వుతుందన్న దృష్టితో ముందుకుసాగుతున్నా రు. విద్యార్థులను ఆదర్శనీయులుగా తీర్చడం తోపాటు సేవా బాటలో పయనిస్తున్నారు. గుర్ల మండలంలోని పాలవలస పంచాయతీ పరిధిలోని నల్లచెరువు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ మరో తన సేవలతో స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

చిన్నారుల్లో సాహిత్యాభిలాషకు..

విద్యార్థుల సంక్షేమంతోపాటు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. దాతల స హాయం తీసుకుంటున్నారు. ఆయన కృషికి ఎంతోమంది చేదోడుగా నిలుస్తున్నారు. మం డలంలోని ఉపాధ్యాయులు సహకరిస్తున్నా రు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు రాసిన క థలు, గేయాలు, చిత్రాలను సమకూర్చి బాల నేస్తం పుస్తకాన్ని రెండు వేలు ముద్రలు వే యించారు.

విద్యార్థులు పౌష్టికాహార లోపంతో బాధ పడుతున్నట్టు గుర్తించి పౌష్టికాహార వితరణ పథకాన్ని 2011లో శ్రీకారం చుట్టారు. గుర్ల మండలంలో డ్రాపౌట్స్ బాలికలు అధికంగా ఉ న్న పాఠశాలను గుర్తించి ఆయా పాఠశాలల్లో ప్రభుత్వ మధ్యాహ్న భోజనంతో పాటు, అద నంగా వారానికి రెండు గుడ్లు చొప్పున నెలకు 200 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. సుమారు 28 పాఠశాలల్లో రెండు వేల మందికి నెలలో ఎనిమిదిసార్లు లబ్ధి చేకూరేలా పథకం ఏర్పాటు చేశారు.

టీవీ, రేడియోల ద్వారా పాఠాలు

విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థమయ్యే రీతిలో తన సొంత ఖర్చుతో ఓటీవీని సమకూర్చారు. రోజూ ఓ గంట ప్రతి పాఠాన్ని యానిమేషన్ బొమ్మల రూపంలో టీవీ ద్వారా బోధిస్తున్నారు. అలాగే రేడియో కార్యక్రమాలను రోజూ చిన్నారులకు వినిపిస్తు న్నారు.

సేవలు బాధ్యతగా స్వీకరిస్తున్నా..



చదివేందుకు అవకాశం లేని పేద విద్యార్థులకు సాయమందించడం బాధ్యత గా నేను భావిస్తున్నా. నా ఆలోచనకు అమ్మా సేవా సొసైటీ వారు ఆర్థికంగా సహ కారమందిస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఎంతో కొంత సాయం చేయాలని కోరుతున్నాం. ఇందులో పుణ్యంతోపాటు సంతృప్తి ఉంటుంది.

- అల్లం పురుషోత్తమరావు (ప్రధానోపాధ్యాయులు), నల్లచెరువు

మాస్టారు పొందిన అవార్డులు..

2007లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, మదర్‌థెరిసా సేవా సంస్థ ద్వారా సేవారత్న పురస్కారం, కనకమ హాలక్ష్మి కల్చరల్ అండ్ సోషల్ వెల్ఫేర్ వారి ద్వారా మేల్ ఆఫ్ ది ఇయర్ అవార్డు, అనురాధ మెమోరియల్ సొసైటీ గురుదేవోభవ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు. 2007 గుర బ్రహ్మ అవార్డు పొందారు. 2009 లో ఉగాది పురస్కారం అందుకున్నారు.

అమ్మా సొసైటీ సహకారంతో..

ఏటా రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని 30మంది ని రుపేద ప్రతిభ గల విద్యార్థులకు గుర్తించి వారి చదువుకు అయ్యే ఖర్చును ఆయన భరిస్తున్నారు. ఇప్పటివరకు అమ్మా సొసైటీ ద్వారా నాలుగు కళాశాలల నుంచి 60మంది విద్యార్థులకు ఆర్థిక సాయమందిం చారు.ఈ సంస్థ ద్వారా సాయం పొంది చదివిన వారిలో డాక్టర్లు, ఇంజనీర్లు, రీసెర్చ్ స్కాలర్లు, వ్యవసాయ శాస్త్రవేత్తలుగా ఎదిగిన వారున్నారు. పేద గర్భిణులకు మరోవైపు సహకారమందిస్తున్నారు. మందులు ఉచితంగా అందిస్తున్నారు.



అమ్మా సొసైటీ ద్వారా మంత్రి మృణాళిని విద్యార్థులకు సాయమందిస్తూ.. (ఫైల్)

ఏరియా ఆసుపత్రిలో అంధకారం

● పార్వతీపురంలో రోగులకు తప్పని పాట్లు

● ఇన్‌చార్జిల పాలనతో కష్టాలు

●సెల్‌ఫోన్ వెలుగులో సేవలు



సెల్ ఫోన్ వెలుగులో పరీక్షిస్తున్న సిబ్బంది.. రోగులకు విసురుతున్న దృశ్యం

పార్వతీపురం టౌన్: స్థానిక ఏరియా ఆ సుపత్రిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇటీవల ఆసుపత్రి ఆవరణలో నూతనంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. కానీ, కానీ హెచ్‌టీ లైన్ నుంచి కనెక్షన్‌ను ఏర్పాటు చే యలేదు. విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు ఆది వారం ఉదయం 8నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్‌శాఖ సిబ్బంది స మయం తీసుకున్నారు. దీంతో ఆసుపత్రిలో విద్యుత్ సరఫరా సేవలు నిలిచిపోయాయి. ఈ సమయంలో జనరేటర్ ద్వారా విద్యుత్ సరఫరా చేయాల్సి ఉన్నప్పటికీ అలా జరగలే దు. దీంతో రోగులకు యాతన తప్పలేదు. 12గంటల సమయంలో ఆసుపత్రికి చెందిన విద్యుత్ విభాగం సిబ్బంది జనరేటర్ మర మ్మతుకు ప్రయత్నించారు. దీంతో సుమారు సుమారు 10 గంటలపాటు విద్యుత్ సరఫరా కాకపోవడంతో సాధారణ వార్డులతో పాటు ప్రత్యేక వార్డులు, ఐసీయూ, తదితర వార్డుల్లో ఉన్న రోగులు పడిన అవస్థలు వర్ణనాతీతం. క్షతగాత్రులకు చికిత్సలందించేందుకు సెల్‌ఫో న్ వెలుగు సాయంతో వైద్య సిబ్బంది రోగుల కు సేవలందించారు. విద్యుత్ అంతరా యంతో బాలింతలు మరీ సమస్య ఎదుర్కొ న్నారు.

ఏరియా ఆసుపత్రికి పెద్ద దిక్కయిన సూపరింటెండెంట్ డాక్టర్ నాగభూషణరావు బదిలీపై వెళ్లిపోవడంతో ఇన్‌చార్జీల పాలనలో నిర్వహణ జరుగుతోంది. దీంతో అలానాపా లన లేకపోవడంతో గత కొన్ని రోజులుగా ఆసుపత్రి నిర్వహణ అధ్వానంగా ఉన్నట్లు పలువురు రోగులు, వారి బంధువులు ఆరోపి స్తున్నారు.

హృద్రోగులకు నేడు వైద్య పరీక్షలు

కొమరాడ : గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు పార్వతీపురం లయన్స్ క్లబ్‌లో సోమవారం వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు ఈవోపీఆర్డీ కేకేకే వర్మ చెప్పారు. పార్వతీపురం ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ ఆదేశాల మేరకు ప్రత్యేక శిబిరాన్ని వైద్యులు నిర్వహిస్తున్నారన్నారు. గ్రామాల్లో గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు పార్వతీపురం లయన్స్ క్లబ్‌కు వచ్చేలా చర్యలు తీసుకురావాలని కార్యదర్శులకు సూచించారని తెలిపారు. గ్రామాల్లో ఉన్న రోగులు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు, మందులను అందజేస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గిజబలో దాహం కేకలు..

మరమ్మతుల్లో బావులు, బోరుబావులు
స్పందించని అధికార యంత్రాంగం
గగ్గోలు పెడుతున్న గ్రామస్థులు

(గిజబ (గరుగుబిల్లి)

నిర్వాసిత గ్రామమైన గిజబలో దాహం కేకలు వినిపిస్తున్నాయి. గ్రామస్థులు తీవ్ర నీటి ఎద్దడితో బాధపడుతున్నారని తోటపల్లి ఎంపీటీసీ సభ్యుడు మండల శంకరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేఖరులతో ఆదివారం మాట్లాడారు. గ్రామ పరిధిలో 12 బోరుబావులు ఉన్నాయని వీటిలో ఆరు మరమ్మతులకు గురయ్యాయని చెప్పారు. వేసవిలో నీటి ఎద్దడి మాదిరిగా ప్రస్తుతం గ్రామంలో ఎద్దడి నెలకొందని తెలిపారు. టవర్‌వీధిలో మూడు, కోనారువీధిలో ఒకటి, రామమందిరం ప్రాంతంలో ఒకటి, అలాగే మరికొన్ని వీధుల్లో బోరుబావులు మరమ్మతులకు గురయ్యాయన్నారు. ఇక పాఠశాల పరిధిలో ఏర్పాటు చేసిన బోరుబావి లోతట్టు ప్రాంతంలో ఉండటంతో సక్రమంగా నీరందడం లేదన్నారు. గంటల తరబడి



చుక్క నీరివ్వని బోరుబావి

కొడితే కలుషిత నీరు వస్తోందని, దీంతో పాఠశాల విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. బోరుబావులు మరమ్మతు విషయమై సంబంధిత అధికారులకు విన్నవించినా స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

తాగునీటి సౌకర్యం లేక వేరే ప్రాంతాల నుంచి తెచ్చుకోవలసిన పరిస్థితి నెలకొందని అసహనం వ్యక్తం చేశారు. అలాగే గ్రామ పరిధిలో పారిశుధ్య నిర్వహణ పనులు సక్రమంగా చేపట్టలేదన్నారు. కొన్ని వీధుల్లో నిర్వహించి, మరికొన్ని వీధుల్లో నిర్వహణ చేయక పోవడంతో మురుగు నిల్వలు అధికమయ్యాయని తెలిపారు. ఈ కారణంగా దోమలు విజృంభించి గ్రామస్థులు నిద్రలేమితో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. గ్రామ పరిధిలో తాగునీరు, పారిశుధ్యం పనులపై దృష్టి కేంద్రీకరించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.

త్రిచపూర్వక సూర్య నమస్కారాలు

పార్వతీపురం టౌన్ : పట్టణంలోని దుర్గగుడివీధిలో గల సర్వమంగళాదేవి పీఠం ప్రాంగణంలో జరుగుతున్న హోమ సహస్ర చండీయాగంలో భాగంగా పీఠాధిపతి, బ్రహ్మశ్రీ మురపాక కాళిదాసుశర్మ, రుత్వికుల వేదమంత్రోశ్చరణల మధ్య అమ్మవారికి త్రిచపూర్వక సూర్య నమస్కారాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు యజ్ఞకర్త మలిచేటి రాజీవ్‌రెడ్డి, కుటుంబ సభ్యులతో విఘ్నేశ్వర పూజ చేశారు. అనంతరం వాస్తు, యోగిని, క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతో భద్ర మండల ఆవాహన అర్చనలు జరిపించారు. ఉదయం 8 గంటల నుంచి అమ్మవారికి అభిషేకాలు, సహస్ర నామార్చనలు, చండీ సప్తసతీ పారాయణలు, అరుణ సౌర, మన్యుసూక్త సుదర్శన పారాయణాలు నిర్వహించారు.

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వైస్ చైర్మన్

హోమ సహస్ర చండీయాగంలో భాగంగా ఉదయం 9 గంటల సమయంలో శ్రీసర్వమంగళదేవి, రాజరాజేశ్వరీ, లోక శాంతి యజ్ఞంతోపాటు ప్రత్యేక పూజల్లో మున్సిపల్ వైస్‌చైర్మన్ బెలగాం జయప్రకాష్‌నారాయణ, జియ్యమ్మవలస మండల ఎంపీపీ దత్తి కామేశ్వరీ, మాజీ గ్రంథాలయ చైర్మన్ దత్తి లక్ష్మణరావు పాల్గొన్నారు. యజ్ఞకర్తతో పాటు ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వారికి కాళిదాసుశర్మ అమ్మవారి శేష వస్త్రాలను అందజేశారు. సాయంత్రం 5 గంటల నుంచి చండీ హోమం, సహస్ర లింగార్చన, రుద్ర, సుదర్శన హోమాలు, అష్టదిగ్బలి, నీరాజన మంత్రపుష్ప స్వస్తి వాచనములను రుత్వికులు నిర్వహించారు.



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మున్సిపల్ వైస్‌చైర్మన్ జయప్రకాష్‌నారాయణ, ఎంపీపీ దత్తి కామేశ్వరీ

ముమ్మరంగా ఉభాలు



ముమ్మరంగా దమ్ములు చేపడుతున్న రైతులు

గరుగుబిల్లి : బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా కురుస్తున్న వర్షాలతో ముమ్మరంగా వరి ఉభాలు నిర్వహిస్తున్నారు. గత కొద్ది రోజుల క్రితం వర్షాలు లేక సాగు నీటి సౌకర్యం అందని ప్రాంతాల్లో ఊభలు కాని పరిస్థితి నెలకొంది. కొద్దిపాటి వర్షం కురిసినా నారుమళ్లకే పరిమితమైంది తప్ప పంట పొలాల్లో నీరు చేరని పరిస్థితి ఏర్పడింది. దీంతో రైతులు పొడి దుక్కులు దున్ని వెనుకడుగు వేశారు. మండలానికి సంబంధించి సుమారు 6005 హెక్టార్లలో ఉభాలు కావలసి ఉండగా 6 వేల ఎకరాల్లోనే నిర్వహించారు. నాగావళి కుడి, ఎడమ ప్రధాన కాలువల పరిధిలో సాగునీరు పుష్కలంగా అందడంతో ఆ ప్రాంతాల్లో పూర్తి కావచ్చాయి. మండలంలోని గొట్టివలస, గొల్లవానివలస, తులసిరామినాయుడువలస, కొంకడివరం, దళాయివలస, సీతారాంపురం, గరుగుబిల్లి, తదితర గ్రామాల్లో ఉడుపులు అవ్వని పరిస్థితి నెలకొంది. వర్షాలు కురవకపోవడంతో రైతుల్లో ఆశలు సన్నగిల్లాయి.

అల్పపీడనం కారణంగా వరుసగా నాలుగు రోజులగా వర్షాలు కురవ డంతో పంట పొలాల్లో అవసరమైన నీరు చేరడంతో ముమ్మరంగా పనులు నిర్వహిస్తు న్నారు. పలు గ్రామాల్లోని చెరువులు అంతం త మాత్రంగానే నీటి నిల్వలు ఉన్నాయి. ప్రస్తుతం ఉభాలు అయిన తదుపరి నీటి కొరత కొంతమేర నెలకొనే పరిస్థితి ఉంది. తదుపరి వరుణుడు కరుణిస్తే రైతులకు శ్రమ ఉండదు. లేదంటే కష్టాలు తప్పవు.

డ్రంకెన్ డ్రైవ్‌లో నలుగురి అరెస్టు

బలిజిపేట: మద్యం తాగి వాహనాలు నడుపుతున్న నలుగురిని అరెస్టు చేసినట్టు ఎస్‌ఐ వై.సింహాచలం తెలిపారు. శనివారం రాత్రి మద్యం తాగి వాహనాలు నడుపుతున్న నలుగురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ తెలిపారు. చెల్లింపేటకు చెందిన బెవర స్వామినాయుడు, బలిజిపేటకు చెందిన చిగురుకోట పార్థసారథి, అరసాడ ఎ.పాదాలు, ఎం.సూర్యనారాయణను అరెస్టు చేశామన్నారు. వినాయక చవితి సందర్భంగా మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు అనుమతులు తీసుకోవాలని ఎస్‌ఐ చెప్పారు. మైక్‌సెట్‌లు ఏర్పాటు చేసే మండపాల వారు తప్పనిసరిగా పోలీసు అనుమతులు లేకపోతే మైక్‌సెట్‌లు స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు.

డీజె సౌండ్‌సిస్టం నిషేధించామన్నారు. ఎక్కడ ఏర్పాటు చేయరాదని చెప్పారు. అలాగే నిమజ్జనాల్లో బాణసంచా నిషేధించామని ఎవరైన వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ తెలిపారు. నిర్వహకులు ఈ విషయం గుర్తించాలన్నారు.

వేదమాత నామస్మరణం.. మానవ జీవితానికి దిక్సూచి

● మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీదేవి



గాయత్రీ పూజల్లో పాల్గొన్న చైర్‌పర్సన్

పార్వతీపురం టౌన్ : వేదమాత గాయత్రీదేవి నామ స్మరణ మానవ జీవితానికి దిక్సూచి వంటిదని మున్సిపల్ చైర్ పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి పేర్కొన్నారు. పట్టణంలోని కొత్త వలస 5వ వార్డుమణికంఠకాలనీలో స్వామి సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు దేవకోటి వెంకటనాయుడు, కె.రామ్మోహనరావుల ఆధ్వర్యంలో కొండూరు శ్రీనివాసరావు, సర్వసిద్ధి శ్రీరాములు ఆదివారం నిర్వహణలో జరిగిన 9 కుండముల గాయత్రీ మహా యజ్ఞానికి చైర్‌పర్సన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యజ్ఞయాగాదుల వల్ల మన చుట్టూ ఉన్న గాలి శుద్ధి అవ్వడం వల్ల మనం మంచి గాలిని పీల్చుకొనే అవకాశం ఉందన్నారు. మాన నవ నిర్మాణానికి నవ సూత్రాలను పాటించాలన్నారు. ప్రకృతిని ఆరాధించడం వల్ల పర్యావరణాన్ని కాపాడిన వారిమవుతామన్నారు. మానవ జన్మను సార్ధకత చేసుకోవడానికి ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలన్నారు. అందరిలో నువ్వు నీలో అందరూ అన్న తాత్విక ఆలోచనలు వల్ల ఆనందంగా జీవితాన్ని సుఖమయం చేసుకోవచ్చునని అన్నారు. అహం, స్వార్థం, అసూయ అనేవి మానవ జీవితంలో అనేక సమస్యలకు కారణమవుతాయి. సజ్జన సాంగత్యము వలన మనలో ఉన్న బలహీనతలు తొలగి విలువైన జీవితం ఏర్పడుతుందన్నారు. స్వాతిక ఆహారం వలన స్వాతిక చింతన ఏర్పడి తద్వారా జన్మసాఫల్యత కలుగుతుందన్నారు. మూఢ నమ్మకాలను విశ్వసించకుండా శాస్త్రీయ దృక్పథములను అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాయితీ పరివార్ సభ్యులతో పాటు ఆ వార్డు కౌన్సిలర్ చొక్కాపు వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా పర్యాటక పనులు

సుంకి (గరుగుబిల్లి) : తోటపల్లి ప్రాజెక్టు పరిధిలోని కుడి మట్టికట్ట దిగువ ప్రాంతంలో పర్యాటక పనులు చురుగ్గా నిర్వహిస్తున్నారు. ఈ ప్రాంతం పర్యాటకానికి అనువుగా ఉండడంతో గతంలో కొంతమేర నిధులు మంజూరు చేసి ప్రాజెక్టులో బోటు షికారు ఏర్పాటు చేశారు. అది కొద్ది రోజుల తర్వాత మరమ్మతులకు గురయ్యింది. దీంతో పర్యాటకుల సంఖ్య కొంత మేర తగ్గింది. నిలిచిన పనులపై పార్వతీపురం ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ ప్రత్యేక దృష్టి సారించి పర్యాటక ప్రాంత అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ దృష్టికి తీసుకవెళ్లారు. దీంతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సుమారు రూ.70 లక్షల నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో ఇప్పటికే సీసీ రోడ్డు, ప్రధాన రహదారికి ఆనుకుని ప్రహరీ తదితర పనులు చేపట్టారు. కుడి పిల్ల కాలువకు ఆనుకుని ఈ ప్రాంతం ఉండటంతో అవసరమైన రక్షణ గోడ మట్టికట్ట శివారు వరకు నిర్మించాలని పీవో ఆదేశించారు. దీంతో కొంతమేర పనులు జరిగాయి. ఈ ప్రాంతం అత్యంత ఆకర్షణీయంగా ఉండేందుకు పలు నిర్మాణాలను రూపొందిస్తున్నారు. పర్యాటకులు కూర్చొనేందుకు, అలాగే పార్కు ఏర్పాటు చేసి పలు రకాల మొక్కలను కడియం నుంచి తెప్పించి సుందరీకరించనున్నారు. మొత్తంపై ఈ ప్రాంతం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దితే తగిన గుర్తింపు లభిస్తుంది.



పర్యాటక కేంద్రంలో నిర్మిస్తున్న షెడ్డు

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలిసినవారు సంప్రదించవలిసిన ఫోన్ నెంబర్లు
99854 11514,
Salur 7386895676
Bobbili 9963393229
Parvatipuram (ACO) 9490940067
365 రోజులు 24 గంటలూ మా సిబ్బంది మీకు అందుబాటులో...

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనలు కొరకు సంప్రదించవలిసిన ఫోన్ నెంబర్లు:99854 11066
Srinivas (A.O): 99854 11643
365 రోజులు 24 గంటలూ మా సిబ్బంది మీకు అందుబాటులో...

పరీక్షలకు పర్యవేక్షించిన ఎంపీడీవో

పార్వతీపురం : సాక్షర భారత్ కేంద్రాల ద్వారా నిర్వహిస్తున్న జాతీయ సార్వత్రిక విద్యా పాఠశాలలకు సంబంధించిన పరీక్షలను ఎంపీడీవో కె.కృష్ణారావు పర్యవేక్షించారు. మండలంలోని ఎల్ఎన్ పురం, చినబొండపల్లి, వెంకంపేట, తదితర గ్రామాల్లో ఆదివారం పరీక్షలను నిర్వహించారు. 723 మంది పరీక్షలు హాజరుకావాల్సి ఉండగా 589 మంది పరీక్ష రాశారు. ఈ పరీక్షలు జరుగుతున్న తీరుపై ఎంపీడీవో ఆధ్వర్యంలో అధికారులు పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.

సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ దాసరి ఈశ్వరరావు ఆధ్వర్యంలో పరీక్షల నిర్వహణ చేపట్టారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుడా అన్ని ఏర్పాట్లు చేశారు.

బైపాస్ రోడ్డుకు సెంటర్ లైటింగ్


బైపాస్ రోడ్డులో ఏర్పాటు చేస్తున్న సెంట్రల్ లైటింగ్

పార్వతీపురం టౌన్ : పట్టణంటలోని బైపాస్ రోడ్డులోని సాయి బాబా ఆలయం నుంచి భారత్ పెట్రోలియం బంకు వరకు త్వరలో సెంటర్ లైటింగ్ వెలుగు రానున్నాయి. ప్రజల విన్నపం మేరకు రూ.15 లక్షల వ్యయంతో వీటికి సంబంధించి మూడు నెలల క్రితం స్తంభాలను ఏర్పాటు చేశారు. పాతబస్టాండ్ నుంచి రాయఘడ రోడ్డు శివారు వరకు సెంట్రల్ లైటింగ్ స్తంభాల పునరుద్ధరణను వేగవంతం చేస్తున్నారు. అలాగే బెలగాం గెడ్డవీధి నుంచి చర్చివీధి వరకు సెంటర్ లైటింగ్ మరమ్మతు పనులను చేపట్టి నట్టు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి..


ప్రమాదకరంగా ఉన్న వెంకంపేట గోరిల మలుపు

పార్వతీపురం టౌన్ : పట్టణ శివారులో గల వెంకంపేట గోరీల మలుపు వద్ద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయాలని పాదచారులు, వాహన చోదకులు ఆర్అండ్బీ, పోలీసు అధికారులను కోరుతున్నారు. ఈ మలుపు వద్ద తరచూ ప్రమాదాలు జరగడంతో పలువురు పాదచారులు, ద్విచక్ర, ఆటో, ఇతరత్ర వాహనాలు ప్రమాదానికి గురికావడంతో ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్, తదితర ప్రాంతాల్లో పోలీసుశాఖ ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్టు గోరీల వద్ద కూడా ఏర్పాటు చేయాలని స్థానికులు వేడుకుంటున్నారు. రాత్రి వేళల్లో వెంకంపేట గోరీల మీదుగా వెళ్లాలంటే పాదచారులు, వాహన చోదకులు భీతిల్లుతున్నారు. వెంకంపేట గోరిలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల రహదారిలోని మైదానంవీధికి వెళ్లే మలుపుతో పాటు దీప్తి లాడ్జింగ్ కూడలి, తదితర కూడళ్ల మలుపుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని విన్నవిస్తున్నారు.

వర్షంతో రైతుల హర్షం

పార్వతీపురం టౌన్ : పట్టణంలో ఆదివారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షంతో తమ కష్టాలు తీరనున్నాయని రైతులు హర్షం వక్తం చేస్తున్నారు. మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో పట్టణ ప్రజలతో పాటు వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జూలై నెలతో పాటు ఆగస్టు నెల రెండో వారం వరకు తీవ్రమైన ఎండలు ఉండటం వల్ల పట్టణ ప్రజల విలవిలలాడిపోయారు. ఆగస్టు నెల మూడో వారంలో వరినాట్లు వేసి వరుణు దేవుడు కరుణ కోసం ఎదురు చూస్తున్న రైతులకు ఈ వర్షాలతో ఊరట లభించింది. మరో రెండు రోజుల పాటు వర్షాలు విస్తారంగా కురుసే అవకాశం ఉందని వాతావరణ శాఖాధికారులు ప్రకటించడంతో ప్రజలే సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కురుస్తున్న వర్షాలతో పట్టణంలోని ప్రధాన రహదారితో పాటు పలు వీధుల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో పాదచారులు, ఆయా వీధుల్లోని నివాసితులకు ఇబ్బందులు పడుతున్నారు.


పార్వతీపురంలో జోరుగా కురుస్తున్న వర్షం

సామాజిక సేవలో తరించండి

ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ


వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ


రోగుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న దృశ్యం

పార్వతీపురం టౌన్ : సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ తరించాలని ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. పట్టణంలోని లయన్స్ కల్యాణ మండపంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గుండె జబ్బుల ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు తమవంతు బాధ్యతగా చేపట్టాలన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ సభ్యులు వరదలు, సునామీలు, కరువు కాటకాలు, విపత్తుల సమయంలో తమవంతు సహాయ సహకారాలను అందించడం అభినందనీయమన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాల్లో ఉన్న గుండె జబ్బు రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించేందుకు లయన్స్ క్లబ్ సభ్యులు ముందుకు రావడం సంతోషదాయకమన్నారు. గుండె జబ్బు రోగులకు ఉచితంగా సేవలు అందించేందుకు వచ్చిన విజయవాడ హెల్ప్ ఆసుపత్రి వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

170 మంది రోగులకు వైద్య పరీక్షలు

మెగా వైద్య శిబిరంలో 170 మంది గుండె జబ్బు రోగులకు ఉచితంగా పరీక్షలు చేసినట్టు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యిండుపూరు గోపాలరావు తెలిపారు. గుండె పరీక్షతో పాటు ఈసీజీ, ఇకో స్కానింగ్ను తదితర పరీక్షలు నిర్వహించామన్నారు. ఐదుగురు రోగులకు విజయవాడ హెల్ప్ ఆసుపత్రిలో ఉచితంగా బైపాస్ సర్జరీ చేయించేందుకు చర్యలు చేపట్టామన్నారు. బైపాస్ సర్జరీ చేసుకొనే వారికి రూ.5 లక్షలు వరకు హెల్ప్ ఆసుపత్రి యాజమాన్యం భరిస్తుందన్నారు. మెగా వైద్య శిబిరానికి పట్టణ చిరంజీవి అభిమానులు, పార్వతీపురం క్లబ్ సభ్యులు సహాయ సహకారాలను అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి బోటు అప్పలనరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

పచ్చదన పట్టణమే లక్ష్యం

మున్సిపల్ చైర్పర్సన్ శ్రీదేవి


పండ్ల మొక్కలను పరిశీలిస్తున్న చైర్పర్సన్, వైస్చైర్మన్, పాలకవర్గ సభ్యులు

పార్వతీపురం టౌన్ : పార్వతీపురాన్ని పచ్చదన పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మున్సిపల్ చైర్పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి పేర్కొన్నారు. పట్టణంలోని బెలగాం తాగునీటి రిజర్వాయర్ వద్ద అటవీశాఖ సరఫరా చేసిన మూడు వేల పండ్ల మొక్కలను ఆమె ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, నవ్యాంధ్రప్రదేశ్ను కాలుష్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సంకల్పించారన్నారు. అందులో భాగంగానే పట్టణంలోని ప్రధాన రహదారితో పాటు బైపాస్ రోడ్డులో, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో పండ్ల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. అలాగే విశాలమైన స్థలమున్న నివాసితులు పండ్ల మొక్కలు నాటేందుకు ముందుకు వస్తే ఉచితంగా మొక్కలు అందజేస్తామన్నారు. వృక్షో రక్షతి రక్షితః అన్న పదాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని మొక్కలను నాటేందుకు సిద్ధం కావాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల సభ్యులు గ్రీన్ పార్వతీపురం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాష్నారాయణ, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

'ప్లాస్టిక్ సామగ్రి విక్రయిస్తే కఠిన చర్యలు'


వ్యాపారులకు అపరాధ రుసుము విధిస్తున్న ఇన్స్పెక్టర్ ప్రసాద్

పార్వతీపురం టౌన్ : పట్టణంలోని వ్యాపారులు ప్లాస్టిక్ సంచులు, గ్లాసులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ ప్రజారోగ్యశాఖ ఇన్స్పెక్టర్ ప్రసాద్ హెచ్చరించారు. ఆదివారం ఉదయం పట్టణంలోని పలు కిరాణా షాపుల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. బంధం వారివీధిలోని నాలుగు షాపుల్లో ప్లాస్టిక్ సంచులు, గ్లాసు లు నిల్వలున్న వ్యాపారులకు రూ.6,700లు అపరాధ రుసుము విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2015 అక్టోబర్ నుంచి పట్టణంలో ప్లాస్టిక్ సంచు లు, గ్లాసుల విక్రయాలను నిషేధించామని ఇప్పటికే చాలా సార్లు వ్యాపారులకు హెచ్చరించామని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేపడితే అపరాధ రుసుముతో పాటు మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ట్రిపుల్ ఐటీకి మిర్తివలస విద్యార్థి


విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

బలిజిపేట: మండ లం మిర్తివలస విద్యార్థి శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యాడు. వెంగా పురం శ్రీభారతి హైస్కూల్లో పదో తరగతి లో పదికి పది మార్కులు సాధించిన చిగురుకోట వినయ్కుమార్ శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యాడు. విద్యార్థి ఎంపిక పట్ల హైస్కూల్ కరస్పాండెంట్ బి.రామ్మోహన రావు, హెచ్ఎం ఎం.అప్పల నాయుడు, సిబ్బంది అభినందించారు.

గ్యాస్ సమాచారం

ఈ నెల 20 వరకు పార్వతీపురం పెంట పాటి కామరాజు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బుక్ చేసుకున్న కొమరాడ మండలం, పార్వతీపురం మండలం, పట్టణ వినియోగదారులకు ఈ నెల 21న గ్యాస్ సరఫరా చేయబడును. ఆన్లైన్ ద్వారా బుకింగ్ చేయదలచిన వారు 9666023456 నెంబర్కు ఆన్లైన్ బుకింగ్ చేసుకోవాలి. ఫిర్యాదులు, సలహాలు కోసం గ్యాస్ ఏజెన్సీ ల్యాండ్ లైన్ నెంబరు 08963-221425, 221345 నెంబర్లను సంప్రదించాలి.

సినిమా గైడ్

వెంకటేశ్వర కళామందిర్	ఫిదా
పద్మశ్రీ	జయ జానకీ నాయక
సౌందర్య	నేనే రాజు నేనే మంత్రి



తమ్మినాయుడు చిత్రపటం వద్ద నివాళు లర్పిస్తున్న ఎమ్మెల్యే పతివాడ

తమ్మినాయుడు సేవలు చిరస్మరణీయం

● ఎమ్మెల్యే పతివాడ

నెల్లిమర్ల : స్వర్గీయ కడగల తమ్మినాయుడు టీడీపీ, గ్రామాభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు అన్నారు. తమ్మినాయుడు సంతాపసభ ఆదివారం వల్లూరు పంచాయతీ బొడ్డపేటలో జరిగింది. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సువ్వాడ రవిశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి పతివాడ హాజరై ప్రసంగించారు. తొలుత తమ్మినాయుడు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నైతిక విలువలకు కట్టుబడి పనిచేసిన ఉత్తమ గుణాలున్న వ్యక్తి తమ్మినాయుడు అని గుర్తుచేశారు. ఇతరులకు సహాయం చేయడంలో ముందుండేవారన్నారు. ప్రజా సేవలో తమ్మినాయుడు ఆదర్శనీయుడు అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, పూసపాటిరేగ ఎంపీపీ మహంతి చిన్నంనాయుడు మాట్లాడుతూ తమ్మినాయుడు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం తమ్మినాయుడు ప్రజా సేవకు అంకితం కావడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సువ్వాడ వనజాక్షి, ఎయిమ్ విద్యా సంస్థల అధినేత కడగల ఆనంద్‌కుమార్, డెంకాడ, భోగాపురం ఎంపీపీలు కంది చంద్రశేఖర్, కర్రోతు బంగార్రాజు, పూసపాటిరేగ, డెంకాడ జడ్పీటీసీ సభ్యులు అకిరి ప్రసాదరావు, పతివాడ అప్పలనారాయణ, భోగాపురం సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ పతివాడ తమ్మినాయుడు, తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల శిక్షణ విభాగం డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు గేదెల రాజారావు, వైసీపీ జిల్లా నేత యడ్ల రమణమూర్తి, డీసీసీబీ వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, మత్స సత్యనారాయణ, రేగాన శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.



తమ్మినాయుడు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు మహంతి

శత శాతం అక్షరాస్యతకు కృషి

● సాక్షరభారత్ డీడీ కృష్ణమోహన్
● వినాయకపల్లిలో ఎన్ఐవోఎస్ పరీక్షల తనిఖీ



వినాయకపల్లిలో సాక్షరభారత్‌పరీక్షలను పరిశీలిస్తున్న పావని, కృష్ణమోహన్

శృంగవరపుకోట రూరల్: ఎస్.కోట మండలంలోని వినాయకపల్లిలో ఆదివారం జరిగిన ఎన్ఐవోఎస్ పరీక్షలను సాక్షరభారత్ డిప్యూటీ డైరెక్టర్ కె.కృష్ణమోహన్, రాష్ట్ర ఎన్ఐవోఎస్ పరిశీలకురాలు బి.పావని ఆకస్మికంగా పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా జరుగుతుండడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం డీడీ విలేఖరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్షకు 17376 మంది హాజరు కావాల్సి ఉందన్నారు. ఈ పరీక్షలను మార్చి, ఆగస్టుల్లో నిర్వహించామన్నారు. మార్చిలో సీ గ్రేడ్ సాధించిన 8291 మందికి, గైర్హాజరైన 9085 మందికి పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ పరీక్షలకు అభ్యాసకుల నుంచి చక్కటి స్పందన లభిస్తుందన్నారు. జిల్లాను శతశాతం అక్షరాస్యత సాధించిన జిల్లాగా మలిచేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. సాక్షరభారత్ సిబ్బంది చక్కగా సహకరిస్తున్నారని తెలిపారు. వీరి వెంట సాక్షరభారత్ మండల కో ఆర్డినేటర్ వీర్రాజు, సర్పంచ్ వెలుచూరి దేముడమ్మ, ఉపాధ్యాయుడు మహేశ్ ఉన్నారు.

గిరిజన యూనివర్సిటీ బిల్లు ..

పార్లమెంట్‌లో ప్రవేశపెట్టండి

● కేంద్రమంత్రి అశోక్‌ను కోరిన ఎమ్మెల్యే లలిత కుమారి



కేంద్రమంత్రికి వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

కొత్తవలస/రూరల్: గిరిజన యూనివర్సిటీ బిల్లును పార్లమెంట్‌లో పెట్టి ఆమోదింపజేయాలని కేంద్ర పౌర, విమానయాన శాఖ మంత్రి అశోక గజపతిరాజును కోరినట్టు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. ఆదివారం విజయనగరంలో అశోక్‌గజపతిరాజును తన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేసినట్టు చెప్పారు. గిరిజన యూనివర్సిటీకి సంబంధించి ఇప్పటివరకు జరిగిన పనుల గూర్చి వివరించినట్టు తెలిపారు. ఈ యూనివర్సిటీ ఏర్పాటుకు సంబంధించిన అన్ని అడ్డంకులు తొలగిపోయినందున ఈ సమావేశాలలోనే బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేలా కృషి చేయాలని కోరానన్నారు. ఇందుకు మంత్రి కూడా సానుకూలంగా స్పందించారని చెప్పారు. బిల్లు ఆమోదం పొందితే నిధులు కూడా కేంద్రమే సమకూరుస్తుందన్నారు.

ఆశ వర్కర్ల చలో ఢిల్లీ



మామిడిపల్లిలో రాస్తారోకో చేస్తున్న ఆశ వర్కర్లు (ఫైల్)

సాలూరు రూరల్: ఉద్యోగ భద్రత లేదు.. నామమాత్రం వేతనం.. దీనికి తోడు వెట్టిచాకిరి.. ఇదీ వైద్యశాఖలో ఆశ వర్కర్ల జీవితాలు. గ్రామాల్లో ఏఎన్ఎంల వెంట వెళ్తూ సేవలందిస్తున్నా, ఫలితం మాత్రం శూన్యం. రహదారులు లేని గ్రామాల్లో, కొండకోనల్లో ప్రజారోగ్య రక్షణకు తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నారు. దీంతో కేరళలోలా నెలకు రూ.7500 జీతమివ్వాలని ప్రధాన డిమాండ్‌తో వీరు ఈనెల 21న చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టారు. జిల్లాలో 71 పీహెచ్‌సీల్లో 2200 మంది ఆశ కార్యకర్తలు విధులు నిర్వహిస్తున్నారు. వీరికి నెలకు రూ. వెయ్యి పారితోషికం రావడం గగనం. కొన్ని సందర్భాల్లో వచ్చిన ఆ సొమ్ములో కొంత పీహెచ్‌సీలకు నివేదికలివ్వడానికి, సమావేశాలకు హాజరు కావడానికి ఖర్చయిపోతుందని వారు వాపోతున్నారు. మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు జీతాలివ్వాలని చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యూపీఏ ప్రభుత్వం స్కీం వర్కర్లందరికీ కనీస వేతనాలిస్తామని హామీ ఇచ్చినా అమలు చేయలేదు. దీంతో ఆశ వర్కర్లు జీతాల ఆశ ఆవిరైంది. కేరళలో ఆశ వర్కర్లకు రూ.7500 ఇవ్వడంతో రాష్ట్రంలోని వర్కర్లు మళ్లీ ఢిల్లీ బాట పడుతున్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఇప్పటికే పోరాటాలు చేశారు. తమను ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలని, రెగ్యులర్ చేసి పీఎఫ్, ఈఎస్ఐ తదితర సౌకర్యాలు అందించాలని కోరుతున్నారు. ఈ డిమాండ్లతో ఢిల్లీకి వెళ్లుతున్నారు.

కోర్కెలు తీర్చకుంటే పోరాటమే : ఆశవర్కర్ల కోర్కెలను తీర్చకుంటే రానున్న రెండేళ్లలో పోరాటం ఉధృతం చేస్తాం. ప్రభుత్వాలు ఆశ వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలి. **-ఎన్‌వై నాయుడు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి**

ANDHRA JYOTHI AJ CLASSIFIEDS
ఆంధ్రజ్యోతి

LOANS

★ DHPPL NBFC Company registered by RBI .Provides Agriculture, Business, Project, Personal, Education, Mortgage Loans, **Contact:7087000606** AJH-281

ఉద్యోగ మేళా


ఇండియన్ గ్రూప్ అఫ్ కంపెనీలో VZM లో పర్మినెంట్‌గా పనిచేయుటకు 50 మంది అభ్యర్థులు వెంటనే కావలెను. అర్హత 10th,ఇంటర్,ITI,డిగ్రీ,డిప్లమో P/F శిక్షణా కాలంలో 5500 తరువాత పర్మినెంట్ చేసి BM 20000+2వీలర్ సంపాదించుకొనవచ్చును.ఇంటర్వ్యూ ఈరోజు,రేపు(9542314896)
AJS-382831

ఆంధ్రజ్యోతి
అచిరకాలంలో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారు లుగా చేరాలనుకుం టున్నారా! అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లలో ఏ నెంబరు కైనా ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు, పత్రిక పంపిణీలో మీరు ఏవైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకో చంగా ఫోన్ చేసి చెప్ప వచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.

ఫోన్ నెంబర్లు : ACM : 99854 11514
CO: 99854 00079
ACO : 99854 11533
Office : 08942 - 281995

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించాల్సిన నెంబర్లు:
9985411522,
9985479944,
9985489266





రాళ్లు తేలిన బోసుబొమ్మ నుంచి శివాజీ రోడ్డు

రాళ్లు తేలినా పట్టదా..!

- నిధులున్నా జరగని పనులు
- ప్రజలకు తప్పని అవస్థలు
- పట్టించుకోని పాలకులు



శివాజీ జంక్షన్ వద్ద రోడ్డు దుస్థితి

(సాలూరు)

పట్టణంలోని వివిధ రోడ్లు రాళ్లు తేలిపోయాయి. దీంతో పాదచారులు, వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని రోడ్లను అభివృద్ధి చేయాలని పలుమార్లు ప్రజలు అధికారులను కోరారు. పాలకవర్గం ఏర్పాటైన తర్వాతైనా సమస్య తీరుతుందని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలింది. పాలకవర్గం ఏర్పాటై మూడేళ్లు గడిచింది. పనులు ముందుకు సాగలేదు. గోతులు మాత్రం అభివృద్ధి చెందాయి. మరిన్ని రాళ్లు పైకి తేలాయి పట్టణ రోడ్లపై ప్రయాణం అంటే ప్రజలు బయపడుతున్నారు. ఎస్‌ఎఫ్‌సీ నిధులతో పనులు చేపట్టేందుకు ఐదేళ్ల కిందట అధికారులు ప్రతిపాదనలు చేశారు. ఇందులో లోపాల కారణంగా ఏళ్ల తరబడి ఈ ఫైలు మూలకు చేరిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాలకవర్గం ఏర్పాటైన తర్వాత రోడ్లకు మోక్షం కల్పించేందుకు చర్యలు చేపట్టారు. ప్రతిపాదనలు సవరించడంలో పట్టణంలోని పెదకోమటి పేట, కోటవీధి, మెంటాడవీధి, రైల్వేస్టేషన్ రోడ్డు, గాంధీనగర్ తదితర ప్రాంతాల బీటీ రోడ్లకు మోక్షం కలిగింది. అంచనాలు పెరిగిపోవడంతో రోడ్ల పనులు కుదించుకుపోయాయి. దీంతో శివాజీ జంక్షన్ నుంచి బోసుబొమ్మ వరకు, దండిగాం రోడ్డు నుంచి డబ్బివీధి రామమందిరం వరకు, వేద సమాజం జంక్షన్ నుంచి నాయుడువీధి మీదుగా శివాజీ జంక్షన్ రోడ్డుకు మోక్షం కలగలేదు. వర్షం పడితే గోతుల్లో నీరు చేరి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎండెక్కితే దుమ్ము, దూళీ సమస్యతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించి, ప్రతిపాదనలకు ఆమోదం తెలిపి ఏడాది గడిచినా పనులు జరగలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



నాయుడువీధి రోడ్డుకు అడుగులోతు గోయి

తవ్వి.. వదిలేశారు..

మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం ఎప్పటికప్పుడు బయటపడుతూనే ఉంది. తాగునీరు అందించే పైప్‌లైన్ల లీకుల మరమ్మతుల్లో భాగంగా రహదారులను తవ్వేసి ఇలా వదిలేయడం పరిపాటిగా మారింది. ఈ ఫొటో చూడండి పట్టణంలోని బంధంవారివీధిలో వారం రోజుల క్రితం పైప్‌లైన్ మరమ్మతుల కోసం మున్సిపాల్టీ సిబ్బంది రోడ్డు తవ్వారు. అనంతరం ఈ గుంతలను పూర్తిస్థాయిలో కప్పకుండా ఇలా వదిలేశారు. దీంతో పాదచారులు, వాహనచోదకులు ప్రమాదానికి గురవుతున్నారు. రాత్రిపూట ఈ రోడ్డులో ప్రయాణం ఇబ్బందిగా మారింది.

- పార్వతీపురం టౌన్



బంధంవారివీధిలోని ఆర్‌అండ్‌బీ రోడ్డుపై వదిలేసిన మట్టి దిబ్బలు

ప్రతిభకు పేదరికం అడ్డుకాదంటూ జిల్లా నుంచి మరో యువకుడు నిరూపించాడు. మత్స్యకార కుటుంబానికి చెందిన ఈ యువకుడు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చదువుతోపాటు ఆటల్లోనూ రాణిస్తున్నాడు. నెల్లిమర్లలో చేపలు అమ్ముకుని జీవనోపాధి పొందుతున్న పాండ్రంకి కోటేశ్వరరావు, లలిత కుమారుడు జ్యోతివరప్రసాద్. తమ కుమారుడి ఆసక్తికి అనుగుణంగా ప్రోత్సహించారు. దీంతో ఇప్పుడు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాడు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రో కబడ్డీ పోటీల్లో పాల్గొని జిల్లాకు గుర్తింపు తెచ్చాడు. ఈ నేపథ్యంలో 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం...

కబడ్డీకి వరం



- గల్లీ నుంచి.. జాతీయ స్థాయికి...
- ప్రో కబడ్డీ లీగ్-5 పోటీలకు ఎంపికైన జ్యోతి వరప్రసాద్
- తెలుగు రాష్ట్రాల నుంచి ఏకైక క్రీడాకారుడు
- తెలుగు టైటాన్స్ జట్టులో స్థానం సాధించిన జిల్లా వాసి

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

అంతర్జాతీయ కబడ్డీ పోటీలకు ఇప్పుడిప్పుడే ఆదరణ పెరుగుతోంది. దీంతో దేశవ్యాప్తంగా యువత ఆసక్తి చూపుతోంది. ప్రో కబడ్డీ పోటీలుగా పిలిచే కబడ్డీ పోటీల్లో జాతీయస్థాయిలో క్రీడాకారుల ఎంపిక ఈ ఏడాది జరిగింది. 12మంది ఉండే ఈ టీములో తెలుగు రాష్ట్రాల నుంచి విజయనగరం జిల్లా నెల్లిమర్ల గ్రామానికి చెందిన పాండ్రంకి జ్యోతివరప్రసాద్ ఎంపికయ్యారు. ఈయన లీగ్-5 పోటీల్లో ప్రస్తుతం పాల్గొంటున్నాడు. ఆదివారం లక్నోలో జరిగే ఈ పోటీల్లో పాల్గొన్నాడు. గత నెల 28 నుంచి అక్టోబరు 28 వరకు మూడు నెలలపాటు దేశంలోని ప్రధాన పట్టణాల్లో లీగ్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. ఈ పోటీల్లో తెలుగు రాష్ట్రాల తరపున విజయనగరం జిల్లా నెల్లిమర్ల గ్రామానికి చెందిన జ్యోతి వరప్రసాద్ పాల్గొనడం విశేషం. ఈయనకు వ్యక్తిగత కోచ్‌గా నెల్లిమర్ల సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల పీడీ బొమ్మాన రామారావు వ్యవహరిస్తున్నారు.

అంచెలంచెలుగా...

గతంలో ఎనిమిది ప్రో కబడ్డీ టీములు మాత్రమే దేశంలో జరిగే లీగ్ పోటీల్లో పాల్గొనేవి. ఇప్పుడు వీటిని 12టీములకు పెంచారు. దీంతో కొత్తగా నాలుగు టీముల కోసం ఎంపిక కార్యక్రమాన్ని లీగ్ పోటీల నిర్వాహకులు చేపట్టారు. ఇందులో భాగంగా దేశంలోని ప్రధాన నగరాల్లో ఎంపికలు చేపట్టారు. ఇందులో 20 ఏళ్ల యువకులకు అవకాశం కల్పించారు. వీరు నిర్వహించిన కఠినమైన ఎంపికలో జ్యోతి వరప్రసాద్ ఎంపికయ్యాడు. ప్రసాద్‌తోపాటు మిగిలిన రాష్ట్రాల నుంచి ఎంపికైన వందల మందికి గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్‌లో 10రోజులపాటు శిక్షణ ఇచ్చారు. ఇందులో నుంచి 120 మందిని మాత్రమే ఎంపిక చేశారు. వీరికి నెల రోజులపాటు ముంబాయిలో శిక్షణ అందించారు. ఈ శిక్షణలో తెలుగు రాష్ట్రాల నుంచి నలుగురు పాల్గొన్నారు. శిక్షణ అనంతరం జరిగిన ఎంపిక పోటీల్లో 50మందిని సెలక్ట్ చేశారు. ఇలా ఎంపికైన వారిలో తెలుగు రాష్ట్రాల నుంచి ప్రసాద్ ఒక్కడే ఉండటం గమనార్హం. రైట్‌కవర్ డిఫెండర్‌గా తెలుగు టైటాన్స్ టీముకు ఎంపికై లీగ్-5 పోటీల్లో పాల్గొంటున్నాడు.

అండర్ 19లోనూ...

రాష్ట్రస్థాయిలో జరిగిన అండర్-19 స్కూల్ గేమ్స్‌లో ప్రతిభ కనబరిచాడు. పంజాబ్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటాడు. జాతీయ స్థాయిలో జరిగిన అండర్-19 పోటీలు పంజాబ్‌లో జరిగాయి. ఈ పోటీల్లో పాల్గొని మంచి పేరు తెచ్చాడు. సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ క్రీడాపోటీలు కర్ణాటకలో జరిగాయి. ఈ పోటీల్లోనూ ప్రసాద్ ప్రతిభ కనబర్చాడు. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనేందుకు వీలుగా కఠోర శిక్షణ పొందుతున్నాడు. ఇందులో భాగంగానే దేశంలోని ప్రధాన నగరాల్లో జరుగుతున్న లీల్-5 ప్రో కబడ్డీ పోటీల్లో పాల్గొని మరింతగా రాటు దేలుతున్నాడు.

కుటుంబ నేపథ్యం...

మత్స్యకార కుంటుంబంలో పుట్టి క్రీడల పట్ల ఆసక్తి కనబరుస్తూ ఉన్నత స్థాయికి ఎదుగుతున్న ప్రసాద్‌కు అన్ని వర్గాల నుంచి సహాయ సహకరాలు అందాయి. తల్లిదండ్రులు కోటేశ్వరరావు, లలిత నెల్లిమర్లల్లో చేపలు అమ్ముకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. ప్రసాద్‌కు సోదరుడు ఉన్నాడు. క్రీడల్లో రాణిస్తున్న ప్రసాదును ప్రోత్సహించారు. ఇప్పుడు జాతీయ స్థాయిలో కుమారుడికి గుర్తింపు రావటంపై వారి ఆనందానికి అవధుల్లేవు. ప్రభుత్వ పరంగా మరింత ప్రోత్సాహం అందిస్తే రాణిస్తాడని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.



జ్యోతి వరప్రసాద్



విలేఖరులతో మాట్లాడుతున్న అసోసియేషన్ ప్రతినిధులు

జిల్లా కబడ్డీ అసోసియేషన్ హర్షం

- జ్యోతివరప్రసాద్ జిల్లాకు వచ్చిన తర్వాత సన్మానం

విజయనగరం, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): నెల్లిమర్ల గ్రామానికి చెందిన పాండ్రంకి జ్యోతి వరప్రసాద్ ప్రో కబడ్డీ లీగ్-5 పోటీలకు ఎంపిక కావటంపై జిల్లా కబడ్డీ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఆదివారం విజయనగరంలోని కాస్పా ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అసో సియేషన్ జిల్లా అధ్యక్షుడు అప్పసాని రంగారావు మాట్లాడుతూ కబడ్డీకి పితామహుడిగా గుర్తింపు పొందిన వై. భగవాన్‌దాస్ విజయనగరం పట్టణానికి చెందిన వ్యక్తి కావటం గర్వకారణ మన్నారు. క్రీడల్లో ద్రోణ చార్య అవార్డును పొందిన వ్యక్తిగా ఆయన్ని కొనియాడారు. ఇప్పుడు జిల్లాకు చెందిన జ్యోతి వరప్రసాద్ లీగ్-5 ప్రో కబడ్డీ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడం హర్షణీయ మన్నారు. ఇది జిల్లాకు ఉన్నతమైన గుర్తింపు తెచ్చిపెట్టిందని కొనియాడారు. యంగ్ ప్లేయర్‌గా గుర్తింపు పొందిన ప్రసాద్ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని జిల్లాకు పేరుతెస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కబడ్డీలో ప్రతిభ చూపుతున్న జ్యోతి వరప్రసాద్‌ను అభినందించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ సంఘ అధ్యక్షుడు అప్పసాని రంగారావు, కార్యదర్శి ఏఎన్‌ఎం కమలనాభరావు, ట్రెజరర్ కనకల ప్రసాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పతివాడ శ్రీనివాసరావు సభలో పాల్గొని ప్రసాద్‌ను అభినందించారు. ప్రసాద్‌కు వ్యక్తిగత కోచ్‌గా వ్యవహరిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల పీడీ బొమ్మాన రామారావు విలేఖరుల సమావేశం జరిగింది.



జంఝావతి రిజర్వాయర్

మోక్షమెప్పుడో?

- నత్తనడకన జంఝావతి పనులు
- రైతుల పాలిట శాపంలా మారిన ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం..
- అంచనాల తయారీలో అశ్రద్ధ వహిస్తున్న యంత్రాంగం



గత కొన్నేళ్లుగా జరగని హై లెవెల్ కెనాల్ పనులు

(పార్వతీపురం)

జంఝావతి రిజర్వాయర్ నిర్మాణం ఏ ముహూర్తాన ప్రారంభించారో గాని రైతులకు సాగునీటి కష్టాలు తీరడం లేదు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రబ్బరు డ్యాం ఏర్పాటు చేసినప్పటికీ పూర్తిస్థాయిలో సాగునీరందని పరిస్థితి నెలకొంది. రబ్బరు డ్యాం నిర్మాణానికి సుమారు రూ.5 కోట్లు వెచ్చించినా ఫలితం లేకపోయింది. ఇదిలావుండగా ఒడిశాతో ఉన్న సమస్య కూడా పరిష్కారం కాకపోవడంతో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక వనరులను వినియోగించుకుని వ్యవసాయ భూములకు సాగునీరందిద్దామని పూర్తిస్థాయిలో అంచనాలు తయారు చేసి పంపించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించింది. ఈ ప్రతిపాదనల ప్రకారం భూసేకరణ వ్యయంతో కలుపుకుని రూ.39 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఇది జరిగి ఏళ్లు గడుస్తున్నా పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. టెండర్లు ఖరారులోనే తీవ్ర జాప్యాన్ని ఇంజినీరింగ్ ఉన్నతాధికారులు ప్రదర్శించారు. దీంతో పనులు పునః ప్రారంభానికి తీవ్ర జాప్యం జరిగింది. ఇటీవల రాష్ట్ర మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు పనులు పునః ప్రారంభానికి పార్వతీపురం మండ లం చినబొండపల్లి వద్ద శంకుస్థాపన చేశారు. అయితే పనులు మాత్రం మొక్కుబడిగా సాగుతున్నాయి. సీతానగరం మండలం నిడగళ్ల గ్రామం వద్ద వారం రోజులపాటు పనులు చేపట్టి అనంతరం నిలిపివేశారు. వర్షాకాలం కావడంతో మెటీరియల్స్ చేర్చేందుకు వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఇంజినీరింగ్ అధికారులు చెప్పుకుంటూ పనులను నిలిపివేశారు. గత రెండు రోజులుగా మాత్రమే వర్షాలు ఈ ప్రాంతంలో పడుతున్న విషయం అందరికీ తెలిసిందే. వర్షాలు లేకపోవడం వల్ల ఉభాలు ప్రారంభించలేని పరిస్థితి. ఇక జంఝావతి పెండింగ్ పనులు చేపట్టేందుకు మాత్రం వర్షాలు ఆటంకంగా మారాయని ఇంజినీరింగ్ అధికారులు చెప్పుకురావడం విడ్డూరంగా ఉంది.. ఇప్పటికే ఈ ప్రాజెక్టు ద్వారా సాగు నీరందుతాదని భావిస్తున్న పార్వతీపురం, సీతానగరం, గరుగుబిల్లి, తదితర మండలాల రైతులకు నిరాశే ఎదురవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ సకాలంలో టెండర్లు ఖరారు చేయక పోవడంతో పనులు ప్రారంభించకపోవడం ఒక కారణం కాగా, పనులకు మంత్రిచే శంకుస్థాపన చేయించినప్పటికీ వర్షాలు షాకుతో పనులను నిలిపి వేయడం వల్ల రైతులకు సాగునీరందని పరిస్థితి నెలకొంది.

అంచనాల తయారీలో నిర్లక్ష్యమే..

జంఝావతి ప్రాజెక్టు ద్వారా సాగునీరందించాలని చేపట్టే పనులకు సంబంధించి అంచనాల తయారీలో కూడా ఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్యం బహిర్గతమవుతోంది. ఇటీవల జిల్లా కేంద్రంలో మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు సాగునీటి ప్రాజెక్టు పనులపై సమీక్ష నిర్వహించారు.

ఈ సమీక్షలో కొమరాడ మండలం డంగభద్ర గ్రామం వద్ద డీప్‌కట్‌కు సంబంధించి కట్ కవర్ పనులు చేపట్టేందుకు రూ. 6.5 కోట్లు అవసరం. ఈ పనులు చేపడితే ఆ ప్రాంతంలో సాగునీరు ప్రవహిస్తోంది. అయితే ఈ పనులను ఇంజినీరింగ్ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించకపోవడంతో నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయలేదు. మంత్రి సమీక్ష నిర్వహిస్తేనే సమస్యలను తెలుసుకోవలసిన పరిస్థితి ఇంజినీరింగ్ అధికారులకు ఏర్పడిందని ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్ల జంఝావతి రిజర్వాయర్ ద్వారా సాగునీరందడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు.

వర్షాలతో పనులు చేయలేకపోతున్నాం



జంఝావతి రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి పెండింగ్ పనులు వర్షాలు వల్ల చేపట్టలేకపోతున్నాం. కొద్ది రోజులుగా పనులను చేయిస్తున్నాం. ఈ పనులు పూర్తిస్థాయిలో నవంబర్ వరకు జరుగుతాయి. వర్షా కాలం పూర్తయిన తరువాత ఈ పనులు వేగవంతంగా జరిగేలా చూస్తాం. అంచనాల తయారీలో డంగభద్ర వద్ద కట్‌కవర్‌కు రూ.6.5 కోట్లు అవసరమే. దీనిపై మంత్రి రంగారావు ఆదేశాల మేరకు ప్రతిపాదనలు పంపిస్తున్నాం.

- ఎం.భాస్కరరావు, ఈఈ, జంఝావతి రిజర్వాయర్

అనుమానిత వ్యక్తుల కదలికలపై నిఘా!

● దొంగతనాల నియంత్రణకు లాక్డ్‌హౌస్ మానటరింగ్ సిస్టం ఏర్పాటు
● సీసీఎస్ డీఎస్పీ చక్రవర్తి

విజయనగరం క్రైం: జిల్లాలోని ప్రధాన పట్టణాలైన విజయనగరం, నెల్లిమర్ల, పార్వతీపురం, సాలూరు, బొబ్బిలి తదితర ప్రాంతాల్లో అనుమానిత వ్యక్తులపై నిఘా పెడుతున్నామని సీసీఎస్ డీఎస్పీ ఎ.ఎస్.చక్రవర్తి అన్నారు. పోలీసుశాఖ ప్రత్యేకంగా రూపొందించిన లాక్డ్ హౌస్ మానటరింగ్ సిస్టం గోడపత్రికను జిల్లా పోలీసు కార్యాలయంలో డీఎస్పీ చక్రవర్తి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ చక్రవర్తి మాట్లాడుతూ ఎవరైనా ప్రత్యేక పనులపై కుటుంబ సభ్యులతో కలిసి ఇళ్లు విడచి వెళ్లేటప్పుడు ఈలాక్డ్‌హౌస్ మానటిరింగ్ సిస్టం ద్వారా ముందుగా పోలీసుశాఖకు సమాచారం అందించారన్నారు. ఎటువంటి దొంగతనాలు జరుగకుండా పోలీసు శాఖ వారి ఇంటి ఆవరణలో నిఘా కెమెరాలను ఉచితంగా ఏర్పాటు చేస్తుందని చెప్పారు. ఇంట్లోకి ఎవరైనా ప్రవేశించినప్పుడు, దొంగతనం చేసే సమయంలో ఈ నిఘా కెమెరాలు పోలీసులకు సమాచారం అందిస్తుందని తెలిపారు. దీనివల్ల నేరాలకు పాల్పడిన వారిని పట్టుకోవచ్చున్నారు. జిల్లా వాసులు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని చెప్పారు. ఈ యాప్‌పై జిల్లాలోని ముఖ్య కూడళ్లు, విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో పోలీసులు అవగాహన కల్పిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న డీఎస్పీ, పోలీసు అధికారులు

వలస కార్మికుడి మృతి

● పదిహేనేళ్ల కిందట కేరళ నుంచి రాక
● జీటీపేటలో వెల్డర్‌గా జీవనం



మెంటాడ:వలస కార్మికుడు బాల చంద్రనరావు (50) ఆదివారం ఉదయం మండలంలోని జీటీపేటలో గుండెపోటుతో మృతి చెందాడు. స్థానికులు, తోటి కార్మికులు అందించిన వివరాలిలా ఉన్నాయి. ఆదివారం ఉదయం ఛాతిలో నొప్పిగా ఉందని మల విసర్జ నకు వెళ్లివచ్చాడు. నొప్పి తీవ్రత ఎక్కువ కావడంతో కాంట్రాక్టర్ ప్రకాశరావుకు తోటి కార్మికులు సమాచారం అందించారు. ప్రాథమిక వైద్యం అందిస్తుండగా ఆయన మృతి చెందాడు. జీటీపేట గ్రామం వద్ద చంపావతి నదిపై నిర్మిస్తున్న బ్రిడ్జి వద్ద వెల్డర్, రాడ్ బెండింగ్ కార్మికుడిగా బాలచంద్రనరావు పని చేస్తున్నాడు. 15ఏళ్ల కిందటే బాల చంద్రనరావు వలస వచ్చాడు. విజయనగరం జిల్లా రామభద్రపురంనకు చెందిన యువతిని వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరి పిల్లలు. భార్య వేరొకరితో వెళ్లిపోవడంతో పిల్లలు అమ్మమ్మ, తాతయ్య వద్ద ఉండేవారు. అప్పటి నుంచి రెండు కుటుంబాల మధ్య సత్సంబంధాలు తెగిపోయాయి. అనంతరం తుమ్మిడిపాలెంనకు చెందిన మహిళతో చంద్రనరావు సహజీవనం చేస్తున్నాడు. మృతుని బ్యాగ్‌లో జయమ్మ ఆధార్, ఓటర్‌కార్డు చూసి తోటి కార్మికులు ఆమెకు సమాచారం అందిం చారు. స్థానికులు జయమ్మ సమక్షంలో దహన సంస్కారాలు చేశారు.

సీపీఎస్‌కు వ్యతిరేకంగా మిలీనియం మార్చ్

దాసన్నపేట:సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా ఉపాధ్యాయ సంఘాలు సెప్టెంబరు ఒకటిన విజయవాడలో చేస్తున్న మిలీనియం మార్చ్‌కు పీఆర్‌టీయూ మద్దతిస్తుందని సంఘ జిల్లా అధ్యక్షుడు గోపాల్‌పట్నాయక్ తెలిపారు. ఆదివారం కస్పా హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈవిధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ ముందుంటుందని తెలిపారు. ఈ మిలీనియం మార్చ్‌కు జిల్లా నుంచి పీఆర్‌టీయూకు చెందిన ఉపాధ్యాయులు హాజరుకావాలని సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో పీఆర్‌టీయూ ప్రతినిధులు వి. తవిటి నాయుడు, డి.వెంటకరావు, ఎ.చంద్రమౌళి, ఎ.సూర్యనారాయణ, త్రినాథ్, రాజగోపాల్, బంకపల్లి శివప్రసాద్‌తో పాటు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్రాయింగ్ ఉపాధ్యాయులను బదిలీ చేయండి

● మిలీనియం మార్చ్‌కు ఆపస్ మద్దతు
● సంఘ గౌరవ సలహాదారుడు నరసింహ

దాసన్నపేట: డ్రాయింగ్ ఉపాధ్యాయులకు తక్షణం బదిలీలు చేయాలని ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర గౌరవ సలహాదారుడు యు.ఎ.నరసింహం డిమాండ్ చేశారు. ఆదివారం దాసన్నపేటసమీపంలోని సంఘం కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వయం పోషక, స్వతంత్ర పాఠశాలల చట్టాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. సీపీఎస్ ఉద్యోగులు సెప్టెంబర్ 1న విజయవాడలో తలపెట్టిన మిలియన్ మార్చ్‌కు ఆపస్ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని తెలిపారు. స్థానిక సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హాఫ్ పే స్కేల్ నగదుగా మార్చుకునేందుకు ప్రభుత్వం అనుమతించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఏకీకృత సర్వీసుల అమలుదిశగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్‌5లోగా పదోన్నతులు కల్పించాలని, మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని, నెలవారీ పదోన్నతులు సెప్టెంబరు ఒకటిలోగా జరిగేటట్టు డీఈవో చూడాలని కోరారు. ఆతర్వాత బదిలీ కోరుకుని, రిలీవర్ రాని వారికి అవకాశం కల్పించాలన్న డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. సమావేశంలో సంఘం ప్రతినిధులు జె.రామునాయుడు, బి.ఎ. జగన్నాధం, శాంతమూర్తి, శ్రీరంగాచార్యులు, ఎస్.రమణ, హరి పాల్గొన్నారు.



కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న నరసింహ

రేపు వ్యాయామోపాధ్యాయుల సమావేశం

విజయనగరం టౌన్: జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో నిర్వహించనున్నట్టు డీఈవో అరుణకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. స్కూల్ గేమ్స్ పోటీలు నిర్వహణతో పాటు స్పోర్ట్స్ ఫీజు వసూలు, ఇతరత్రా అంశాలపై చర్చిస్తామన్నారు. జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులంతా ఈ సమావేశానికి హాజరుకావాలని కోరారు.

ఒడిశా


రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

పర్లాకిమిడి:పర్లాకిమిడిలోపట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో రాజీవ్ గాంధీ జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూర్యారావు రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు బసంత్ పండా, నాయకులు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జలాశయాల్లో జలకళ

పర్లాకిమిడి: గజపతి జిల్లాలో ఈనెల 16వతేదీ నుంచి ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు జలాశయాలు జలకళతో సంతరించుకున్నాయి. చెరువులు, గెడ్డలు, సెలయేర్లు పొంగిపొర్లుతున్నాయి. పలు జలాశయాల్లో భారీగా నీరుచేరడంతో తిలకించేందుకు చుట్టుపక్కల ప్రజలు తరలివస్తున్నారు. గండహతి జలపాతం వద్ద కనువిందు దృశ్యాన్ని చూసేందుకు అధిక సంఖ్యలో ప్రజలువస్తున్నారు. ఆగస్టులో సాధారణ వర్షపాతం కంటే 20శాతం అధికంగా జిల్లాలో నమోదైంది.

స్వదేశీ వస్తువులు వాడండి

పర్లాకిమిడి:చైనా వస్తువులను నిషేధించి స్వదేశీ వస్తువులనే వాడాలని స్వదేశీ జాగరణ్ మంచ్ నాయకులు కోరారు. ఈ విషయంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని రఘునాథ్‌పూర్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాయగడలో ఈనెల 30న పాదయాత్ర నిర్వహించాలని సభ్యులు నిర్ణయించారు.

యథేచ్ఛగా గంజాయి రవాణా

●సిమిలిగూడ సమీపంలో వ్యాన్ బోల్తా ●బయటపడిన మూడు క్వింటాళ్ల గంజాయి ● వాహనాన్ని వదిలి పరారీ ● స్వాధీనం చేసుకున్న పోలీసులు

సాలూరు రూరల్: ఒడిశా నుంచి ఆంధ్రాకు గుట్టు చప్పుడు కాకుండా గంజాయి తరలిస్తున్నారు. పోలీసు అధికారుల కన్నుగప్పి వాహనాల్లో గంజాయిని పెద్ద ఎత్తున తరలిస్తున్నారు. ఒడిశా నుంచి ఆంధ్రాకు 26వ జాతీయ రహదారికి కూతవేటు దూరంలో ఉన్న సిమిలిగుడ సమితిలోని మాల్లిడొలియాంబ గ్రామం వద్ద ఆదివారం గంజాయి తరలిస్తున్న వ్యాన్ బోల్తా పడింది. వాహనాన్ని అక్కడే వదిలేసి పరారయ్యారు. వ్యాన్‌లో ఉన్న సుమారు మూడు క్వింటాళ్ల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా, గంజాయిని స్మగ్లర్లు పకడ్బందీగా రవాణా చేస్తున్నారు. వ్యాన్ బాడీలో రేకును తొలగించి అరలుగా రాక్‌ను తయారుచేశారు. వాటిలో మూడు క్వింటాళ్ల గంజాయిని చిన్న, చిన్న ప్యాక్‌లుగా చేసి అమర్చారు. దానిపై రేకును వెల్డింగ్ చేశారు. దానిపై కూరగాయలు వేసి తమ గమ్యానికి చేరుస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈవ్యాన్ జాతీయ రహదారిపై పయనించి పి.కోనవలస ఎక్సైజ్ చెక్ పోస్టును దాటుకొని విశాఖ వైపు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పరిశీలకులు అంటున్నారు. ఈమార్గం గుండా పలుసార్లు గంజాయి రవాణా చేస్తుండగా ఆంధ్రా పోలీసులు పట్టుకున్నారు. ఎక్సైజ్ చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు నామమాత్రంగానే చేపడుతున్నారు. పట్టుబడిన వాహనం జార్కండ్ రిజిస్ట్రేషన్ కలిగిన నంబరు ప్లేటు ఉంది. గంజాయిని ఎక్కడిదో, ఎక్కడికి తరలిస్తున్నారో దర్యాప్తు చేస్తున్నామని సిమిలిగుడ ఎస్ఐ ప్రియ్యాష్‌రంజన్ చట్‌రాయ్ తెలిపారు. వ్యాన్‌లో పట్టుబడిన గంజాయిని సిమిలిగుడ తహసీల్దార్ అనిల్‌కుమార్ సెఠి సమక్షంలో తూనిక వేసి స్వాధీనం చేసుకున్నారు.


బోల్తా పడిన వ్యాన్ నుంచి బయటపడిన గంజాయి

23 కేజీలు స్వాధీనం

పర్లాకిమిడి:ఆర్.ఉదయగిరిసమితి పురానాగొరి వద్ద ఆటోలో అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఆర్.ఉదయగిరి ఎస్‌డీపీవో రవీంద్ర బారిక్ ఇచ్చిన సమాచారం మేరకు ఐఐసీ ప్రభాకర్‌పండా ఆధ్వర్యంలో తమ సిబ్బంది వాహనాలను తనిఖీచేసి ఆటోలో 23కేజీల గంజాయిని పట్టుకున్నామని తెలిపారు. టి.కామల్ గ్రామానికి చెందిన అజయ్ బిరో, ఆర్.ఉదయగిరి పంచాయతీకి చెందిన బబుల్‌ప్రదాన్‌తో పాటు ఆటోను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం నవీన్ హయాంలో అభివృద్ధి

పర్లాకిమిడి: సీఎం నవీన్ ప్రభుత్వం హయాంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని సమితి అధ్యక్షుడు సీహెచ్.సింహాద్రి తెలిపారు.కాశీనగర్ సమితి సిద్ధమడుగు పంచాయతీ మెట్టుకొత్తూరు, నీలకంఠపురంలో రూ.ఏడులక్షలతో కొత్తగా నిర్మించిన అంగన్ వాడీ కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో బీడీవో మనోరంజన్‌సాహు, సర్పంచ్ వెంకట్రావు, మాజీఎమ్మెల్యే నారాయణరావు, సమితి సభ్యుడు సురేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పర్లాకిమిడి:సీఎం నవీన్‌ను ఢిల్లీలో ఔట్‌లుక్ సంస్థ ఉత్తమ పాలకుడిగా సత్కరించిన సందర్భంగా కాశీనగర్ సమితి అధ్యక్షుడు సీహెచ్ సింహాద్రి హర్షం వ్యక్తం చేశారు. నవీన్‌పట్నాయక్ అమలుచేస్తున్న పథకాలు, పాలన, రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న కృషికి అవార్డు లభించడంతో బీజేడీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.

రక్తదానం చేసి ప్రాణాలు కాపాడండి

పర్లాకిమిడి: రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని బీడీవో మనోరంజన్‌సాహు పిలుపునిచ్చారు. కాశీనగర్ శ్రీరామ్‌కళాశాల ఆవరణలో రఘునాథ్ సాహు వర్ధంతి పురస్కరించుకొని అమ్మో ఒడిశా సౌజన్యంతో రక్త దాన శిబిరం నిర్వహించారు. తొలుత కాశీనగర్ పోలీసు అధికారి ఆనంద్‌చరణ్‌మిశ్రో రక్తదానం చేశారు. అనంతరం జిల్లా రెడ్‌క్రాస్ సిబ్బంది డాక్టర్ రామలక్ష్మి ఆధ్వర్యంలో 33 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 3


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమ బెడిసికొట్టే అవకాశం ఉంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదుపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.


మిథునరాశి: (మే21-జూన్21): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు అటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.


సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురువుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో అవాంతరాలు ఎదురవుతాయి. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రహస్య సమాచారం అందుకుంటారు.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ డిపాజిట్లు, పొదుపు పథకాల వ్యవహారాలకు అనుకూల సమయం కాదు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకోని చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. సంకల్ప సాధనకు పట్టుదలతో కృషి చేస్తారు.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రణాళిక లోపించడం వల్ల లక్ష్యాలు సాధించలేకపోతారు. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఉంది. సమావేశాలు, చర్చలు, వ్యూహరచనలకు అనుకూలం. విద్యార్థులకు శుభప్రదం.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆస్పత్రులు, బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ఆర్థికంగా నిరుత్సాహకరం. గ్రాట్యుటీ, బీమా, పింఛన్ వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. బాధాకరమైన సమాచారం అందుకుంటారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఆర్థిక విషయాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నష్టాలు తప్పకపోవచ్చు. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. విందుల్లో పరిమితి పాటించాలి. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు. ఆస్పత్రులు సందర్శించాల్సి రావచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

'తోటపల్లి' కి నిధుల గండి

(మొదటి పేజీ తరువాయి)

పరిమితమయ్యారు. పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం తోటపల్లిపై సమీక్షకు విశాఖపట్నం చేరుకున్నారు. శనివారం ఓ ప్రముఖ హోటల్‌లో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆదివారం తోటపల్లి ప్రాజెక్టును సందర్శిస్తారని యంత్రాంగం భావించింది. అయితే ప్రాజెక్టును చూడకుండానే తిరిగి వెళ్లిపోయారు. దీంతో కేంద్రం నుంచి అందాల్సిన ఆర్థిక సాయంపై అస్పష్టత ఏర్పడింది.

విశాఖలో ప్రాజెక్టుపై సమీక్షించిన బృందానికి ఇంజినీరింగ్ అధికారులు ప్రాజెక్టు నిర్మాణంపై క్లుప్తంగా వివరించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రాజెక్టుకు అందించాల్సిన ఆర్థిక సహాయంపై సభ్యుల దృష్టికి తీసుకు వెళ్లారు. 2012 తరువాత కేంద్రం నుంచి సాయం అందలేదని, ఇంతవరకు రూ. 99 కోట్లు మాత్రమే అందిందని, మరో రూ.78 కోట్లు అవసరమని వివరించారు. అయితే కేంద్ర బృందం మాత్రం 2012 అంచనాల ప్రకారం సుమారు రూ. 480 కోట్లు మాత్రమే ప్రాజెక్టు నిర్మాణ వ్యయంగా భావిస్తున్నామని, దీని ప్రకారం మరో రూ. 17 కోట్లు మాత్రమే ఇవ్వాల్సి ఉందని తేల్చిచెప్పారు. దీంతో వారంతా అవాక్కయ్యారు. ప్రాజెక్టు నిర్మాణానికే సుమారు రూ.775 కోట్లు ఖర్చవుతుంటే, కేంద్ర స్థాయీ సంఘం సభ్యులు రూ. 480 కోట్లు మాత్రమేనని తేల్చేసి, 2012 అంచనాలను ప్రస్తావించడంతో ఇకపై కేంద్ర ం నుంచి ఆర్థిక సాయం అందడం కష్టమేనని భావిస్తున్నారు. ఇక రాష్ట్ర ప్రభుత్వమే ప్రాజెక్టు నిర్మాణ మొత్తం వ్యయాన్ని భరించాల్సిన పరిస్థితి ఎదురయింది. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 25 శాతం వాటా విషయంలో సీడబ్ల్యూసీ బృందంతో పాటు పార్లమెంటరీ స్థాయీ సంఘం సభ్యులు కూడా దోబూచులాడుతూ చివరకు నిరాశే మిగిల్చారు. ఇప్పటికైనా కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సాయంపై శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల ఎంపీలు పార్లమెంటులో గళమెత్తాల్సిందే.!

రాయితీ రుణాలకు జీఎస్టీ సెగ

(మొదటి పేజీ తరువాయి)

మిగులుస్తోంది. నిరుద్యోగ యువతకు ఆర్థికంగా చేయూత ఇవ్వాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం రాయితీని భరిస్తూ రుణాలను అందిస్తోంది. దీని ద్వారా చిరు వ్యాపారాలు, ఇతర స్వయం ఉపాధి పథకాలను ప్రోత్సహిస్తోంది.

జిల్లాలో 2016-17 సంవత్సరానికి సంబంధించి ఎస్సీ కార్పొరేషన్ 746 మందికి, బీసీ కార్పొరేషన్ ద్వారా 1630 మందికి, కాపు కార్పొరేషన్ ద్వారా 734 మందికి, గిరిజన కార్పొరేషన్ ద్వారా 215 మందికి, ముస్లిం మైనార్టీ 35 మంది, క్రిస్టియన్ మైనార్టీ 14 మందికి, విశ్వ బ్రాహ్మణ 110, నాయీబ్రాహ్మణ 11, రజక వృత్తిదారులకు 11 మందికి జిల్లాలో రాయితీ రుణాలు మంజూరు చేశారు. మొదట్లో వీరంతా రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం ఎంపీడీవోలు, పురపాలక కమిషనర్ల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. అన్ని అర్హతలతో పాటు బ్యాంకు అంగీకారం ఉన్న వారిని మాత్రమే రుణాలకు ఎంపిక చేశారు. వీరిలో చాలామంది పాన్‌షాపులు, జెరాక్స్, షామియానాలు, ఇంటర్‌నెట్ వంటి వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేందుకు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న రుణంలో 50 శాతం ప్రభుత్వం రాయితీ ఇవ్వగా, మిగిలిన 50 శాతం బ్యాంకు రుణం అందిస్తారు. వీరంతా వ్యాపారాలు నిర్వహించుకోవాలంటే ముందుగా హోల్ సేల్ డీలరు, లేదా పెద్ద షాపుల వద్ద నుంచి కొటేషన్ తీసుకురావాలి. ఆయా డీలర్ల పేరున బ్యాంకు మేనేజర్లు చెక్, డీడీలు ఇస్తున్నారు. డీలర్లు వారి బ్యాంకు ఖాతాలో డబ్బు జమైన తరువాత లబ్ధిదారుడికి కొటేషన్ ఇచ్చినందుకు 10 నుంచి 13 శాతం చొప్పున జీఎస్టీ పేరిట డీలరు వసూలు చేస్తున్నారు. గతంలో కొటేషన్ ఇవ్వడానికి 6 నుంచి 8 శాతం చొప్పున తీసుకునేవారు. ఈసారి జీఎస్టీ అమలు కావడంతో మరో ఐదు శాతం పెంచారు.

సాధారణంగా ఒక వ్యక్తికి రూ.లక్ష రాయితీ రుణం మంజూరు చేస్తే ఖర్చు సుమారు రూ.25 వేల వరకు ఉంటుంది. మంజూరైన రుణ మొత్తం చెక్కు రూపంలో ఇస్తారు. చెక్ ఇచ్చినప్పుడు అందులో రాయితీ కలపరు. ఇచ్చిన డబ్బు వాయిదాల ప్రకారం ప్రతి నెలా చెల్లించి పూర్తిగా రికవరీ అయితేనే రాయితీ డబ్బును వారి ఖాతాలకు జమ చేస్తారు. దీని ప్రకా రం బ్యాంకు విధిస్తున్న వడ్డీ, ప్రభుత్వం ఇస్తున్న రాయితీకి చాలదని లబ్ధిదారులు వాపోతున్నారు. దీంతో సదుద్దేశంతో ప్రభు త్వం అందిస్తున్న రాయితీ రుణాలు కూడా చివరకు అప్పుల్లో ముంచేస్తున్నాయని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం స్పందిచి రాయితీ రుణాలకు జీఎస్టీ నుంచి మినహాయించాలని కోరుతున్నారు.

కార్పొరేట్‌లకు అచ్ఛేదిన్.. ప్రజలకు చచ్ఛేదిన్

● సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ

దాసన్నపేట: ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు పాలన కార్పొరేట్‌లకు అచ్ఛేదిన్, ప్రజలకు చచ్ఛేదిన్ అని సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ అన్నారు. ఎల్‌బీసీ భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ పార్టీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 15 నుంచి 30వ తేదీ వరకు పార్టీ శ్రేణులు, ప్రజలు నిరసన తెలపాలన్నారు. జిల్లాలో 34 మండలాల్లో మండల కేంద్ర, గ్రామస్థాయి వరకు ప్రచారం చేసి ప్రజలను ఈ ఆందోళనలో భాగస్వామ్యం చేయాలని కోరారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వాలు ప్రజలను మోసగిస్తున్నాయని ఆరోపించారు. దేశంలో రైతాంగం తీవ్ర సంక్షోభంలో నెట్టారని ఫలితంగా 2014 నుంచి



మాట్లాడుతున్న తమ్మినేని సూర్యనారాయణ

నేటి వరకు సంవత్సరానికి సరాసరి 1300 మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ఎరువులు, పురుగు మందులు ధరలు పెరిగాయని, రుణమాఫీ జరగలేదని విమర్శించారు. మహిళలకు చట్ట సభల్లో సమానత్వ సాధనకు రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. నేటికి ప్రస్తావన చేయడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజా వ్యతిరేకతను విరమించాలని, మహిళలకు చట్ట సభలో రిజర్వేషన్ కల్పించాలని, రైతులను అప్పుల ఊబిలో నుంచి పైకి తీసుకువచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 15 నుంచి 30వ తేదీ వరకు జరిగే నిరసన కార్యక్రమాల్లో పార్టీశ్రేణులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ కార్యదర్శి రెడ్డి శంకరావు తదితరులు పాల్గొన్నారు.

ఎండీఎం నిర్వాహకులను కొనసాగించండి

● గౌరవ వేతనం రూ.10వేలకు పెంచాలి ● సీపీఐ జిల్లా కార్యదర్శి కామేశ్వరరావు

దాసన్నపేట: మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులుగా ప్రస్తుతం పని చేస్తున్న వారిని యధావిధిగా కొనసాగించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.కామేశ్వరరావు డిమాండ్ చేశారు. అమర్‌భవన్‌లో మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మరుపల్లి మురళీధరరావు అధ్యక్షతన ఆదివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ కార్యదర్శి కామేశ్వరరావు మాట్లాడారు. పథక నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించకుండా ప్రస్తుత విధానం కొనసాగించాలన్నారు. గుడ్లు వడ్డించని రోజున ఒక్కొక్క విద్యార్థి నుంచి రూ.2.35 పైసలు మినహాయింపు చేయాలనే జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సకాలంలో మెస్ బిల్లు చెల్లించాలన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంఘం ఉపాధ్యక్షుడు రొంగలి పోతన్న, ఏపీ ఎన్జీవో ప్రతినిధి పి.రామచంద్రరావు, సీపీఐ సహాయ కార్యదర్శి బుగత అశోక్‌లు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథక ప్రవేశపెట్టి సుమారు 16 సంవత్సరాలు గడుస్తున్నాయని అన్నారు. నిర్వాహకులకు కనీస గౌరవ వేతనం రూ.10వేలు పెంచాలని పాఠశాలల్లో వంటశాల నిర్మించాలని, నిర్వాహకులపై రాజకీయ నాయకుల జోక్యం తగ్గించాలని డిమాండ్ చేశారు. వారానికి మూడు సార్లు మెస్ బిల్లు అంద కపోయినా అప్పులు చేసి భోజన సదుపాయం కల్పిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా మధ్యాహ్న భోజన పథక నిర్వాహకుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ చర్చావేదికలో మెడికల్ అండ్ హెల్త్ అసోసియేషన్ ప్రతినిధి బాలాజీ, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు


చర్చావేదికలో మాట్లాడుతున్న సీపీఐ కార్యదర్శి కామేశ్వరరావు

కృష్ణంరాజు, మహిళా సంఘం ప్రతినిధి టి.రమణమ్మ, శ్రీనివాసరావు, ఎస్.రంగరాజు, అప్పలరాజుదొర, కుమార్, రాంబాబు, కార్మిక సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



పోటీల్లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు

కలెక్టరేట్: పాతూరి నాగభూషణం జయంతి సందర్భంగా ఆదివారం ఏపీ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో సత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పాతూరి జీవితం, ఉద్యమ స్ఫూర్తి అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పెద్ద ఎత్తున విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్‌సీసీ విభాగం ప్రతినిధి సత్యవేణి, గ్రంథాలయ సంఘ ప్రతినిధి ఆబ్దుల్ రవూఫ్‌లు పోటీలను పర్యవేక్షించారు.



బాడీబిల్డింగ్ పోటీ విజేతలకు ప్రిన్సిపాల్, అసోసియేషన్ ప్రతినిధులు

క్రీడలతో శారీరక దారుఢ్యం

● పీటీసీ ప్రిన్సిపాల్ రాజశిఖామణి

విజయనగరం క్రైం: క్రీడలతో మానసిక, శారీరక దారుఢ్యం పెరుగుతుందని విజయనగరం పోలీసు శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ కె.రాజశిఖామణి అన్నారు. బాడీ ఫిట్‌నెస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బాడీబిల్డింగ్ పోటీల్లో జిల్లావాసులు మంచి ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. వీరు అథ్లెటిక్స్, షార్ట్‌పుట్ తదితర క్రీడలపైనా దృష్టిసారించాలని కోరారు. బాడీబిల్డింగ్ ద్వారా సాధించిన ఫిట్‌నెస్, ఇతర క్రీడలకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. బాడీబిల్డింగ్ కష్టతరమైందన్నారు. ఇటీవల పోటీల్లో పతకాలు సాధించిన వారిని ప్రిన్సిపాల్ అభినందించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రెడ్డి శంకరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతినిధులు కోరాడ ఈశ్వరరావు, బిల్డర్‌లు పట్నాయక్, బాలకృష్ణ, చైతన్య కృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు

● జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వెన్నేటి



సూర్యనారాయణమూర్తిని సన్మానిస్తున్న సంఘ ప్రతినిధులు

దాసన్నపేట: గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వెన్నేటి సూర్యనారాయణమూర్తి అన్నారు. పాతూరి నాగభూషణం జయంతిని పురస్కరించుకుని గురజాడ స్మారక కేంద్ర గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం పట్టణశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రంథాలయ ఉద్యమ త్రిమూర్తులుగా అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచెర్ల హరిసర్వోత్తమ రావు, పాతూరి నాగభూషణంలు పేరుగాంచారన్నారు. విద్యార్థులు, యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇక్కడ అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అనంతరం సూర్యనారాయణమూర్తిని రాష్ట్ర, పట్టణ సంఘ ప్రతినిధులు రొంగలి పోతన్న, సముద్రాల గురుప్రసాద్‌లు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘ పట్టణశాఖ ఉపాధ్యక్షురాలు ఎం.సుభద్రాదేవి, ప్రధాన కార్యదర్శి మజ్జి కాంతారావు, కె.విమలారాణి, గోటేటి హిమబిందు, దేవరశెట్టి శ్రీరామమూర్తి, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నీటి చోరీ!

● నగరంలో అనధికార కొళాయిలు
● మోటార్లతో తోడేస్తున్న వైనం
● శివారు ప్రాంతాలకు అందని నీరు



కొళాయికి పైపు పెట్టి నీటిని తరలిస్తున్న దృశ్యం

విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలో నీటి చోరీ యథేచ్ఛగా సాగుతోంది. కొందరు అక్రమంగా కొళాయిలకు మోటార్లు పెట్టి నీటిని తోడేస్తున్నారు. దీంతో శివారు ప్రాంతాలకు నీరు అందడం లేదు. ఈవిషయమై స్థానికులు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకున్న దాఖలాలు లేవు.



33వ వార్డులో నీటి సమస్యను కమిషనర్‌కు వివరిస్తున్న మహిళ

విజయనగరం పట్టణంలో 14వేలకుపైగా వ్యక్తిగత కొళాయి కనెక్షన్లు ఉన్నాయి. నెల్లిమర్ల, రామతీర్థాలు, ముషిడిపల్లి వాటర్‌వర్క్స్ నుంచి నీటి సరఫరా అవుతోంది. వర్షాకాలంలో ప్రతిరోజు ఈ మూడు వాటర్‌వర్క్స్ ద్వారా 15 నుంచి 16ఎంఎల్‌డీ (మిల్లీలీటర్ ఫర్ డే) నీరు లభ్యమౌతోంది. అదే వేసవి కాలంలో అయితే నీటిలభ్యత తక్కువ కారణంగా 10ఎంఎల్‌డీ కంటే తక్కువగా రానుండడంతో పట్టణంలోని పలు ప్రాంతాల వారికి నీటి సమస్య ఎదురౌతోంది. పెరిగిన జనాభాకు సంబంధించి నీటి సరఫరా సరిపోవడం లేదు.

మోటార్లతో తోడేస్తున్నారు...

ప్రస్తుతం వర్షాకాలంలో వస్తున్న 15ఎంఎల్‌డీ నీరు అన్ని ప్రాంతాలకు సర్దుబాటు చేయవచ్చు. కొంత మంది కొళాయిలకు మోటార్ కనెక్షన్లు పెట్టి నీటిని తోడేస్తుండడంతో నీరు చాలని పరిస్థితి. పట్టణంలో దాదాపు 12నుంచి15 ప్రాంతాల్లో నీటి సరఫరా అంతంత మాత్రంగా ఉంది. ఈనెల 19న కమిషనర్ కనకమహాలక్ష్మి 33వ వార్డు పరిధిలోని పర్యటించారు. మహిళలు ఆమెను చుట్టుముట్టి నీటి సమస్య గురించి వివరించారు. పట్టణంలోని చాలా ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతుండగా, నీటి సమస్య లేమిటని, స్థానిక ఫిట్టర్‌ను ప్రశ్నించగా, నీరు తక్కువగా వస్తుందని ఆయన సమాధానమిచ్చాడు.

మోటారు బిగిస్తే చర్యలు

కొళాయిలకు మోటార్లు బిగిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ కనకమహాలక్ష్మి ప్రకటన చేశారు. మున్సిపల్ అధికారులు వార్డుల్లో పర్యటించి కొళాయిలు అక్రమంగా ఎన్ని ఉన్నాయి గుర్తించి సంబంధిత యజమానులపై చర్యలు చేపడతారన్నారు. ఏడాది క్రితం వాటర్‌వర్క్స్ సిబ్బంది పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించారు. కుళాయిలకు మోటార్లు బిగించే వారిని గుర్తించారు. ఆ తరువాత పట్టించుకోవడం మానేశారు. దీంతో కొళాయిలకు మోటార్‌లు బిగించే వారి సంఖ్య దాదాపు పెరిగిపోయింది. తాజాగా కమిషనర్ ప్రకటనతో వాటర్ వర్క్స్ సిబ్బంది ఆకస్మిక దాడులకు సిద్ధమవుతున్నారు. కొళాయిలకు మోటార్లు వినియోగించే వారి సంఖ్య తగ్గితే తప్ప పట్టణవాసులకు పూర్తిస్థాయిలో నీటి సమస్యకు పరిష్కారం లభించినట్టే. ఆదిశగా అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాల్సివుంది.

మట్టి వినాయక ప్రతిమలు వినియోగించండి

● కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు



మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న మంత్రి, తదితరులు

విజయనగరం టౌన్: పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు చెప్పారు. గణపతి ఉత్సవాలకు మట్టి ప్రతిమలు వినియోగించాలని కోరారు. స్పార్క్స్ స్వచ్ఛంద సంస్థ, పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీకి సంబంధించిన కార్యక్రమాన్ని కేంద్రమంత్రి అశోక్ ఆదివారం తన నివాసంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాల వల్ల వాతావరణం కలుషితమవుతుందన్నారు. ఐదా రేళ్లుగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న స్పార్క్స్, పర్యావరణ పరిరక్షణ ప్రతినిధులను ఆయన అభి నందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మీసాల గీత, చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, స్పార్క్స్ ప్రతినిధులు పి.వి.నర్సింహ రాజు, మేకా కాశీవిశ్వేశ్వరుడు, బి.బాబ్జీ, పద్మనాభం, ప్రసాద్‌రెడ్డి, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో 'మెరుగు'

విజయనగరం (ఆంధ్రజ్యోతి): సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో గురజాడ నివాసంలో ఆదివారం మెరుగు కార్యక్రమం నిర్వహించారు. ఔత్సాహిక రచయిత్రులు, కవులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. పీఎస్ఎస్ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సాహితీ స్రవంతి ప్రతినిధులు పి.శ్యామల, దూరి వెంకటరావు, మురళీకృష్ణ, మానాపురం చంద్రశేఖర్, ఈ.వరలక్ష్మీ, కాకినాడ కుసుమ, పల్లి శ్రీనివాసరావు, చిన్న సత్యనారాయణ, కోశాధికారిగా హైమావతి పాల్గొన్నారు. సాహితీ స్రవతి ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి నెలా సాహితీ గోష్ఠి, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ముున్ముందు మరిన్ని సాహిత్య కార్యక్రమాలు చేపడతామన్నారు.

బీజేపీ గూటికి మాజీ సైనికులు

దాసన్నపేట: దేశ రక్షణకు సైనికులు చేసిన సేవలు మరువలేనివని బీజేపీ సీనియర్ నాయకుడు పాకలపాటి సన్యాశిరాజు అన్నారు. ఆదివారం ప్రధాని నరేంద్రమోదీ దేశాభివృద్ధికి చేస్తున్న కృషికిగాను 150మంది మాజీ సైనికులు బీజేపీలో చేరారు. వారికి పార్టీలోకి ఆహ్వానిస్తూ కండువా కప్పారు. ఈ సందర్భంగా పాకలపాటి సన్యాశిరాజు మాట్లాడుతూ మాజీ సైనికులు దేశానికి సేవచేసి విశ్రాంతి అనంతరం పార్టీకి సేవలందించడానికి ముందుకురావడం అభినందనీయమన్నారు. దేశరక్షణకు ఎంతోమంది సైనికులు ప్రాణాలు అర్పించారని తెలిపారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు మాట్లాడుతూ భారత సైనికుల సంక్షేమానికి ప్రధాని కృషి చేస్తున్నామని చెప్పారు. మాజీ సైనికులకు ఏడో వేతనం చెల్లించిన ఘనత బీజేపీకే దక్కుతుందని తెలిపారు. ఈసందర్భంగా సీనియర్ నాయకులు కుసుమంచి సుబ్బారావు మాజీ సైనికులను సన్మాంచారు. కార్యక్రమంలో మాజీ సైనికుల అసోసియేషన్ అధ్యక్షుడు దేవర ఈశ్వరరావు, వెంకటరావు, గోపాల రావు, వివేక్, నరసింగరావు, వైకుంఠ రావు, బీజేపీ నాయకులు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సన్యాసిరాజు

పేదల కోసమే ఉచిత వైద్య శిబిరాలు



వైద్య శిబిరంలో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీరామమూర్తి

రింగురోడ్డు: సాయిబాబా బోధన స్ఫూర్తితోనే పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించేందుకు శిబిరాలు నిర్వహిస్తున్నామని సాయి ఎముకల ఆసుపత్రి వైద్య నిపుణుడు, డాక్టర్ ఎ.శ్రీరామమూర్తి అన్నారు. ఆదివారం సాయి ఎముకల ఆసుపత్రి ఆవరణలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రోగులకు వైద్యసేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ సాయితత్వాన్ని అర్థం చేసుకోవాలన్నారు. ప్రేమ, సేవ ఆశయాలతో ముందుకు వెళుతున్నామన్నారు. సాయి ఆసుపత్రిలో లాప్రోస్కోపిక్ సర్జరీలతో పాటు ఎముకలు, కీళ్లు, వివిధ శారీరక సమస్యలకు శస్త్రచికిత్సలు ఉచితంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి.వి.ఎస్.కుమార్, నాలుగెస్సుల రాజు, పద్మనాభం, ఆర్.ఎస్.ప్రసాద్, ఈశ్వర్, ఎ.ఎస్. ప్రకాశరావు, ముళ్లపూడి సుభద్ర, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
99854 11514, 99854 11533, 08942- 281995,
A.C.O:(VZM) 99854 11533
S.R:(VIZIANAGARAM) 8341080051
(S.KOTA) 9985422247
365 రోజులు 24 గంటలూ మా సిబ్బంది మీకు అందుబాటులో...

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనలు కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
99854 11066, 08942- 281994
K.Krishna, A.O 99854 11522
S.K.Bahudhur: 99854 79944
Bhaskar 9985406982
Devi Prasad 9985430326
365 రోజులు 24 గంటలూ మా సిబ్బంది మీకు అందుబాటు లో...

225 మందికి వైద్య సేవలు

కురుపాం : కురుపాం కళింగ వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన వైద్య శిబిరంలో చౌదరి హాస్పిటల్ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ దుర్గాప్రసాద్, దంత వైద్య నిపుణులు జ్యోత్స్నలాల్ రోగులకు వైద్య సేవ లందించారు. సుమారు 225 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళింగ వైశ్య సంఘం అధ్యక్షుడు అంధవరపు కోటేశ్వరరావు మాట్లాడుతూ కురుపాం గ్రామంలో రోగుల ఆరోగ్యం మెరుగుపర్చేందుకు కళింగ వైశ్య సంఘం ఆధ్వర్యంలో మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. వీటిని ప్రజలందరూ వినియోగం చుకుని ఆరోగ్యవంతంగా ఉండాలని ఆకాంక్షించారు.

జలసిరికి అధికారుల కిరికిరి

● ఏడాది గడిచినా అందని పరిహారం ● లబోదిబోమంటున్న బాధితులు

కుదమ (జియ్యమ్మవలస) : చిన్న, సన్నకారు రైతుల జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమంలో భాగంగా బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు ప్రభుత్వం ఎన్టీఆర్ జలసిరి పేరిట కార్య క్రమం చేపట్టి అమలుచేస్తోంది. దీనిపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో లబ్ధిదారులు ఇబ్బం దులుపడుతున్నారు. జిల్లా అధికారులు కూడా బాధిత లబ్ధిదారులకు న్యాయం చేయడంలో స్పం దించడం లేదు. మండలంలో కుదమ పంచాయతీ కేంద్రంలో మరడాన జానకమ్మ ఏడాది క్రితం ఎన్టీఆర్ జలసిరి పథకం స్థాపనకు అప్పు చేసి తన పొలంలో బోరు వేశారు. అప్పటి అధికారుల ఆదేశం ప్రకారం కేసింగ్ అడుగుకు రూ.581లు చొప్పున ఇస్తారంటూ 30 అడుగుల కేసింగ్ తీయించారు. దీనికి లబ్ధిదారునికి రూ.17,430లు అందాల్సి ఉంది. కానీ అప్పటి కంప్యూటర్ ఆపరేటర్ రూ.581లకు బదులు రూ.81లు అని కంప్యూటర్‌లో ఫీడ్ చేశారు.



ఎన్టీఆర్ జలసిరి బోరు వద్ద బాధితురాలు జానకమ్మ

ఈ విషయం అప్పుడు ఏపీడీగా ఉన్న పోలీస్‌కు, ఏపీవో ఎస్‌వీఏ కృష్ణారావుకు, ఈసీ బీవీ కృష్ణారావుకు, అనంతరం శ్రీహరికి లబ్ధిదారులు విన్నవించారు. అయినా బాధితురాలికి న్యాయం జరగలేదు. తన సమస్యపై అప్పటి డ్వామా పీడీగా ఉన్న ప్రశాంతికి గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందించినా ప్రయోజనం లేకపోయింది. కమిషనర్‌కు నివేదిక పంపామని చెప్పి కప్పదాట వేశారు. మండలంలో ఈ జలసిరి పథకం అంతా అధికారుల ఇష్టారాజ్యమైపోయింది. కంప్యూటర్‌లో ఫీడ్‌చేసిన రూ.81లు కేసింగ్ చొప్పునైనా ఫీడ్ చేసిన దానికి డబ్బులు చెల్లించలేదని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీఆర్ జలసిరి పేరుతో సన్న, చిన్నకారు రైతులకు ప్రోత్సహించి వారిని అప్పుల ఊబిలో నెట్టేసి అధికారులు చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసమో జిల్లా కలెక్టర్ దృష్టి సారించి బాధితురాలికి న్యాయం చేయాల్సి ఉందని పలువురు రైతులు విన్నవిస్తున్నారు.

నిరుద్యోగ భృతి చెల్లించాలి

ఆదివాసీ చైతన్య సేవా సంస్థ అధ్యక్షుడు సూర్యనారాయణ

గుమ్మలక్ష్మీపురం : రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించి యువతను ఆదుకోవాలని ఆదివాసీ చైతన్య సేవా సంస్థ అధ్యక్షుడు ఆరిక సూర్యనారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన తన సంఘ సభ్యులతో కలిసి స్థానిక విలేఖరులతో ఆదివారం మాట్లాడారు. ఉపాధి కల్పనా కార్యాలయాల్లో తమ పేర్లను నమోదు చేసుకున్న వారికి మాత్రమే భృతి చెల్లించాలని ప్రకటించడం సరైనది కాదన్నారు. చదువుకొని ఉద్యోగ, ఉపాధి కోసం ఎదురు చూస్తున్న పేద యువతకు భృతి చెల్లించాలన్నారు. ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను సక్రమంగా నడిపి ఉపాధి కల్పించాలని కోరారు. యువతను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వాలు ఎంత కాలం మనలేవని ప్రజాప్రతినిధులు, పాలకులు గుర్తించుకోవాలన్నారు. ఈ సమావేశంలో వి.త్రినాథ, రాజారావు, శంకరరావు, సుదర్శనరావు తదితరులు పాల్గొన్నారు.

జరడ పసుపునకు కానరాని గుర్తింపు

గుమ్మలక్ష్మీపురం : గుమ్మలక్ష్మీపురం, కురుపాం ఏజెన్సీ ప్రాంతంలో పండించే జరడ పసుపునకు తగిన గుర్తింపు కానరాకపోవడంతో గిరిజన రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదు. గుమ్మలక్ష్మీపురం మండలం తాడికొండ, లుంబేసు, దేరువాడ, గొయిపాక, ఇతర లోవముఠా ప్రాంతంలో, కురుపాం మండలం జరడ, టొంపలపాడు, జి.శివడ, వలసబల్లేరు, నీలకంఠాపురం, పొడ్డిస, తదితర ప్రాంతాల్లో గిరిజనులు పోడు వ్యవసాయంలో భాగంగా పసుపును పండిస్తారు. రెండేళ్ల నిడివి గల ఈ పంటకు రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులు ఉపయోగించరు. ఈ కారణంగా ఈ పంట నాణ్యతతో పాటు ఔషధ గుణాలు కలిగి ఉంటాయి. పచ్చి పసుపును ఉడికించి ప్రకృతి సిద్ధంగా ప్రొసెసింగ్ చేసి ఎండబెడతారు. దీంతో ఈ పసుపునకు నాణ్యమైన పసుపుగా ఈ ప్రాంతంలో గుర్తింపు ఉంది. ఈ పసుపు ఎగుమతులపై, నాణ్యతపై తగిన ప్రచారం లేనందున రైతులకు తగిన ధర రావడం లేదు. దీనిపై ఐటీడీఏ, వెలుగు, జీసీసీ వంటి సంస్థలు మార్కెటింగ్‌కు పూనుకోవాలని గిరిజన రైతులు కోరుతున్నారు.

అనాథలను ఆదుకోండి

ఎయిమ్ ఫర్ సేవా ఛాత్రాలయాల రాష్ట్ర ఇన్‌ఛార్జి కృష్ణారెడ్డి

ఘనంగా దయానంద సరస్వతి జన్మదిన వేడుకలు

లచ్చయ్యపేట (సీతానగరం) : అనాథలను ఆదుకోవడం కోసమే ఛాత్రాలయాలు నెలకొల్పామని ఎయిమ్ ఫర్ సేవా ఛాత్రాలయాల రాష్ట్ర ఇన్‌ఛార్జి కృష్ణారెడ్డి తెలిపారు. పరమపూజ్య దయానంద సరస్వతి జన్మదిన వేడుకలను లచ్చయ్యపేట ఎయిమ్ ఫర్ సేవా బాలుర ఛాత్రాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛాత్రాలయంలోని అనాథ పిల్లల సేవలను ఉద్యమంలా చేపట్టాలన్నారు. దేశంలో 135 ఛాత్రాలయాలు పనిచేస్తున్నట్లు తెలిపారు. ఎంతో మంది పిల్లలు ఆయా ఛాత్రాలయాల్లో ఉన్నత చదువులు అభ్యసిస్తున్నారని చెప్పారు. బొబ్బిలి ప్రాంతంలో చాలా మంది దాతలు ఇక్కడి ఛాత్రాలయం పిల్లలకు ఎన్నో సేవలు అందించడంతో పాటు ఆదుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన పలువురు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్ ఫర్ సేవా నిర్వాహకులు సురేష్, కొత్త రవి, శ్రీనివాస్, అశోక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

వర్షంతో ఊపందుకున్న ఉభాలు

లక్ష్యానికి చేరువలో వరి నాట్లు

కొమరాడ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో రైతులు వరి నాట్లు వేయడంలో బిజీగా ఉన్నారు. మండల వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్‌లో 4,411 హెక్టార్లలో వరి నాట్లు పడాల్సి ఉంది. అయితే వర్షాలు సకాలంలో కురవకపోవడంతో రెండు వేల హెక్టార్ల వరకు వారం రోజుల కిందట వరకు నాట్లు వేసినట్లు వ్యవసాయాధికారులు చెబుతున్నారు. గత రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గాను రైతులు దమ్ములు చేసి నాట్లు వేస్తున్నారు. ఈ వారంలో మరో వెయ్యి ఎకరాలలో వరి నాట్లు పడే అవకాశం ఉందని వ్యవసాయాధికారి విజయభారతి చెప్పారు. వర్షాలు కురవడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. రైతులంతా ఒకేసారి దమ్ములు, ఉడుపులు చేయడంతో వ్యవసాయ కూలీలకు గిరాకీ పెరిగింది.



నాట్లు వేస్తున్న మహిళా వ్యవసాయ కూలీలు

ఐదుగురు జూదరుల అరెస్టు

చిలకాం (గరుగుబిల్లి) : మండలంలోని చిలకాం గ్రామంలో ఆదివారం జూదమాడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని ఎస్‌ఐ ఎస్.హరిబాబు నాయుడు తెలిపారు. వీరి నుంచి రూ. 1200 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు.

నేడు మరిపివలసలో నేత్ర శిబిరం

మరిపివలస (సీతానగరం) : మరిపివలసలోని సత్యసాయి మందిరం వద్ద సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంపీపీ బి.వరలక్ష్మి తెలిపారు. ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిబిరంలో రోగులకు నేత్ర పరీక్షలు చేస్తారన్నారు. ఈ శిబిరం శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారని తెలిపారు. మండలంలోని నేత్ర రోగులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'ముఠా కార్మికుల డిమాండ్లలో అర్థం లేదు'

కొత్తవలస వర్తక సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

కొత్తవలస: ముఠా కార్మికులు చేస్తున్న డిమాండ్లకు అర్థం లేకుండా పోయిందని కొత్తవలస వర్తక సంఘం అధ్యక్షుడు ముర్కూరి సన్యాసిరావు (తాత), ప్రధాన కార్యదర్శి ద్వారపూడి అర్జునరావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొన్నేళ్ల కిందటే 40 శాతం పీసు రేట్లు పెంచామని, మళ్లీ రేట్లు పెం చాలంటూ సమ్మె చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రస్తుతం క్వింటాకు రూ.6.25 చొప్పున చెల్లిస్తున్నామని, అన్‌లోడింగ్ సమయంలో లారీ డ్రైవర్ల వద్ద టన్నుకు రూ.400 తీసుకుంటున్నారని చెప్పారు. 2016 నుంచి చెల్లించాలన్న డిమాండ్ చేయడం అర్థరహితమన్నారు. ఒకపక్క సమ్మెలో ఉన్నామని చెబుతూనే ఎవరైనా ఎక్కువ రేటు ఇస్తే అన్‌లోడింగ్ చేయడానికి వెళ్తున్నారని తెలిపారు. తమ పనులు తామే చేసుకుంటున్నా అడ్డగించే దుకు ప్రయత్నించడం సబబు కాదని హితవు పలికారు. ఇప్పటికైనా సామరస్య పూర్వక చర్చలకు వస్తే వర్తక సంఘం సిద్ధమని, లేకుంటే నష్ట పోయేది ముఠా కార్మికులేనని స్పష్టం చేశారు.



పనులు తామే చేసుకుంటున్న వ్యాపారులు

నేడు వీరభద్రస్వామి ఆలయంలో వరుణయాగం

లక్కవరపుకోట : ఎల్.కోటలోని వీరభద్రస్వామి ఆలయంలో వేద పండితుడు అ క్యాజోశ్యుల శ్రీహరి శర్మ ఆధ్వర్యంలో సోమవారం వరుణయాగం చేపడుతున్నట్టు ఆర్య వైశ్య సంఘ నేతలు శ్రీనాథుల పెద బాబు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ప్రశాంతంగా సార్వత్రిక పరీక్షలు



కొరాడలో పరీక్షలు రాస్తున్న మహిళలు

బొబ్బిలి రూరల్: సాక్షరభారత్ ఆధ్వర్యంలో మండలంలోని 30 పంచాయతీల్లో ఆదివారం నిర్వహించిన సార్వత్రిక పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని ఎంఈవో సోహెచ్ లక్ష్మణరావు తెలిపారు. గతంలో నిర్వహించిన పరీక్షల్లో తప్పిన వారికి, హాజరుకాని వారికి పరీక్షలు నిర్వహించామన్నారు. మొత్తం 739 మంది అభ్యాసకులు హాజరుకావాల్సి ఉండగా, 673 మంది మాత్రమే హాజరైనట్లు తెలిపారు. ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు.

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▸ ....
2. NGKI ▸ ....
3. DMBU ▸ ....
4. MEUT ▸ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▸ ....
2. తణంక్ష ▸ ....
3. త్తిడిఒ ▸ ....
4. సంవికా ▸ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటిమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.



మీకు తెలుసా?

షాంగై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.



'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్(సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. 'ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

రోబోట్ డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్‌తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు.

ఔనా!



వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

అప్పారావు : ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!!

టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

చుక్కలు కలపండి



మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

జవాబులు

చెప్పగలరా? : పాయసం
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. తక్షణం 3. ఒత్తిడి 4. వికాసం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE

● 'చిత్రం' షూటింగ్ ప్రారంభం

విజయనగరం - (ఆంధ్రజ్యోతి): డాక్టర్ పీసీ ఆదిత్య దర్శకత్వంలో బి.పుష్ప నిర్మిస్తున్న యువ సందేశాత్మక చిత్రం షూటింగ్ ఆదివారం విజయనగరం పట్టణంలోని నారాయణమ్మ మెమోరియల్ ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ముందుగా నెల్లిమర్ల మాజీ ఎంపీపీ చిక్కాల సాంబశివరావు, టీడీపీ నాయకుడు మానాపురం వెంకటరమణ, ఇనిస్టిట్యూట్ ఎమ్‌డీ డి.సూర్యప్రకాశ్‌లు పూజలు చేయగా, దర్శకుడు ఆదిత్య క్లాప్ ఇచ్చారు. డ్రగ్, సోషల్ మీడియా వలలో చిక్కుకున్న యువత ఎలాంటి సమసలు ఎదుర్కొంటున్నది, ఎలా బయట పడిందన్న అంశమే చిత్రం సారాంశం. నెలలో షూటింగ్ పూర్తి చేయనున్నట్టు డైరెక్టర్ ఆదిత్య చెప్పారు. ముఖ్య పాత్రల్లో కళాకారులు, నెల్లిమర్ల మాజీ ఎంపీపీ చిక్కాల సాంబశివరావు, కీర్తన వర్మ, బి.ఉషారాణి, ఎం.మహేష్, నటరాజ్, అన్నమమ్మ, శివ, ఆర్.హరీష్, తదితరులు నటించనున్నట్టు తెలిపారు.


క్లాప్ కొడుతున్న దర్శకుడు ఆదిత్య

సీతారాముల సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

నెల్లిమర్ల: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి టి.రజనీ ఆదివారం రామతీర్థంలో సీతారాముల స్వామివారిని సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చనలు ప్రత్యేక పూజలు చేసి, ఆశీర్వదించారు. అలాగే ఆలయ ప్రాశస్త్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు ఆమెకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి గిరిధర్, సంచార న్యాయస్థానం న్యాయమూర్తి శేషమ్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


న్యాయమూర్తి రజనీని ఆశీర్వదిస్తున్న అర్చకులు


పథకాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి అశోక్

రాకోడు గ్రామం.. ఆదర్శం కావాలి

● కేంద్ర మంత్రి అశోక్ ● ఏడాదికో దూడ పథకం ప్రారంభం

విజయనగరం రూరల్: వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను కూడా లాభాసాటిగా మార్చాలని కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు పిలుపునిచ్చారు. ఆదివారం రాకోడు గ్రామంలో ఏడాదికో దూడ కార్యక్రమాన్ని మంత్రి సుజయ్ కృష్ణ రంగారావుతో కలిసి మంత్రి అశోక్ ప్రారంభించారు. ముందుగా క్షీర సాగరం, దాణామృతం, పశుగ్రాస క్షేత్రం, సూడి పశువుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టుదల ఉంటే సాధించలేనిది లేదని, రాకోడు గ్రామం మరో ద్వారపూడి కావాలని ఆకాంక్షించారు. రైతుల అభివృద్ధికి రాయితీలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.


స్టాల్స్ పరిశీలిస్తున్న మంత్రులు, నాయకులు

రాష్ట్ర గనుల శాఖ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు మాట్లాడుతూ, కేంద్ర మంత్రి అశోక్ సూచనల మేరకు ఏడాదికో దూడ కార్యక్రమాన్ని రాకోడులో ప్రారంభం నుంచి ఆనందంగా ఉందన్నారు. పాడి రైతులకు ప్రభుత్వం అనేక పథకాలను రాయితీలుగా అందిస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే మీసాల గీత మాట్లాడుతూ, పాడి అభివృద్ధికి సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ స్వాతీరాణి, ఎమ్మెల్యేలు చిరంజీవులు, కేఏ నాయుడు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, వ్యవసాయ శాఖ జేడీ సింహాచలం, మార్కెట్ యార్డు ఏడీ శ్రీనివాస్, టీడీపీ మండల అధ్యక్షుడు బొద్దల నరసింగరావు, విజయనగం ఏఎంసీ ఛైర్మన్ సైలాడ త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆదిభట్ల జయంత్యుత్సవాలు

విజయనగరం టౌన్: హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణ దాసు 153 జయంత్యోత్సవాలు ఆదివారం పట్టణంలోని లయన్స్ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న కవులు, కళాకారులు, రచయితలు, సాహితీ వేత్తలు హాజరై, ఆదిభట్లకు ఘన నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటాన్ని ఊరేగించారు. ఈ ర్యాలీ కానుకుర్తివారి వీధిలో ఉన్న ఆదిభట్ల నివాసం నుంచి ర్యాలీ ప్రారంభించి, పట్టణ వ్యాప్తంగా సాగింది. అనంతరం గాంధీ పార్క్ వద్ద ఉన్న ఆదిభట్ల నారాయణదాసు విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల ఆరాధన సంఘం ప్రతినిధులు సత్యనారాయణరావు దొర, ఎస్కే జగన్నాథరావు, ఎ.రంగారావు దొర, పీఎస్వీ కుమార్, గోపాలరావు, కాళ్ల నిర్మల, డి.గోపాలకృష్ణ, లక్ష్మీరామదాసుతో పాటు పట్టణ వాసులు పాల్గొన్నారు.

● ఆదిభట్ల కుటుంబం ఆధ్వర్యంలో..

నారాయణ దాసు కుటుంబ సభ్యులు ఆయన నివాసంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ దాసు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. దాసు కుటుంబ సభ్యులు కామేశ్వరమ్మ, ఆనంద నారాయణతో పాటు అభిమానులు కాంతి, మంజూష, డాక్టర్ ఎన్‌వీఎస్ సూర్య నారాయణ పాల్గొన్నారు. అనంతరం సంగీత కళాశాల ప్రిన్సిపల్ అనురాధా పరశురాంను సన్మానించారు.


ఆదిభట్ల చిత్రపటం వద్ద కుటుంబ సభ్యులు నివాళి


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సినీ నటి కళ్యాణి

● ఆకట్టుకున్న హరికథలు

నారాయణ దాసు జయంతిలో భాగంగా లయన్స్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన హరికథలు ఆకట్టుకున్నాయి. సినీ నటి కళ్యాణి హరికథ గానం ఆకట్టుకుంది. అనంతరం హరికథా చూడామణి పడాల కళ్యాణి భాగవతార్ చెప్పిన సీతా కల్యాణం విశేషంగా ఆకట్టుకుంది. సీతారాముల కల్యాణ ఘట్టాన్ని సవివివరంగా చెప్పి, శ్రోతలను రంజింపజేశారు. రెండో హరికథ గానంగా ద్రౌపదీ స్వయంవరం ప్రశంసలు అందుకుంది. కపిలేశ్వరపురం భాగవాతారిణి ఎస్ఎస్ పల్లవి చేసిన కథాగానం రంజింపజేసింది. అలాగే విజయనగరం ప్రాంతానికి చెందిన భాగవతారిణి పతివాడ జానకీ దేవి, విశ్వామిత్ర యాగ సం రక్షణం, కపిలేశ్వరపురం ప్రాంతానికి కె.పూజిత భాగావతారిణి ఆలపించిన భీష్మ విజయం ఆకట్టుకున్నాయి. సాయంత్రం పట్టణంలోని కొత్తపేటకు చెందిన కళాకారుడు నైదాన సత్యనారాయణ హరి సర్వోత్తమ గోఖండ, రాయగడ ప్రాంతానికి చెందిన కాకర్ల హనుమంతరావు, బిరుబోలు బంగారు లక్ష్మి భాగవతార్లు ఆలపించిన మారుతి చిటికెలు, కొలిచిన హరికథా బాబా ఆలపించిన ద్రౌపదీ విజయం హరికథ గానాలు శ్రోతలను రంజింపజేశాయి. అనంతరం సినీ నటి కళ్యాణిని సన్మానించారు.

ఆర్మీ రిక్రూట్‌మెంట్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

కలెక్టరేట్: పట్టణంలోని రాజీవ్ క్రీడా మైదానంలో అక్టోబరు జరగనున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో పాల్గొంటున్న అభ్యర్థులకు ఉచితంగా 30 రోజులు శిక్షణ ఇస్తున్నట్టు సెట్విజ్ ఇన్‌చార్జీ సీఈవో సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోల్జర్ టెక్నికల్ కేటగిరి కోసం ఫిజిక్స్, కెమిస్ట్రీ, మేథ్స్, ఇంగ్లీషులో 50 శాతం మార్కులతో, సోల్జర్ టెక్నికల్ ఎవియేషన్, ఎమినేషన్ ఎక్జామినర్ కోసం ఫిజిక్స్, కెమిస్ట్రీ, మేథ్స్, ఇంగ్లీషులో 50 శాతం మార్కులతో, సోల్జర్ టెక్నికల్ నర్సింగ్ ఆసిస్టెంట్ కేటగిరి కోసం ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయోలజీ, ఇంగీషులో 50 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణత కావాలని వెల్లడించారు. సోల్జర్ జనరల్ డ్యూటీ కేటగిరి కోసం పదో తరగతిలో 45 శాతం మార్కులతో ఉత్తీర్ణ కావాలన్నారు. ట్రేడ్‌మెన్ కేటగిరి కోసం 8వ తరగతి ఉత్తీర్ణత కావాలని కోరారు. చెఫ్ డ్రస్సెర్, పెయింటర్, ఆర్టిసన్, స్టీఫర్డ్ సపోర్డు టైలర్, వాసర్‌మెన్ పోస్టులకు 10 తరగతితో పాటు ఐటీఐ ఉత్తీర్ణత కావాలని పేర్కొన్నారు. క్లర్క్ పోస్టులకు ఇంటర్‌లో మేథ్స్, ఆకౌంట్, బుక్స్ కీపింగ్ సబ్జెక్టుల్లో 50 శాతం ఉత్తీర్ణత కావాలని చెప్పారు. అభ్యర్థులు 166 సెం.మీ. ఎత్తు, 50 కిలోల బరువు, 77 సెం.మీ. చాతి, ఊపిరి పీల్చిన తరువాత 82 సెం.మీ. వయసు ఈ ఏడాది అక్టోబరు 1 తేదీ నాటికి 17.6 ఏళ్ల నుంచి 23 ఏళ్ల మధ్య ఉండాలన్నారు.



జోరుగా.. హుషారుగా!

● 'హ్యాపీ సండే'లో నేతలు, విద్యార్థుల సందడి ● అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

(సాలూరు)

సాలూరు పట్టణంలోని ఆదివారం ఉదయం హ్యాపీ సండే సందడిగా సాగింది. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి ప్రారంభించారు. తొలుత నాయకులు, అధికారులు, విద్యార్థులు యోగాసనాలు వేశారు. అనంతరం కమిషనర్ ఎంఎం నాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించారు. అలాగే యువత, చిన్నారులు సాంస్కృతి కార్యక్రమాలతో అలరించారు.

హ్యాపీ సండే కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ మహిళా అధికారులు, కౌన్సిలర్లు, ఛైర్‌పర్సన్ కుర్చీలాట ఆడారు. ఇందులో ఛైర్‌పర్సన్ విజయకుమారి విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వి.శోభారాణి, మజ్జి అప్పారావు, ఆర్వో లక్ష్మి, ఆర్ఐ త్రినాథ్, హెచ్ఎం యు.విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు. హ్యాపీ సండే కార్యక్రమం కొత్త ఉత్సాహాన్ని ఇస్తున్నట్టు పలువురు చెబుతున్నారు.



నృత్యం చేస్తున్న యువత, ఖోఖో ఆడుతున్న విద్యార్థులు

రుణమాఫీకి ఎదురుచూపు

రామభద్రపురం: మూడో విడత రుణమాఫీ మొత్తాలకు రైతులు ఎదురు చూస్తున్నారు. గత రెండుసార్లు రుణమాఫీ మొత్తాలు ఆగస్టు లోపే జమ చేశారు. కానీ, ఈ ఏడాది ఆగస్టు నెల దాడుతున్నా.. రుణమాఫీ ప్రసక్తి లేకపోవడం ఆవేదన కలిగిస్తుందని రైతు సంఘం నాయకుడు శ్రీనివాసరావు వాపోయారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. మూడో విడత రుణమాఫీ మొత్తాలు విడుదల చేయడానికి ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం వల్ల రైతులపై వడ్డీ భారం పెరుగుతుందని, తిరిగి రుణాలు తీసుకోవాలంటే పాత రుణాలు చెల్లించాలని బ్యాంకులు నిబంధనలు విధిస్తున్నాయని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి, మూడో విడత రుణమాఫీ చేయాలని కోరారు.

హెచ్‌ఐవీ బాధితులకు చేయూత

బొబ్బిలి: హెచ్‌ఐవీ బాధితులకు కారుణ్య సంస్థ చేయూత అందించడం అభినందనీయమని సీఐ వై.రవి అన్నారు. ఆదివారం పట్టణ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో కారుణ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జేసీ రాజు హెచ్‌ఐవీ బాధితులకు పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా సీఐ రవి మాట్లాడుతూ, హెచ్‌ఐవీ అంటువ్యాధి కాదని, అవగాహనతో సురక్షితమైన పద్ధతులు పాటించడం ద్వారా వ్యాధిని నియంత్రించవచ్చునన్నారు. జేసీ రాజు మాట్లాడుతూ, కారుణ్య సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, గిరిజన గ్రామాల ప్రజలకు దోమతెరలు, దుప్పట్లు పంపిణీకి చర్యలు తీసుకుంటున్నమాన్నారు. హెచ్‌ఐవీ బారినపడిన పిల్లలను చదివిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త బి.రమణమ్మ, ఉపాధ్యాయుడు మహేశ్వరరావు పాల్గొన్నారు.

పంచాయతీ విద్యుత్ బకాయిలు చెల్లించండి

తెర్లాం: మండలంలో గల పంచాయతీలు విద్యుత్ బకాయిలు చాలని, లేని పక్షంలో వీధిలైట్లకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఏఈ రామారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2016-17లో 32 గ్రామ పంచాయతీలకు సుమారు రూ.60 లక్షలు బకాయి ఉందని, ఇప్పటికే నోటీసులు జారీ చేశామని, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ఒకటి, రెండు రోజుల్లో పంచాయతీ విద్యుత్ బకాయిలు చెల్లించి, విద్యుత్ అధికారులకు సహకారం అందించాలని ఆయన కోరారు.

వినాయక నవరాత్రులకు ఏర్పాట్లు



తెర్లాంలో సిద్ధమవుతున్న మండపాం

తెర్లాం: మండలంలో వినాయక నవరాత్రులకు చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈనెల 25న వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో విగ్రహా ప్రతిష్ఠ, మండపాల ఏర్పాటు పనుల్లో నిమగ్నమయ్యారు. ఆబాల గోపాల సైతం వినాయక పూజల కోసం, విగ్రహాలను కొనుగోలు చేసి, ఉత్సవాలకు సర్వం సిద్ధం చేస్తున్నారు.

ప్లాస్టిక్ సామగ్రి విక్రయించొద్దు

పార్వతీపురం టౌన్: పట్టణంలో ఎవరైయినా వ్యాపారులు ప్లాస్టిక్ సంచులు, గ్లాసులు అమ్మకాలు చేపడితే కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని మున్సిపల్ ప్రజారోగ్యశాఖ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ హెచ్చరించారు. ఆదివారం ఉదయం పట్టణంలోని పలు కిరాణా షాపుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బంధంవారి వీధిలోని నాలుగు షాపుల్లో ప్లాస్టిక్ సంచులు, గ్లాసులు నిల్వలున్న వ్యాపారులకు రూ. 6,700లు అపరాధ రుసుం విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2015 అక్టోబర్ నుంచి పట్టణంలో ప్లాస్టిక్ సంచులు, గ్లాసుల అమ్మకాలను నిషేధించడం జరిగిందన్నారు. ఇప్పటికే చాలా సార్లు వ్యాపారులకు హెచ్చరికలు జారీ చేయడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ సంచులు, గ్లాసులు అమ్మకాలు చేపట్టరాదని వ్యాపారులకు తెలియజేసామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు చేపడితే అపరాధ రుసుముతో పాటు మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



వ్యాపారులకు అపరాధ రుసుం విధిస్తున్న ఇన్‌స్పెక్టర్ ప్రసాద్

నిబంధనలు పాటించకుంటే చర్యలు

● ఆటో డ్రైవర్లకు సీఐ రవి హెచ్చరిక

బొబ్బిలి: ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు సక్రమంగా పాటించాలని, లేదంటే చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకుంటామని బొబ్బిలి పట్టణ సీఐ వై.రవి తెలిపారు. ప్రమాదాల నియంత్రణపై ఆదివారం బొబ్బిలి పోలీసు స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు పరిమితికి మించి, ప్రయాణికులను ఆటోలో ఎక్కించరాదని ఆదేశించారు. రోడ్డు మీదకు వాహనాలు తెచ్చినప్పుడు వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు తప్పనిసరిగా ఉంచుకోవాలని సూచించారు. వాహనాలు నడిపినప్పుడు కొంతమంది పాటలు వేస్తూ.. పెద్ద సౌండ్స్‌తో ఆటోలు నడుపుతున్నారని, దీనివల్ల వెనుక నుంచి వాహనాలు హారన్ మోగించినా.. వినిపించక అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే కొంతమంది ఆటో డ్రైవర్‌లు మద్యం సేవించి, వాహనాలు నడుపుతున్నారని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్ని చర్యలు తీసుకున్నా.. డ్రైవర్లలో మాత్రం మార్పులు రావడం లేదని, ఇక నుంచి నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కొంతమంది డ్రైవర్లు లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నారని, ఇది అత్యంత ప్రమాదకరమన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడమంటే మానవ బాంబుతో సమానమన్నారు. ట్రాఫిక్ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని కోరారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఎస్ఐ ధూళి శేఖర్, పోలీసు సిబ్బంది, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న సీఐ రవి

సామాజిక సేవలో ముందుండాలి

● మున్సిపల్ చైర్‌పర్సన్ అచ్యుతవల్లి

బొబ్బిలి: సినీ హీరోల అభిమానులు అభిమానం చూపించడమే కాకుండా వారి పుట్టిన రోజు, ఇతర సందర్భాల్లో సామాజిక సేవలో ముందుండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అచ్యుతవల్లి, మాజీ చైర్మన్ బేబినాయనలు కోరారు. హీరో చిరంజీవి చిత్ర పరిశ్రమకు వచ్చి 40 ఏళ్లు అయిన సందర్భంగా ఆదివారం పాత బొబ్బిలిలో అభిమానులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిరంజీవి సామాజిక సేవలో కూడా ముందున్నారని, బ్లడ్‌బ్యాంకు, ఐ బ్యాంకులు ఎంతోమందికి మరో జీవితం ఇస్తున్నాయని కొనియాడారు. అభిమానులు కూడా రక్తదాన, వైద్య శిబిరాల ఏర్పాటు, పేదవారికి దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేస్తున్నారని అన్నారు. అనంతరం 32 సార్లు రక్తదానం చేసిన చిరంజీవి అభిమాని చెలికాని కేశవను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమాన సంఘం పట్టణ అధ్యక్షుడు లంక రమేష్, సభ్యులు ఎల్లంకి పోలారావు, బి.మహేష్, సన్యాసి పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న చిరంజీవి అభిమానులు



కారాడలో పరీక్షలు రాస్తున్న మహిళలు

ప్రశాంతంగా సార్వత్రిక పరీక్షలు

బొబ్బిలి రూరల్: సాక్షరభారత్ ఆధ్వర్యంలో మండలంలో 30 పంచాయతీలో ఆదివారం సార్వత్రిక పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్టు ఎంఈవో సీహెచ్ లక్ష్మణరావు తెలిపారు. గతంలో నిర్వహించిన పరీక్షల్లో తప్పిన వారికి, హాజరుకాని వారికి పరీక్షలు నిర్వహించామన్నారు. మొత్తం 739 మంది అభ్యాసకులు హాజరుకావాల్సి ఉండగా, 673 మంది మాత్రమే హాజరైనట్టు తెలిపారు.

సహాయ, సహకారాలు అభినందనీయం

● ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ

పార్వతీపురం టౌన్: సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ తరించాలని ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. పట్టణంలోని లయన్స్ కల్యాణ మండపంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గుండె జబ్బుల ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు తమవంతు బాధ్యతగా చేపట్టాలన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ సభ్యులు వరదలు, సునామీలు, కరువు కాటకాలు, విపత్తుల సమయంలో తమవంతు సహాయ సహకారాలను అందించడం అభినందనీయమన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాల్లో ఉన్న గుండె జబ్బు రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించేందుకు లయన్స్ క్లబ్ సభ్యులు ముందుకు రావడం సంతోషదాయకమన్నారు. గుండె జబ్బు రోగులకు ఉచితంగా సేవలు అందించేందుకు వచ్చిన విజయవాడ హెల్ప్ ఆసుపత్రి వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

170 మంది రోగులకు వైద్య పరీక్షలు

మెగా వైద్య శిబిరంలో 170 మంది గుండె జబ్బు రోగులకు ఉచితంగా పరీక్షలు చేసినట్టు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యిండుపూరు గోపాలరావు తెలి పారు. గుండె పరీక్షతో పాటు ఈసీజీ, ఇకో స్కానింగ్‌ను తదితర పరీక్షలు నిర్వహించామన్నారు. ఐదుగురు రోగులకు విజయవాడ హెల్ప్ ఆసుపత్రిలో ఉచితంగా బైపాస్ సర్జరీ చేయించేందుకు చర్యలు చేపట్టామన్నారు. బైపాస్ సర్జరీ చేసుకొనే వారికి రూ.5 లక్షల వరకు హెల్ప్ ఆసుపత్రి యాజమాన్యం భరిస్తుందన్నారు. మెగా వైద్య శిబిరానికి పట్టణ చిరంజీవి అభిమానులు, పార్వతీ పురం క్లబ్ సభ్యులు సహాయ సహకారాలను అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి బోటు అప్పలనరసయ్య, తదితరులు పాల్గొన్నారు.



రోగులకు వైద్యసేవలు అందిస్తున్న సిబ్బంది

బైపాస్ రోడ్డుకు సెంటర్ లైటింగ్

పార్వతీపురం టౌన్: పట్టణంలోని బైపాస్ రోడ్డులోని సాయిబాబా ఆలయం నుంచి భారత్ పెట్రోలియం బంకు వరకు త్వరలో సెంటర్ లైటింగ్ వెలుగు రానున్నాయి. ప్రజల విన్నపం మేరకు రూ.15 లక్షల వ్యయంతో వీటికి సంబంధించి మూడు నెలల క్రితం స్తంభాలను ఏర్పాటు చేశారు. పాతబస్టాండ్ నుంచి రాయఘడ రోడ్డు శివారు వరకు సెంట్రల్ లైటింగ్ స్తంభాల పునరుద్ధరణను వేగవంతం చేస్తున్నారు. అలాగే బెలగాం గెడ్డవీధి నుంచి చర్చివీధి వరకు సెంటర్ లైటింగ్ మరమ్మతు పనులను చేపట్టినట్టు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

పచ్చదనమే లక్ష్యం

పార్వతీపురం టౌన్: పార్వతీపురాన్ని పచ్చదన పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి పేర్కొన్నారు. పట్టణంలోని బెలగాం తాగునీటి రిజర్వాయర్ వద్ద అటవీశాఖ సరఫరా చేసిన మూడు వేల పండ్ల మొక్కలను ఆమె ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నవ్యాంధ్రప్రదేశ్‌ను కాలుష్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సంకల్పించారన్నారు. అందులో భాగంగానే పట్టణంలోని ప్రధాన రోడ్డుతోపాటు బైపాస్ రోడ్డులో, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో పండ్ల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. అలాగే విశాల మైన స్థలమున్న నివాసితులు పండ్ల మొక్కలు నాటేందుకు ముందుకు వస్తే ఉచితంగా మొక్కలు అందజేస్తామన్నారు. వృక్షో రక్షతి రక్షితః అన్న పదాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని మొక్కలను నాటేందుకు సిద్ధం కావాలన్నారు.

గ్యాస్ సమాచారం

ఈనెల 18న బుక్ చేసుకున్న బొబ్బిలి శ్రీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బొబ్బిలి రూరల్, బాడంగి, మక్కువ, తెర్లాం, సీతానగరం, రామభద్రపురం, బలిజిపేట మండలాల వినియోగదారులకు, ఈనెల 19న బుక్ చేసిన బొబ్బిలి పట్టణ వినియోగదారులకు సోమవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

బొబ్బిలిలో సినిమాలు

సాయిగణపతి	- ఆనందోబ్రహ్మ
శ్రీవాసవి	- జయ జానకి నాయక
వెంకటకృష్ణ	- ఫిదా
వెంకటేష్	- ప్రేమించే పనిలో ఉన్నా
శ్రీలక్ష్మి	- నేనే రాజు నేనే మంత్రి

బంక్ ఉంది.. పెట్రోల్ మాత్రం ఉండదు

గుర్ల: గుర్ల పెట్రోల్ బంక్‌లో పెట్రోల్, డీజిల్ ఉండడం లేదని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేరుకే పెట్రోల్ బంక్ ఉన్నప్పటికీ, నెల రోజుల్లో వారం రోజులు కూడా పెట్రోల్, డీజిల్ ఉండడం లేదంటున్నారు. దీంతో వాహన చోదకులు పెట్రోల్ ఉంటుందని ఇక్కడ వచ్చి, తిరిగి మొర్రోమంటూ ఉసూరుమంటున్నారు. దీంతో అటువైపు పెనుబర్తి, ఇటువైపు విజయనగరం వెళ్లవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా గుర్ల బంక్‌లో కల్తీ జరుగుతుందని మండల బీజేపీ నాయకులు అప్పారావు, నేరడిబిల్లి ఈశ్వరరావు ఆరోపించారు. ఈ విషయమై తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు.

కలగా ఎంఎల్ఎస్ కేంద్రం!

● నిరుత్సాహంలో రేషన్ డీలర్లు ● పట్టించుకోని పాలకులు, అధికారులు

(మెరకముడిదాం)

ప్రజా పంపిణీ వ్యవస్థలో రేషన్ డిపోలకు సరుకులు అందించే ఎంఎల్ఎస్ కేంద్రాన్ని మండలంలో ఏర్పాటు చేస్తారన్న డీలర్లు ఆశ అడియాశగానే మిగిలిపోతుంది. నెలలు గడుస్తున్నా.. హామీ మాత్రం కలగానే మిగిలిపోయింది. ఎంఎల్ఎస్ కేంద్రం ఏర్పాటు ఎప్పుడు అన్నది ప్రశ్నార్థకంగా మారింది. చీపురుపల్లి ఎంఎల్ఎస్ కేంద్రం నుంచి సరుకులు తీసుకురావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని డీలర్లు గగ్గోలు పెడుతున్నారు. ఇదే విషయంపై గతంలో మంత్రిగా ఉన్న సమయంలో ఎమ్మెల్యే కిమిడి మృణాళిని వద్ద డీలర్లు గోడు వినిపించారు. దీనికి స్పందించిన ఆమె పౌర సరఫరాల అధికారులతో మాట్లాడి కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ నేటికి నెరవేరలేదు. కేంద్రాన్ని గర్భాం మార్కెట్ యార్డులోనైనా ఏర్పాటు చేయాలని రేషన్ డీలర్లు కోరుతున్నారు.

రేషన్ సరుకులు సరఫరా చేసేందుకు గర్భాం మార్కెట్ యార్డులో స్టాక్ పాయింట్ ఏర్పాటు చేస్తే దత్తిరాజేరు, మెరకముడిదాం మండలాల రేషన్ డీలర్లకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. చీపురుపల్లి నుంచి వస్తున్న బియ్యం సరఫరాలో నిత్యం తరుగుదల ఉంటుందని, ఈ తరుణంలో డీలర్లకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని అవేదన చెందుతున్నారు.

● **ఉన్నతాధికారులతో మాట్లాడం**

- ఏఎంసీ చైర్మన్ సీతారామరాజు


నిరుపయోగంగా గర్భాం మార్కెట్ యార్డు గొడౌన్

గర్భాం మార్కెట్ యార్డులో ఎంఎల్ఎస్ కేంద్రం ఏర్పాటుకు సంధింధించి ఇప్పటికే జిల్లా అధికారులతో మాట్లాడాం. యార్డు ఖాళీగా ఉండటంతో ఏర్పాటు చేయాలని విన్నపించాం. కేంద్రం ఏర్పాటు చేస్తే డీలర్ల ఇబ్బందులు తీరనున్నాయి.


బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం చేస్తున్న సహోపాధ్యాయులు

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

గరివిడి: శేరీపేట ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసి, బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో పి.రామారావు మాట్లాడుతూ, విధి నిర్వహణలో బాగా పని చేస్తే ఆ గ్రామ ప్రజల్లో చిరస్థాయిగా గుర్తుండి పోతారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ పిల్లా అప్పారావు, సర్పంచ్ పిల్లా కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలపై పోలీసుల దాడులు


పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు; నిందితులు

గుర్ల: మండలంలో బెల్టుషాపుల్లో మద్యం అమ్మకాలు జరిగిన, గుట్కా అమ్మిన వారిపై కేసులు నమోదు చేస్తున్నట్టు ఏఎస్ఐ నగేష్, కానిస్టేబుల్ కృష్ణమూర్తి తెలిపారు. ఆదివారం పెనుబర్తి గ్రామంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ముప్పిడి పాండురంగా, బోళ్ల పరమేశ్వరరావు వద్ద నుంచి 40 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని, కేసులు నమోదు చేశారు. ఈ దాడిలో కానిస్టేబుల్స్ అప్పారావు, కృష్ణమూర్తి, నగేష్ పాల్గొన్నారు.

ఇసుక తవ్వకాలపై సమావేశం

గుర్ల: చంపావతి నదిలో ఇసుక తవ్వకాలపై సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్టు తహసీల్దార్ పి.ఆదిలక్ష్మి తెలిపారు. ఆదివారం ఆమె 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. కలవచర్ల, గుర్ల, పాలవలస, గరికివలస, తెట్టంగి, ఫకీరుకిత్తలి, పల్లిగండ్రెడు గ్రామాలకు చెందిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ కార్యదర్శులతో అత్యవసర సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు.

బకాయి పీఆర్‌సీ చెల్లించాలి

చీపురుపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు బాకాయి ఉన్న 10నెలల పీఆర్‌సీ వెంటనే చెల్లించాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మీసాల అప్పలనాయుడు తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం చాలా మంది తెలంగాణలో ఉద్యోగాలు నిర్వహిస్తున్నారని, అటువంటి వారిని ప్రత్యేక చొరవతో సొంత రాష్ట్రానికి తీసుకురావాలని కోరారు. 1984-96 స్పెషల్ టీచర్ల సర్వీసుకు నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని, 2008లో డీఎస్సీ ద్వారా నియమితులైన వారికి వేతన రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు

గరివిడి: పట్టణంలో యాదవ వీధిలో కృష్ణాష్టమి ముగింపు వేడుకలు ఆదివారం యాదవ కులపెద్ద బమ్మిడి అప్పలస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణుడు విగ్రహాన్ని ఆదివారం సాయంత్రం ఊరేగించారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి.


కృష్ణుడు విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

జాతీయ సమైక్యత అవసరం

● చీపురుపల్లి సబ్‌జైల్ సూపరింటెండెంట్ దుర్గా రమేష్

చీపురుపల్లి: జాతీయ సమైక్యత ఎంతో అవసరమని, అందరూ భావి భారత సోదరుల్లాగా మెలగాలని సబ్‌జైల్ సూపరింటెండెంట్ దుర్గా రమేష్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఆదివారం మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దుర్గా రమేష్ మాట్లాడుతూ, 120 కోట్లు జనాభా ఉన్న భారత దేశం భిన్నత్వంలో ఏకత్వం ఉంటుందన్నారు. కుల, మత, వర్గ బేధం లేకుండా జీవిస్తుంది మన దేశంలో అని, మిగిలిన దేశాల్లో జాతి వివక్ష ఉంటుందని అన్నారు. మంచి భావనతో మెలగాలని, శాంతియుత వాతావరణం ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం యువతతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ, పీఈటీ కోరాడ వేణు, విద్యార్థులు పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేస్తున్న యువత

సక్రమంగా పనిచేస్తే.. మంచి ఫలితాలు

● డీఈవో అరుణకుమారి ● ప్రశాంతంగా సార్వత్రిక పరీక్షలు



పెనుబర్తిలో వయోజనులతో మాట్లాడుతున్న డీఈవో అరుణకుమారి, సోమలింగాపురంలో సార్వత్రిక పరీక్షలు

గుర్ల: సాక్షరభారత్ మండల, గ్రామ కోఆర్డినేటర్లు సక్రమంగా పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని డీఈవో అరుణకుమారి అన్నారు. ఆదివారం పెనుబర్తి, అచ్యుతపురం, గుజ్జంగివలస, గుర్ల, గూడెం గ్రామాల్లో నిర్వహించిన సార్వత్రిక పరీక్షలు నిర్వహించారు. ఈ కేంద్రాలను ఆమె పరిశీలించారు. వయోజనులు, ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పరీక్షలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్, ఎంఈవో భానుప్రకాష్, మండల కో-ఆర్డినేటర్ జమ్ము శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మెరకముడిదాం: మండలంలోని 24 పరీక్ష కేంద్రాల్లో ఆదివారం సాక్షరభారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సార్వత్రిక పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉత్తరావల్లి, గర్భాం, సోమలింగాపురం, బుదరాయివలస గ్రామాల్లో పరీక్షలు నిర్వహణను మండల కోఆర్డినేటర్ సీహెచ్ శివన్నారాయణ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 24 పరీక్ష కేంద్రాల్లో 467మంది అభ్యాసకులు హాజరుకావాల్సి ఉండగా, 465 మంది హాజరైనట్టు తెలిపారు.

నిత్యాన్నదానానికి విరాళం

చీపురుపల్లి: ఆశయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానం పథకానికి పట్టణానికి చెందిన సూర్య రాజ్యలక్ష్మి తన తల్లి ఉమామహేశ్వరి జ్ఞాపకార్థంగా రూ.5 వేలు అందజేశారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, పుట్టెడు ఆకలితో ఉన్న పేదవారికి కడుపునిండా తిండి పెట్టాలనే ఉద్దేశంతో విరాళం ఇచ్చినట్టు తెలిపారు. అనంతరం పేదలకు ఆహార పొట్లాలు అందజేశారు.



సమాచారం

● 24న మట్టి విగ్రహాల పంపిణీ

గరివిడి: రైల్వే బ్రిడ్జి కింద గరివిడి పంచాయతీ కార్యాలయం వద్ద ఈనెల 24న మట్టి వినాయక విగ్రహాలు, పూజా పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్టు సహాయ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు వాకాడ శ్రీనివాసరావు తెలిపారు. దీనికి సంబంధించి పుస్తకాలను ఆదివారం ఆవిష్కరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్, ఎస్ఎంఎస్ ఫెర్రో అల్లాయిన్ డైరెక్టర్ వాకాడ గోపి, సంస్థ ప్రతినిధులు ఉప్పు శ్రీను, బి.సీతారాం, వి.మురళి తదితరులు పాల్గొన్నారు.

● నేడు ఉద్యానవన పంటలపై అవగాహన సదస్సు

చీపురుపల్లి: మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉద్యానవన పంటలపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు ఆ శాఖ ఇన్‌చార్జి అధికారి రాజశేఖర్ తెలిపారు. దీనికి ఎమ్మెల్యే కిమిడి మృణాళిని హాజరవుతారని చెప్పారు.

● రేపు ఉచిత వైద్య శిబిరం

చీపురుపల్లి: పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 22న ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు సంస్థ అధ్యక్షుడు బీవీ గోవిందరాజులు తెలిపారు. ఆదివారం లయన్స్ క్లబ్‌లో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెల్లరేషన్ కార్డు ఉన్నవారు హాజరుకావాలని, దీనిపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని కోరారు. నెల్లిమర్ల మిమ్స్ వైద్యులు హాజరై, గర్భిణులు, చిన్నపిల్లల సమస్యలతోపాటు కీళ్ల నొప్పులు, చర్మ సంబంధిత వ్యాధులకు వైద్యసేవలు అందిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రెడ్డి రమణ, దండు సీతారామరాజు, శంకరరావు, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లిలో సినిమాలు

అనురాగ్	- జయ జానకీ నాయక
అమోగ్	- నేనే రాజు నేనే మంత్రి
వంశీ	- ఆనందో బ్రహ్మ
విష్ణు	- ఫిదా
నటరాజ్	- ప్రతి క్షణం

డీఈఈ మృతదేహానికి నివాళి

లక్కవరపుకోట/వేపాడ: ఎస్‌.కోట ఇరిగేషన్‌ డీఈఈ అప్పలనాయుడు మృతికి నేతలు సంతాపం వ్యక్తం చేశారు. డీఈఈ ఇటీవల అమెరికాలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఆయన మృతదేహాన్ని ఆదివారం విశాఖలోని స్వగృహానికి తీసుకువచ్చారు. ఈ విషయం తె లుసుకున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీ నేతలు విశాఖ వెళ్లి డీఈఈ భౌతికకాయానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట వెళ్లిన వారిలో రాంప్రసాద్‌, వేపాడ, ఎల్‌కోట మండలాలకు చెందిన ఎంపీ పీలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు ఉన్నారు.

ఎన్‌ఐవోఎస్‌ టెస్టుకు 361 మంది హాజరు



పొల్లంకి పరీక్ష రాస్తున్న వయోజనులు

గంట్యాడ: మండలంలో వయోజనులకు ఆదివారం నిర్వహించిన ఎన్‌ఐవోఎస్‌ పరీక్షకు 361 మంది హాజరైనట్లు సాక్షర భారత్‌ మండల కోఆర్డినేటర్‌ వై. ఎర్నినాయుడు అన్నారు. ఈ పరీక్షకు 476 మంది హాజరు కావల్సి ఉండగా, 361 మంది పరీక్ష రాశారన్నారు. 115 మంది గైర్హాజరయ్యారు. లక్కిడాం, పొల్లంకి, గంట్యాడ తదితర కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు.

పుస్తక పఠనం అవసరం



నాగభూషణం చిత్ర పటానికి నివాళులర్పించి దృశ్యం

గంట్యాడ: ప్రతి ఒక్కరికీ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని శ్రీజయంతి రామలక్ష్మణమూర్తి సంస్థ వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ అన్నారు. గ్రంథాలయోద్యమ నేత పాతూరి నాగభూషణం 110 జయింతి కార్యక్రమం ఆదివారం నందాం గ్రామంలోని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞానం పెరగాలంటే చిన్నప్పటి నుంచి పుస్తకాలు చదవడం అలవాటుచేసుకోవాలన్నారు. నాగభూషణం ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువకులు లక్ష్మణరావు , సంతోషికుమారి, రమణ తదితరులు పాల్గొన్నారు.

జాతి సమైక్యతకు పాటుపడాలి

● సెట్విజ్‌ మేనేజరు నాగేశ్వరరావు



ప్రతిజ్ఞ చేయిస్తున్న నాగేశ్వరరావు

గంట్యాడ: జాతి సమైక్యతకు పాటుపడాలని సెట్విజ్‌ మేనేజరు పి. నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం నరవ జ్ఞానగమ్య పాలిటెక్నిక్‌ కళాశాలలో సద్భావన దినోత్స వ కార్యక్రమం ని ర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతి, మతం, వివిధ భాషలతో భిన్నత్వంలో ఏకత్వంతో భారతీయులు జీవిస్తున్నారన్నారు. అలాగే, అందరూ సమష్టి తత్వంతో జాతి సమైక్యతకు కట్టుబడి ఉంటామని అంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. జాతి అభివృద్ధికి పాటుపడతామని అన్నారు. శాంతి స్థాపనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పి.సురేష్‌, సాయిరాం, శాంతిప్రియ, భాస్కర్‌, త్రినాద్‌, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యాలు లేవు... సేవలందించేదెలా?

● అద్దె భవనాల్లో ఆరోగ్య ఉపకేంద్రాలు ● మూడేళ్లుగా నిలిచిన అద్దె బకాయి ● పంచాయతీ భవనాల్లో వైద్య సేవలు



మరుపల్లిలో అద్దె భవనంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రం

గజపతినగరం రూరల్‌: గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో మెరుగైన వైద్య సదుపాయాలు అందించాల్సిన వైద్య సిబ్బందికి మౌలిక సదుపాయాల లేమితో ఇబ్బందికి లోనవుతున్నారు. మరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పది ఆరోగ్య ఉపకేంద్రాలున్నాయి. మండలంలోని 56వేల మంది జనాభాకు ఈ పీహెచ్‌సీ ద్వారా వైద్య సేవలు అందించాల్సి ఉంది. అయితే, వైద్య సిబ్బందికి సొంత భవనాలు లేక, అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి.మరుపల్లి పీహెచ్‌సీ పరిధిలో జిన్నాం, మరుపల్లి, మదుపాడ, పురిటిపెంట, కొనిస, గంగచోళ్లపెంట, లింగాలవలస, ముచ్చర్ల, లోగిశ, గజపతినగరంల్లో సబ్‌ సెంటర్లు ఉన్నాయి. వీటిలో జిన్నాంలో మాత్రమే సొంత భవనం ఉంది. మిగిలిన చోట్ల అద్దె గదుల్లో నిర్వహిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో అద్దె ఇళ్ల లభించక ఆయా గ్రామ పంచాయతీలు, కమ్యూనిటీ భవనాల్లో ఏఎన్‌ఎంలు వి ధులు చేపడుతున్నారు. మరోవైపు ఇళ్ల అద్దెలు కూ డా పెరిగిపోవడంతో సమస్యలు ఎదుర్కొంటున్నామని పలువురు వైద్య సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలా చోట్ల శిథిలావస్థలో ఉన్న భవనాల్లో నిర్వహించాల్సి రావడంతో వర్షాకాలంలో రికార్డులు తడిసి పోతున్నాయని పలువురు సి బ్బంది ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. సబ్‌ సెంటర్‌ ఉన్న గ్రామాల్లో పంచాయతీ స్థలముంటే సొంతభవనం ఏర్పాటుకు ఉన్నతాధికారులు అనుమతు లిచ్చారు. అయితే ఎక్కడా కూడా రెవెన్యూ అధికారులు స్థలాలను సేకరించడంలేదని వైద్య సిబ్బంది వాపోతున్నారు. రెండునుంచి మూడు సెంట్ల స్థలమైనా చాలని పంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు చుట్టూ తిరుగుతున్నా ఫలితం కానరావడంలేదని వైద్య సిబ్బంది అంటున్నారు. ప్రభుత్వం నెలకు సబ్‌ సెంటర్‌ భవనానికి రూ. 250 అద్దె కేటాయిస్తోంది. అది కూడా మూడేళ్లుగా చెల్లించలేదని తమ సొంత సొమ్ము చెల్లించాల్సి వస్తోందని సిబ్బంది ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సొంత భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుని కష్టాల నుంచి గట్టెక్కించాలని అభ్యర్థిస్తున్నారు.

రెండేళ్లుగా నిలిచిన అద్దె బకాయిలు

రెండేళ్లుగా ఆరోగ్య ఉపకేంద్రాలకు చెల్లించాల్సిన బకాయిలు ప్రభుత్వం విడుదల చేయలేదు. తీసుకున్న అద్దె భవనాలకు రూ.వెయ్యి నుంచి రూ. 1500వరకు అద్దెలు చెల్లించాల్సి వస్తోంది. సొంతభవనాలుంటే ఇన్ని ఇబ్బందులు ఉండేవికావు. - వైద్య సిబ్బంది

నివేదికలను అందజేశాం



ఆరోగ్య ఉపకేంద్రాలకు సొంతభవనాలు నిర్మించాలని ఉన్నతాధికారులకు నివేదికలను అందజేశాం. వారి అనుమతులు కోసం ఎదురుచూస్తున్నాం. అద్దె భవనాలు, పంచాయతీల్లో ఉపకేంద్రాలు నిర్వహించడంతో వైద్య సిబ్బంది ఇబ్బందులు పడుతున్నది వాస్తవమే. రెండేళ్లుగా రెవెన్యూ అధికారులు గ్రామాల్లో స్థలాలు చూడాలని కోరుతున్నా ప్రయోజనం లేకపోతోంది. - ఎస్‌. జయశ్రీ, మరుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి

నిరుపయోగంగా యంత్ర పరికరాలు



పోరలిలో తుక్కునాటి పోతున్న ట్రాక్టర్‌, యంత్ర పరికరాలు

దత్తిరాజేరు: పేద రైతులు, ఎస్సీ, ఎస్టీలు ఆధునిక సాగుకు పంపిణీ చేయాల్సిన యంత్ర పరికరాలు మూలకు చేరాయి. మండలంలోని టి. బూర్జివలస, తిమిటేరు, భూపాలపురం, పోరలి, దాసుపేట గ్రామాల్లో రైతులకు, ఎస్సీ గ్రూపు సభ్యులకు అవసరంమేరకు 2009లో 90 శాతం రాయితీపై యంత్ర సాగు పరికరాలైన ట్రాక్టర్‌ సీడ్‌ డ్రిల్‌ రోట్‌ లేటర్‌ను వ్యవసాయశాఖ పోరలి పీఏసీఎస్‌ సంఘానికి అందజేసింది. సొసైటీకే వీటి నిర్వహణ బాధ్యతలు అప్పగించింది. అధికారులు వారి వద్ద నుంచి తీసుకుని సొసైటీ వద్ద ఉం చారు. గత నాలుగు ఏళ్లుగా యంత్ర పరికరాలు ఉపయోగం లేకపోవడం పరికరాలతో పాటు, ట్రాక్టర్‌ మూలకు చేరాయి. దీంతో ఇవి తుక్కునాటి పోతున్నాయని పోరలిసర్పంచ్‌ మిత్తిరెడ్డి ఈశ్వరరావు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు స్పందించి యంత్ర పరికరాలతో పాటు ట్రాక్టర్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

వాడుక లేక నిరుపయోగం

యంత్ర సామగ్రి వాడుకలో లేకపోవడం మూలకు చేరడం మాట వాస్తవమే. ఇటీవల ఏడీఏ అన్నపూర్ణ వీటిని పరిశీలించారు. రిపేరు చేసి వాడుకలోకి తెచ్చేందుకు చర్యలు చేపడతాం. - వ్యవసాయాధికారి గోవిందమ్మ

మెగా వైద్య శిబిరం వాయిదా

మెంటాడ: పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం ఆండ్రలో జరగనున్న మెగా వైద్య శిబిరం వాయిదా వేసినట్లు ఎస్‌ఐ భాస్కరరావు తెలిపారు. వర్షాలతో వాతావరణం అనుకూలించనందున ఈనెల 29కి వైద్య శిబిరం ఏర్పాటుచేస్తామన్నారు.

23 మందికి చంద్రన్న బీమా పత్రాల అందజేత

లక్కవరపుకోట/ వేపాడ : కొత్తవలస, జామి, ఎల్‌.కోట, వేపాడ, ఎస్‌.కోట మండలాలకు చెందిన 23 మందికి ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఆదివారం ఎల్‌.కోటలో.. చంద్రన్న బీమా మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త కె.రాంప్రసాద్‌, ఎంపీపీ కొల్లు వెంకటరమణమూర్తి, సీనియర్‌ నేతలు శ్రీనాదుల పెదబాబు, కోళ్ల శ్రీను, వెలుగు ఏపీఎంలు ఆర్‌.శ్రీనివాసరావు, వెంకటరమణ, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

అవుట్‌ సోర్సింగ్‌ ఉద్యోగుల జీతాల పెంపుపై హర్షం

సాలూరు రూరల్‌: అవుట్‌ సోర్సింగ్‌, కాంట్రాక్ట్‌ ఉద్యోగుల జీతాలను రాష్ట్ర ప్రభుత్వం పెంచడంపై ఏపీటీఎఫ్‌ (257) జిల్లా గౌరవ అధ్యక్షుడు బంకరు జోగినాయుడు, జిల్లా కార్యదర్శి ముక్తేశ్వర పాణిగ్రాహి, పాచిపెంట మండల అధ్యక్షుడు నాయుడు ప్రభాకర్‌ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం వారు విలేఖరులతో మాట్లాడారు. ఈ ఉద్యోగులకు జీతాలను 30 నుంచి 40 శాతం పెంచడం వల్ల వారికి సామాజిక భద్రత కల్పించినట్ట య్యిందన్నారు. వారందరి ఉద్యోగాలను రెగ్యులర్‌ చేయాలని కోరారు.

పీఆర్సీ బకాయిలివ్వాలి

ఉద్యోగులకు పదో వేతన సంఘం సిఫార్స్‌ అమలు చేసిన ప్రభుత్వం ఇంకా బకాయిలున్నాయన్నారు. పీఆర్సీ ఎరియర్స్‌ చెల్లించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వ బకాయి ఉన్న రెండు డీఏలను దసరా కానుకగా ప్రకటించాలని కోరారు. డీఏ ఏరియర్స్‌ ఉండడం సరికాదన్నారు. ఎప్పటి డీఏను అప్పుడే చెల్లించాలని కోరారు.



మాట్లాడుతున్న ఏపీటీఎఫ్‌ నేతలు

జరజాపుపేటలో ఘనంగా 'పాటూరి' జయంతి

నెల్లిమర్ల: జరజాపుపేట గ్రామీణ గ్రంథాలయంలో గ్రంథాలయ పితామహుడు పాటూరి నాగభూషణరావు 110 వ జయంతిని ఆదివారం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంఘం ఉపాధ్యక్షుడు కడలి ప్రకాశరావు సారధ్యంలో జరిగిన కార్యక్రమంలో నాగభూషణరావు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రంథాలయాల స్థాపనలో పాతూరి విశేష కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలోతాలాడ సన్నిబాబు, సుంకర వాసుదేవరావు, కనకల సత్యనారాయణ, కిల్లంపల్లి రామారావు, గ్రంథాలయ నిర్వాహకురాలు జీనపాటి నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కుప్ప కూలిన భారీ వృక్షం

నెల్లిమర్ల: విజయనగరం - పాలకొండ ప్రధాన రహదారిలోని స్థానిక వేణుగోపాలపురం కాలనీ వద్ద భారీ వృక్షం ఆదివారం ఉదయం కూలిపోయింది. ఈ చెట్టు రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర విఘాతం కలిగింది. సుమారు గంటకుపైగా ట్రాఫిక్ నిలిచిపోయింది. స్థానికులు చెట్టు కొమ్మలను నరికివేయడంతో వాహనాల రాకపోకలకు వీలు కలిగింది.

మధుపాడ రోడ్డు బాగుచేయరూ!



బురదలో అష్టకష్టాలు పడుతున్న వాహనచోదకుడు

నెల్లిమర్ల: మండలంలోని మధుపాడ-జోగిరాజుపేట రోడ్డులో కల్వర్టు వద్ద అప్రోచ్ సరిగ్గా నిర్మించకపోవడంతో వాహన చోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కల్వర్టు నిర్మించి దానికి రెండు వైపులా గ్రావెల్‌తో కాకుండా, కేవలం మట్టిని వేసి వదిలేయడంతో ఆ ప్రాంతం బురదమయంగా మారింది. పాదచారులు, వాహనచోదకులు ఈ ప్రాంతాన్ని దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. కొంత మంది వాహనచోదకులు ఆ బురదలో జారి పడినట్లు స్థానికులు చెబుతున్నారు. తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ఆ రోడ్డు సమస్యను పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సగంలో వదిలేసిన సదరు కాంట్రాక్టరుపై కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

'జగన్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు'


నెల్లిమర్ల: నంద్యాల ఉప ఎన్నికలో వైఎస్ జగన్‌కు ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల శిక్షణ విభాగం డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. నెల్లిమర్లలో ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. వైసీపీ నేతల వద్ద రూ.40 లక్షలు దొరికాయని, దీనికి జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నంద్యాలలో తప్పుడు ఆరోపణలు, విమర్శలతో ప్రజలను జగన్ మభ్యపెడుతున్నారన్నారు. సొంత పత్రిక, ఛానల్‌ను అడ్డం పెట్టుకుని ప్రజలను తప్పు దారిపట్టిస్తున్నారని ఆరోపించారు. లక్షల కోట్ల స్కామ్‌ల్లో చిక్కుకున్న వ్యక్తి జగన్ అని, అలాంటి వ్యక్తికి చంద్రబాబును విమర్శించే అర్హత లేదన్నారు.

ఏఎంసీ చైర్మన్‌గా 28న కర్రోతు ప్రమాణం



భోగాపురం: పూసపాటిరేగ ఏఎంసీ చైర్మన్‌గా ఈనెల 28న స్థానిక జాతీయ రహదారి సమీపంలోని మార్కెట్‌యార్డులో కర్రోతుసత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. పార్టీకి చేసిన సేవలను గుర్తించి ముఖ్యమంత్రి ఈ పదవిని అప్పగించారు. ప్రమాణ స్వీకారానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో భారీ ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు.

సాక్షర భారత్ పరీక్షకు 307 మంది హాజరు



పరీక్ష రాస్తున్న వయోజనులు

భోగాపురం: మండలంలో 14 సాక్షరభారత్ కేంద్రాల్లో ఆదివారం ప్రాథమిక అక్షరాస్యతా పరీక్ష నిర్వహించారు. 307 మంది వయోజనులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. ఈపరీక్షల నిర్వహణకు సంబంధించి సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ బట్టా వెంకటరమణ ఏర్పాట్లు చేసి పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాక్షరభారత్ గ్రామకోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ఇరుకు గదులు... తీవ్ర ఇబ్బందులు

● ఇదీ కొండవెలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తీరు ● అవస్థలు పడుతున్న ఉద్యోగులు

నెల్లిమర్ల: నెల్లిమర్ల మండల పరిధిలోని కొండవెలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వసతి సమస్య పట్టి పీడిస్తోంది. ప్రస్తుతం ఓ అద్దె ఇంట నడుస్తోంది. ఆ ఇల్లు చిన్నది కావడం, ఇరుకు గదులతో ఆసుపత్రికి వచ్చే రోగులకు, ఆసుపత్రి సిబ్బందికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. 2013లో మంజూరైన ఈ ఆరోగ్య కేంద్రానికి సరైన వసతిని సమకూర్చడంలో ఉన్నతాధికారులు విఫలమయ్యారు. ఈ ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులతో పాటు ముగ్గురు స్టాఫ్ నర్సులు, ఒక ఫార్మాసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్‌తో పాటు క్షేత్ర స్థాయి సిబ్బంది మరో 25 మంది ఉన్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులను ఉంచేందుకు కూడా సిబ్బందికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. డయేరియా తదితర వ్యాధులతో బాధపడే రోగులు వస్తే వారిని పడుకోబెట్టి సెలైన్ బాటిల్స్ ఎక్కించేందుకు కూడా ఆ ఆరోగ్య కేంద్రంలో చోటు లేదంటే విచిత్రమే మరి. గతంలో గ్రామంలో డయేరియా వ్యాధి సోకినప్పుడు రోగులను పంచాయతీ కార్యాలయంలో ఉంచి సేవలందించిన సందర్భాలున్నాయి. ప్రస్తుతం ఆసుపత్రి నిర్వహణ జరుగుతున్న అద్దె భవనంలో ఒక వరండా, మరో గది మాత్రమే ఉన్నాయి ఈ వరండాను వైద్యుడు నాగరాజు రోగులను పరీక్షించేందుకు వాడుతున్నారు. ఉన్న ఒక్క గానొక్క గదిలో ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్సు, ఫార్మాసిస్టు వినియోగిస్తున్నారు. మందులను ఉంచుకునేందుకు కూడా ఇక్కడ వసతి లేదు. ఇందుకోసం మరో గదిని సిబ్బంది సొంత సొమ్ముతో అద్దెకు తీసుకున్నారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నడుస్తోంది ఈ భవనంలోనే...

కొనసా....గుతున్న కొత్త భవనం

ఆరోగ్య కేంద్రానికి వసతి సమస్య తీర్చేందుకు ప్రభుత్వం కొత్త భవనాన్ని మంజూరు చేసినా నిర్మాణ పనులు ఎక్కడికక్కడే చతికిలపడ్డాయి. గ్రామ ముఖద్వారం వద్ద ప్రభుత్వం ఆసుపత్రి భవనాన్ని నిర్మించేందుకు పనులు ప్రారంభించి ఏడాదిన్నర కావస్తున్నా ఇంతవరకు పిల్లర్ల స్థాయిలోనే ఉంది. బిల్లులు మంజూరు కాలేదన్న నెపంతో గుత్తేదారు పనులు నిలిపివేశారని సమాచారం. ఆరు నెలల్లోనే భవనాన్ని వినియోగంలోనికి తెస్తామన్న అధికారుల హామీలు గాలిలో కలిసిపోయాయి. భవన నిర్మాణానికి రూ.65 లక్షలు మంజూరయినట్లు అప్పట్లో అధికారులు ప్రకటించారు. అయితే ఈ నిధుల విడుదలలో జరుగుతున్న జాప్యంతో నిర్మాణం కొనసాగుతూనే ఉంది. అధికారులు స్పందించి కొత్త భవనం పూర్తి చేసి వినియోగంలోనికి తెస్తే మెరుగైన సేవలు అందుతాయని ఈ ప్రాంత వాసులు అభిప్రాయపడుతున్నారు.

అద్దె భవనం... వసతులు మృగ్యం

డెంకాడ: పెదతాడివాడ బీసీ బాలుర వసతిగృహానికి పక్కాభవనం ఏర్పాటు కలగానే మిగిలిపోతోంది. సుమారు రెండు దశాబ్దాల నుంచి ఈ వసతి గృహాన్ని అద్దె భవనంలోనే నిర్వహిస్తున్నారు. పూర్తిస్థాయిలో సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ ప్రస్తుతం 89 మంది చదువుతున్నారు. అయితే అందుకు అవసరమైన గదులు లేకపోవడంతో విద్యార్థులు వరండాలో నిద్రిస్తున్నారు. ఉన్న గదులు కూడా శిథిలావస్థకు చేరుకుని కారుతుండటంతో వర్షాకాలంలో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. సరిపడా మరుగుదొడ్లు లేకపోవడంతో ఆరుబయట మల విసర్జన తప్పడం లేదు. తాగడానికి , స్నానాలకు ఒకే బోరు ఉంది. దీంతో ఇబ్బందులు తప్పడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. గతంలో పక్కా భవనాలు మంజూరు చేస్తామని పాలకులు హామీలు ఇచ్చినా నేటికీ అది నేరవేరలేదని వసతి గృహం అధికారి వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి పక్కా భవనం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



అధ్వానంగా మరుగుదొడ్లు




అద్దె భవనంలో బాలుర వసతిగృహం

ప్రారంభానికి సిద్ధమైన స్త్రీ శక్తి భవనం

భోగాపురం: స్థానిక వెలుగు కార్యాలయం సమీపంలో స్త్రీశక్తి భవనం నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఇక్కడ వెలుగు కార్యాలయానికి నిరంతరం అనేక మంది మహిళలు వివిధ పనులకు సంబంధించి వచ్చిపోతుంటారు. నిరంతరం ఏవో సమావేశాలు జరుగుతూనే ఉంటాయి. ఇక్కడ గతంలో అరకొర వసతులు ఉండటంతో మహిళలు ఇబ్బంది పడేవారు. ఇటీవల ప్రభుత్వం మండలానికి స్త్రీశక్తి భవనం మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేసింది. దీనిని ఎప్పుడు ప్రారంభిస్తారోనని మహిళలు ఎదురు చూస్తున్నారు.







దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అమరుస్తున్న దృశ్యం

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

కొత్తవలస రూరల్: మంగళపాలెంలోని శ్రీగురుదేవా చారిటబుల్ ట్రస్టులో ఆదివారం దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, ఉపకరణాలను పంపిణీ చేశారు. కన్స్యూమర్ ఫోరం ప్రెసిడెంట్ పి.మోహన్ రావు 10మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, చెవిటి మిషన్లు, అంధులకు పింఛన్లు, 50మంది వృద్ధులకు బియ్యం అందజేశారు. కార్యక్రమంలో చైర్మన్ జగదీష్‌బాబు, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



చంద్రన్నబీమా పత్రాలందజేస్తున్న ఎమ్మెల్యే

23 మందికి చంద్రన్న బీమా పత్రాల అందజేత

లక్కవరపుకోట/ వేపాడ : కొత్తవలస, జామి, ఎల్.కోట, వేపాడ, ఎస్.కోట మండలాలకు చెందిన 23 మందికి ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఆదివారం ఎల్.కోటలో.. చంద్రన్న బీమా మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త కె.రాంప్రసాద్, ఎంపీపీ కొల్లు వెంకటరమణమూర్తి, సీనియర్ నేతలు శ్రీనాధుల పెదబాబు, కోళ్ల శ్రీను, వెలుగు ఏపీఎంలు ఆర్.శ్రీనివాసరావు, వెంకటరమణ, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.


డీఈఈ మృతదేహానికి నివాళి

లక్కవరపుకోట/వేపాడ : ఎస్.కోట ఇరిగేషన్ డీఈఈ అప్పలనాయుడు మృతికి నేతలు సంతాపం వ్యక్తం చేశారు. డీఈఈ ఇటీవల అమెరికాలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఆయన మృతదేహాన్ని ఆదివారం విశాఖలోని స్వగృహానికి తీసుకువచ్చారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీ నేతలు విశాఖ వెళ్లి డీఈఈ భౌతికకాయానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట వెళ్లిన వారిలో రాంప్రసాద్, వేపాడ, ఎల్.కోట మండలాలకు చెందిన ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు ఉన్నారు.

ఘనంగా ఇంద్ర పూజలు

లక్కవరపుకోట : ఎల్.కోటకు చెందిన మహిళలు ఆదివారం దేవేంద్రుడికి పెద్ద ఎత్తున పూజలు చేశారు. వర్షాలు కురవాలని ప్రార్థించారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు మోటూరు గోవిందరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గేదె మృతి



గేదె మృతదేహం

కొత్తవలస రూరల్ : కొత్తసుంకరపాలెం వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని గేదె మృతిచెందింది. ఈ గేదె అదే గ్రామానికి చెందిన కర్రి అప్పారావుది.

అంబేడ్కర్ అపర మేధావి

వల్లంపూడి (వేపాడ) : బడుగు, బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ అపర మేధావని దళిత మహాసభ మండల నేత కొమనాపల్లి రాము అన్నారు. ఆదివారం ఆయన వల్లంపూడిలో విలేఖరులతో మాట్లాడారు. దళితుల సంక్షేమ ఆవశ్యకతను గుర్తించిన అంబేడ్కర్.. రాజ్యాంగంలో హక్కులు కల్పించడమే కాకుండా రిజర్వేషన్లు సమకూర్చారన్నారు. ఆ మేధావి కల్పించిన హక్కులను నేడు కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు కాలరాయడం దారుణమన్నారు. ఈ నేతలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీల మనోభావాలను దెబ్బతీసేవిధంగా మాట్లాడిన రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేసి, అరెస్టు చేయాలని కోరారు. కార్యక్రమంలో దళిత నాయకులు పాల్గొన్నారు.

హడావిడిగా ప్రహరీ శంకుస్థాపన సరికాదు



మాట్లాడుతున్న గిరిజన నేతలు

కొత్తవలస రూరల్ : అప్పన్నదొరపాలెం వద్ద గిరిజన విశ్వవిద్యా లయ ప్రహరీకి ప్రభుత్వ పెద్దలు హడావిడిగా శంకుస్థాపన చేయడం సరికాదని వర్సిటీ రైతులు, గిరిజన సమాఖ్య నాయకులు ఉగ్గిన నరసింగరావు, గిరిబాబు అన్నారు. ఆదివారం వారు విలేఖరులతో మాట్లాడారు.

ప్రభుత్వం తమకు నెరవేరుస్తామన్న హామీల గూర్చి అడగడం నేరమా అని ప్రశ్నించారు. భూమికి భూమి, 3 సెంట్ల ఇళ్ల స్థలం ఇస్తామన్న ప్రజాప్రతినిధులు, అధికారులు ఎందుకు ఆలస్యం చేస్తున్నారో చెప్పాలని నిలదీశారు. ఇప్పటికైనా గిరిజనులకు పూర్తి న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు.

ఎందుకీ తాత్సారం?

● మంజూరైందంటున్న అధికారులు
పనులు మొదలు పెట్టరేం
● అండర్‌బ్రిడ్జి విషయంలో
రైల్వే శాఖ తీరుపై స్థానికుల ఆగ్రహం

(కొత్తవలస)

కొత్తవలస జంక్షన్‌లోని రైల్వేగేట్‌పై అండర్‌బ్రిడ్జి విషయంలో రైల్వే శాఖ ఎందుకు తాత్సారం చేస్తోందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ బ్రిడ్జికి సంబంధించి నిధులు మంజూరయ్యాయని, 15 రోజుల్లో టెండర్ల ప్రక్రియ పూర్తవుతుందని..ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారికి స్వయంగా రైల్వే శాఖ అధికారులు తెలిపారు. దీంతో తమ కష్టాలు కొంతవరకు తీరుతాయని ఇదే స్థానికులు భావించారు. కానీ నెలలు గడుస్తున్నా కనీసం ఒక్క అంగుళం పని కూడా ముందుకు సాగలేదు. దీంతో రైల్వే శాఖ ప్రకటనపై స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆ శాఖ ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తోందని అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉంటే అండర్‌బ్రిడ్జి నిర్మాణ ఆవశ్యకతను సీపీఎం తప్ప మిగిలిన పార్టీలు పెద్దగా పట్టించుకోలేదనే విమర్శలు వస్తున్నాయి. బీజేపీ నేతలు ఎంపీపై ఎటువంటి ఒత్తిడి తీసుకురావడం లేదని స్థానికులు అంటున్నారు. తాము ఆందోళన చేస్తున్నప్పుడల్లా కుంటిసాకులు చెప్పి తప్పించుకుంటున్నారని సీపీఎం డివిజన్ కార్యదర్శి డేగల అప్పలరాజు అన్నారు. ఈసారి పనులు మొదలుపెట్టే వరకు ఆందోళన చేస్తామన్నారు.



కొత్తవలస జంక్షన్‌లోని రైల్వేగేట్





గిరిజనులకు వైద్య సేవలందిస్తున్న సిబ్బంది, మట్టిపాత్రల్లో నిల్వ ఉన్న నీటిని పారబోస్తున్న వైద్య సిబ్బంది

గిరిశిఖర గ్రామాల్లో వైద్య సేవలు

శృంగరపుకోట రూరల్ : గిరి శిఖర ప్రాంతాల్లో కొట్టాం పీహెచ్‌సీ ఇన్‌చార్జి వైద్యాధికారి జగదీష్ ఆధ్వర్యంలో సిబ్బంది పర్యటించారు. దారపర్తి, బొడ్డవర, ఎస్.కోట పంచాయతీల పరిధిలోని కొండలపై గల గ్రామాలకు వెళ్లి ఇంటింటి సర్వే చేశారు. జ్వరాలతో బాధపడుతున్నవారికి మందులను అందజేశారు. కొంతమంది మలేరియాతో బాధపడుతుండడంతో వారికి కోర్సు అందించారు. సీహెచ్‌వో వేణుగోపాల్ ఆధ్వర్యంలో దోమల మందు పిచికారీ చేయించారు. కాచి, చల్లార్చిన తాగాలని, కుండ నీటిలో ఒక క్లోరిన్ మాత్ర వేసుకోవాలని సూచించారు. నీటి వనరులను క్లోరినేషన్ చేయించారు.



వాడుక నీటిలో క్లోరిన్ మాత్ర వేస్తున్న సిబ్బంది

ప్రశాంతంగా సాక్షరభారత్ పరీక్షలు

జామి: జామి మండలంలో ఆదివారం నిర్వహించిన సాక్షరభారత్ సార్వత్రిక పరీక్షలను 168 మంది వయోజనులు రాశారు. 18 పంచాయతీలలో ఈ పరీక్షలు జరిగాయి. తానవరంలో ఈ పరీక్షలను ఎస్ఆర్‌సీ కో ఆర్డినేటర్ పావని, వయోజన విద్యా శాఖ డీడీ కృష్ణమోహన్ పరిశీలించారు. కార్యక్రమంలో సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ వై.సూర్యనారాయణ పాల్గొన్నారు.

వేపాడ : వేపాడ మండలంలోని 28 కేంద్రాల్లో ఆదివారం సాక్షరభారత్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. 150 అభ్యాసకులు పరీక్షలు రాసినట్లు ఎంసీవో రాంబాబు తెలిపారు. ఈ పరీక్షలకు గతంలో పరీక్షలకు హాజరు కాని వారు, సీ గ్రేడ్ వచ్చినవారు పాల్గొన్నట్టు చెప్పారు.

‘ముఠా కార్మికుల డిమాండ్లలో అర్థం లేదు’

కొత్తవలస: ముఠా కార్మికులు చేస్తున్న డిమాండ్లకు అర్థం లేకుండా పోయిందని కొత్తవలస వర్తక సంఘం అధ్యక్షుడు ముర్యాకి సన్యాసిరావు(తాత), ప్రధాన కార్యదర్శి ద్వారపూడి అర్జునరావు అన్నారు. ఆదివారం వారు విలేఖరులతో మాట్లాడారు. కొన్నేళ్ల కిందటే 40 శాతం పీసు రేట్లు పెంచామని, మళ్లీ రేట్లు పెంచాలంటూ సమ్మె చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రస్తుతం క్వింటాల్‌కు రూ.6.25 చొప్పున చెల్లిస్తున్నామని, అన్‌లోడింగ్ సమయంలో లారీడ్రైవర్ల వద్ద టన్నుకు రూ.400 తీసుకుంటున్నారన్నారు. 2016 నుంచి చెల్లించాలన్న డిమాండ్ అర్థరహితమని విమర్శించారు. ఒకపక్క సమ్మెలో ఉన్నామని చెబుతూనే ఎవరైనా ఎక్కువ రేట్లు ఇస్తే అన్ లోడింగ్ చేయడానికి వెళ్తున్నారన్నారు. తమ పనులు తాము చేసుకుంటున్నా అడ్డగించేందుకు ప్రయత్నించడం ఎంతవరకు సబబు అన్నారు. ఇప్పటికైనా సామరస్య పూర్వక చర్చలకు వస్తే వర్తక సంఘం సిద్ధమని, లేకుంటే నష్టపోయేది ముఠా కార్మికులే అన్నారు.



పనులు తామే చేసుకుంటున్న వ్యాపారులు

నేడు, రేపు కోస్టల్‌లో సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ

కొత్తవలస : నరపాం కోస్టల్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 21, 22 తేదీల్లో బీటెక్ ద్వితీయ, తృతీయ సంవత్సరాలు చదువుతున్న విద్యార్థులకు ఏపీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాఫ్ట్ స్కిల్స్‌పై రెండు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ వీ ఆర్కే నరసింహరాజు తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

1 నుంచి స్వచ్ఛ విద్యాలయ ఉత్సవాలు

కొత్తవలస: స్వచ్ఛ విద్యాలయ ఉత్సవాలను సెప్టెంబరు 1 నుంచి 15 వరకు నిర్వహిస్తున్నట్టు ఎంఈవో జి.శ్రీదేవి తెలిపారు. 1న ఎంపీపీ, జడ్పీటీసీ, స్కూల్ కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 4న ప్రతి పాఠశాలలో ఆ పాఠశాలకు చెందిన కమిటీ చైర్మన్, ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లతో అవగాహన ర్యాలీలను చేపడతామని చెప్పారు. 5 నుంచి 15 వరకు రోజుకో కార్యక్రమాన్ని నిర్వహించి విద్యాలయాలను ఎలా స్వచ్ఛంగా ఉంచాలో అవగాహన కల్పిస్తామని తెలిపారు.

నేడు వీరభద్రస్వామి ఆలయంలో వరుణయాగం

లక్కవరపుకోట : ఎల్.కోటలోని వీరభద్రస్వామి ఆలయంలో వేద పండితుడు అక్కాజోశ్యుల శ్రీహరిశర్మ ఆధ్వర్యంలో సోమవారం వరుణయాగం చేపడుతున్నట్టు ఆర్య వైశ్య సంఘ నేతలు శ్రీనాధుల పెదబాబు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సినిమాలు

శృంగవరపుకోట

శ్రీశ్రీనివాస------నేనేరాజు..నేనే మంత్రి
శ్రీవెంకటేశ్వర -----జయజానకినాయక

కొత్తవలస

శ్రీజయ--------నేనే రాజు..నేనే మంత్రి
శ్రీరాజా---------------------------లై
శ్రీలక్ష్మీనరసింహ---జయజానకినాయక

జామి

జ్యోతి-----------------ఆనందోబ్రహ్మ

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

చెముడు (సాలూరు రూరల్): మక్కువ మండలం చెముడు గ్రామానికి వెళ్లే రహదారిలో విద్యుత్ స్తంభం ఒరిగిపోయింది. పొలంలో ఉన్న ఈస్తంభం కూలితే,, రోడ్డుపై వెళ్లే వారికి ప్రమాదం సంభవించవచ్చు. దీనిని సంబంధిత అధికారులు సరిచేయాలని పలువురు కోరుతున్నారు.



చెముడు వద్ద ఒరిగి ఉన్న స్తంభం

ప్రీ స్కూల్స్ అభివృద్ధికి సహకరించండి

● మున్సిపల్ చైర్‌పర్సన్ విజయకుమారి



ప్రీస్కూల్‌కు దాతలిచ్చిన ఎల్‌ఈడీ టీవీలను అందిస్తున్న చైర్‌పర్సన్

సాలూరు: ప్రీ స్కూల్స్‌లో పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు దాతలు సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి కోరారు. ఆదివారం పట్టణంలోని 11వవార్డులోని ప్రీ స్కూల్‌కు పెదకోమటి పే ట మాతృమండలి, ఎం. ప్రభాకరరావులు వేర్వేరుగా రెండు ఎల్‌ఈడీ టీవీలను చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీస్కూల్ చిన్నారులు అత్యాధునిక పరిజ్ఞానంతో విద్యనేర్చుకునేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, పౌష్టికాహారం అందించడంతో పాటు ఆంగ్లమాధ్యమంలో చిన్నారులకు విద్యనందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కార్పొరేట్ స్థాయిలో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యను అందిస్తున్న ఈ స్కూల్స్‌లో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో కమిషనర్ ఎంఎం నా యుడు, 28వవార్డు కౌన్సిలర్ వి. శోభారాణి, హెచ్‌ఎం విశాలాక్షి, తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఎమ్మార్సీ భవనం



కూలేస్థితిలో పాచిపెంటలో భవనం

పాచిపెంట: స్థానిక మండల రీసోర్స్ భవనం శిథిలావస్థకుచేరుకుంది. వర్షం పడితే జలమయమవుతోంది. శ్లాబ్ పెచ్చులూడిపడుతున్నాయి. గచ్చులు పూర్తిగా పాడయ్యాయి. ఈస్థితిలో ఉన్నా సిబ్బంది ఆ భవనంలోనే విధులు నిర్వర్తించక తప్పడం లేదు. ఏ క్షణాన ఏమి జరుగుతుందని వారు భయాందోళన చెందుతున్నారు. వర్షాలకు రికార్డులు, కంప్యూటర్‌లు పాడైపోతున్నాయి. నీరులోనికి వెళ్లకుండా కవర్లు కంప్యూటర్‌లకు కప్పాల్సివస్తోందని సిబ్బంది వాపోతున్నారు. భవనం చుట్టూ పరిసరాలు తుప్పలతో నిండిపోవడం విషసర్పాలు లోనికి ప్రవేసిస్తునాయనని వారు భయపడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఈ భవనం మరమ్మతులు చేపట్టాలని మండల రీసోర్స్‌పర్సన్, సిబ్బంది కోరుతున్నారు.

ముఠా కార్మికుల డిమాండ్లు అర్థరహితం

కొత్తవలస: ముఠా కార్మికులు చేస్తున్న డిమాండ్లకు అర్థం లేకుండా పోయిందని కొత్తవలస వర్తక సంఘం అ ధ్యక్షుడు ముర్యాారి సన్యాసిరావు(తాత), ప్రధాన కార్యదర్శి ద్వారపూడి అర్జునరావు అన్నారు. ఆదివారం వారు వి లేఖరులతో మాట్లాడారు. కొన్నేళ్ల కిందటే 40 శాతం పీసు రేట్లు పెంచామని, మళ్లీ రేట్లు పెంచాలంటూ సమ్మె చే యడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రస్తుతం క్విం టాల్‌కు రూ.6.25 చొప్పున చెల్లిస్తున్నామని, అన్‌లోడింగ్ సమయంలో లారీడ్రైవర్ల వద్ద టన్నుకు రూ.400 తీసు కుంటున్నారన్నారు. 2016 నుంచి చెల్లించాలన్న డిమాండ్ అర్థరహితమని విమర్శించారు. ఒకపక్క సమ్మెలో ఉన్నా మని చెబుతూనే ఎవరైనా ఎక్కువ రేట్లు ఇస్తే అన్ లో డింగ్ చేయడానికి వెళ్తున్నారన్నారు. తమ పనులు తాము చేసుకుంటున్నా అడ్డగించేందుకు ప్రయత్నించడం ఎంత వరకు సబబు అన్నారు.

మామిడిపల్లిలో పారిశుధ్య లోపం



ప్రాథమిక పాఠశాల ప్రహరీ పక్కన, ప్రధాన రహదారిపై చెత్త చెదారాలు

సాలూరు రూరల్: మామిడిపల్లిలో పారిశుధ్య లోపంతో తాండవిస్తోంది. గ్రామంలో ప్రధాన రహదారిలో ఉన్న ప్రాథమిక పాఠశాల సమీపాన చెత్తచెదారాలు పేరుకోవడంతో ఈ రోడ్డు మీదుగా వె ళ్లాలంటే పాదచారులు ముక్కు మూసుకోవాల్సివస్తోంది. ఈరహదారిలో పరిస్థితి మార్పునకు పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో పాలక వర్గం ఎంత కృషి చేసినా ఫలితం లేకుండా పోతున్నది. ఈ మార్గంలో చెత్తాచెదారాలను వేయడం మానుకోలేదు. అంతేకాకుండా రోడ్డుపైనే బహిరంగ మలవిసర్జన చేస్తున్నారు. గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి కొంత వరకు నియంత్రణ జరిగింది.

అయితే ప్రస్తుతం ఈ ప్రాంతంలో పరి శుభ్రతపై పట్టించుకోకపోవడంతో పరిస్థితి దిగజా రిం దని పలువురు వ్యాఖ్యనిస్తున్నారు. ప్రాథమిక పాఠశాల సమీపంలో ఉన్న కుటుంబీకులు ప్రస్తుతం ఉన్న పరిస్థితి ఎప్పటికి మారుతుందా అని ఎదురుచూస్తున్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేస్తున్నా మార్పు కానరాకపోవడం విశేషం. గ్రామంలో ప్రధాన రహదారిపై బహిరంగ మలవిసర్జన నిరోధానికి పంచాయతీ కార్యదర్శి శ్రద్ధ చూపాలని పలువురు కోరుతున్నారు.

మట్టి విగ్రహాలపై జనసేన ప్రచారం



కాలుష్య నియంత్రణ మండల కళాజాత, ఎమ్మెల్సీకి మట్టి విగ్రహాన్ని అందిస్తున్న జనసేన సభ్యులు

సాలూరు: వినాయక చవితి ఉత్సవాలకు మట్టి వినాయకులనే వినియోగించాలని కోరుతూ పట్టణ జనసేన సేవాదళ్ సభ్యులు ఆదివారం ప్రచారం చేశారు. ప్లాస్లర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వద్దని ఉత్సవ నిర్వాహులకు అవగాహన కల్పించారు. మట్టి గణపతి విగ్రహాలను ఎమ్మెల్సీ సంధ్యారాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి, టీడీపీ ఇన్‌చార్జి ఆర్‌పి భంజ్‌దేవ్, పట్టణంలోని పలువురు నేతలు, సీఐ జి. సంజీవరావుకు మట్టి వినాయక విగ్రహాలను అందించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో పర్యావరణానికి కలిగే చేటును ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో శివ, శ్రావణ్, మనోహర్, సంతోష్, వి. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అవగాహనకు కళాజాత బృందం

మట్టి వినాయక విగ్రహాలను వినియోగం, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వలన కలిగే అనర్థాలపై ప్రజలకు కళాజాత బృందం అవగాహన కల్పిస్తోంది. ఆదివారం పట్టణంలోని తహసీల్దార్ ఆఫీసు ఆవరణలో ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో కళాజాత బృందం సభ్యులు అవగాహన కల్పించారు. ప్లాస్లర్ పారిస్ విగ్రహాలతో నష్టాన్ని శ్రీనివాసరాజు, ఉపేంద్ర, పద్మావతి వివరించారు.

సాక్షర భారత్ పరీక్షకు 899 మంది హాజరు

సాలూరు రూరల్: మండలంలో ఆదివారం నిర్వహించిన సాక్షర భారత్ పరీక్షలకు 899 మంది అభ్యాసకులు హాజరయ్యారు. ఆదివారం ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ పరీక్షలను నిర్వహించారు. మండలంలో వివిధ పంచాయతీల్లో 26 కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షకు 1209 మంది పరీక్ష రాయాల్సి ఉండగా, 899 మంది హాజరయ్యారు. పరీక్షలను ఎంసీవో సువ్వాడ భరత్ శ్రీనివాస్ కుమార్ పర్యవేక్షించారు.



జీగిరాంలో పరీక్షను పర్యవేక్షిస్తున్న ఎంసీవో భరత్ శ్రీనివాస్ కుమార్

అంబేడ్కర్ అపర మేథావి

వల్లంపూడి (వేపాడ) : బడుగు, బలహీన వర్గాల ప్రజల ఆశా జ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ అపర మేథావని దళిత మహా సభ మండల నేత కొమనాపల్లి రాము అన్నారు. ఆదివారం ఆయన వల్లంపూడిలో విలేఖరులతో మాట్లాడారు. దళితుల సంక్షేమ ఆవశ్యకతను గుర్తించిన అంబేడ్కర్.. రాజ్యాంగంలో హక్కులు కల్పించడమే కాకుండా రిజర్వేషన్లు సమకూర్చారన్నారు. ఆ మేథావి కల్పించిన హక్కులను నేడు కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు కాలరాయడం దారుణమన్నారు. ఈ నేతలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీల మ నోభావాలను దెబ్బతీసేవిధంగా మాట్లాడిన రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేసి, అరెస్టు చేయాలని కోరారు. కార్యక్రమంలో దళిత నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఇంద్ర పూజలు

లక్కవరపుకోట : ఎల్.కోటకు చెందిన మహిళలు ఆదివారం దే వేంద్రుడికి పెద్ద ఎత్తున పూజలు చేశారు. వర్షాలు కురవాలని ప్రార్థించారు. వార్డు సభ్యుడు మోటూరు గోవిందరావు, గ్రామస్థులున్నారు.

గ్యాస్ సమాచారం

శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈనెల 14న గ్యాస్‌బుక్ చేసుకున్న సాలూరు పట్టణం, పాంచాలి, మోసూరు, గురివినాయుడుపేట, మాతుమూరు వినియోగదారులకు నేడు గ్యాస్ సరఫరా చేస్తారు.

సినిమాలు

సాలూరు

లక్ష్మి..	గౌతమ్‌నంద
శ్రీలక్ష్మి..	లై
శ్రీరామ ..	జయ జానకి నాయక
వెంకటేశ్వర..	వాసుకి
సూర్యమహల్ ...	నిన్నుకోరి

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలిసినవారు సంప్రదించవలిసిన ఫోన్ నెంబర్లు
99854 11514,
Salur 7386895676
Bobbili 9963393229
Parvatipuram 9985403035
365 రోజులు 24 గంటలూ మా సిబ్బంది మీకు అందుబాటులో...

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనలు కొరకు సంప్రదించవలిసిన ఫోన్ నెంబర్లు
99854 11066, 08942- 281994
Srinivas (A.O) 99854 11643
Simhachalam (Bobbili) 99854 89266
365 రోజులు 24 గంటలూ మా సిబ్బంది మీకు అందుబాటులో...

ఆంధ్రజ్యోతి
3
సోమవారం 21 ఆగస్టు 2017
విజయనగరం

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

కలెక్టరేట్: పాతూరి నాగభూషణం జయంతి సందర్భంగా ఆదివారం ఏపీ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో సత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పాతూరి జీవితం, ఉద్యమ స్ఫూర్తి అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పెద్ద ఎత్తున విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్‌సీసీ విభాగం ప్రతినిధి సత్యవేణి, గ్రంథాలయ సంఘ ప్రతినిధి ఆబ్దుల్ రవూఫ్‌లు పోటీలను పర్యవేక్షించారు.



పోటీల్లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు



బాడీబిల్డింగ్ పోటీ విజేతలకు ప్రిన్సిపాల్, అసోసియేషన్ ప్రతినిధులు

క్రీడలతో శారీరక దారుఢ్యం

● పీటీసీ ప్రిన్సిపాల్ రాజశిఖామణి

విజయనగరం క్రైం: క్రీడలతో మానసిక, శారీరక దారుఢ్యం పెరుగుతుందని విజయనగరం పోలీసు శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ కె.రాజశిఖామణి అన్నారు. బాడీ ఫిట్‌నెస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బాడీబిల్డింగ్ పోటీల్లో జిల్లావాసులు మంచి ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. వీరు అథ్లెటిక్స్, షార్ట్‌పుట్ తదితర క్రీడలపైనా దృష్టిసారించాలని కోరారు. బాడీబిల్డింగ్ ద్వారా సాధించిన ఫిట్‌నెస్, ఇతర క్రీడలకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. బాడీబిల్డింగ్ కష్టతరమైందన్నారు. ఇటీవల పోటీల్లో పతకాలు సాధించిన వారిని ప్రిన్సిపాల్ అభినందించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రెడ్డి శంకరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతినిధులు కోరాడ ఈశ్వరరావు, బిల్డర్‌లు పట్నాయక్, బాలకృష్ణ, చైతన్య కృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు

● జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వెన్నేటి



సూర్యనారాయణమూర్తిని సన్మానిస్తున్న సంఘ ప్రతినిధులు

దాసన్నపేట: గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వెన్నేటి సూర్యనారాయణమూర్తి అన్నారు. పాతూరి నాగభూషణం జయంతిని పురస్కరించుకుని గురజాడ స్మారక కేంద్ర గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం పట్టణశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రంథాలయ ఉద్యమ త్రిమూర్తులుగా అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచెర్ల హరిసర్వోత్తమ రావు, పాతూరి నాగభూషణంలు పేరుగాంచారన్నారు. విద్యార్థులు, యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇక్కడ అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అనంతరం సూర్యనారాయణమూర్తిని రాష్ట్ర, పట్టణ సంఘ ప్రతినిధులు రొంగలి పోతన్న, సముద్రాల గురుప్రసాద్‌లు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘ పట్టణశాఖ ఉపాధ్యక్షురాలు ఎం.సుభద్రాదేవి, ప్రధాన కార్యదర్శి మజ్జి కాంతారావు, కె.విమలారాణి, గోటేటి హిమబిందు, దేవరశెట్టి శ్రీరామమూర్తి, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నీటి చోరీ!

● నగరంలో అనధికార కొళాయిలు
● మోటార్లతో తోడేస్తున్న వైనం
● శివారు ప్రాంతాలకు అందని నీరు



కొళాయికి పైపు పెట్టి నీటిని తరలిస్తున్న దృశ్యం

విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలో నీటి చోరీ యథేచ్ఛగా సాగుతోంది. కొందరు అక్రమంగా కొళాయిలకు మోటార్లు పెట్టి నీటిని తోడేస్తున్నారు. దీంతో శివారు ప్రాంతాలకు నీరు అందడం లేదు. ఈవిషయమై స్థానికులు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకున్న దాఖలాలు లేవు.



33వ వార్డులో నీటి సమస్యను కమిషనర్‌కు వివరిస్తున్న మహిళ

విజయనగరం పట్టణంలో 14వేలకుపైగా వ్యక్తిగత కొళాయి కనెక్షన్లు ఉన్నాయి. నెల్లిమర్ల, రామతీర్థాలు, ముషిడిపల్లి వాటర్‌వర్క్స్ నుంచి నీటి సరఫరా అవుతోంది. వర్షాకాలంలో ప్రతిరోజు ఈ మూడు వాటర్‌వర్క్స్ ద్వారా 15 నుంచి 16ఎంఎల్‌డీ (మిల్లీలీటర్ ఫర్ డే) నీరు లభ్యమౌతోంది. అదే వేసవి కాలంలో అయితే నీటిలభ్యత తక్కువ కారణంగా 10ఎంఎల్‌డీ కంటే తక్కువగా రానుండడంతో పట్టణంలోని పలు ప్రాంతాల వారికి నీటి సమస్య ఎదురౌతోంది. పెరిగిన జనాభాకు సంబంధించి నీటి సరఫరా సరిపోవడం లేదు.

మోటార్లతో తోడేస్తున్నారు...

ప్రస్తుతం వర్షాకాలంలో వస్తున్న 15ఎంఎల్‌డీ నీరు అన్ని ప్రాంతాలకు సర్దుబాటు చేయవచ్చు. కొంత మంది కొళాయిలకు మోటార్ కనెక్షన్లు పెట్టి నీటిని తోడేస్తుండడంతో నీరు చాలని పరిస్థితి. పట్టణంలో దాదాపు 12నుంచి15 ప్రాంతాల్లో నీటి సరఫరా అంతంత మాత్రంగా ఉంది. ఈనెల 19న కమిషనర్ కనకమహాలక్ష్మి 33వ వార్డు పరిధిలోని పర్యటించారు. మహిళలు ఆమెను చుట్టుముట్టి నీటి సమస్య గురించి వివరించారు. పట్టణంలోని చాలా ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతుండగా, నీటి సమస్య లేమిటని, స్థానిక ఫిట్టర్‌ను ప్రశ్నించగా, నీరు తక్కువగా వస్తుందని ఆయన సమాధానమిచ్చాడు.

మోటారు బిగిస్తే చర్యలు

కొళాయిలకు మోటార్లు బిగిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ కనకమహాలక్ష్మి ప్రకటన చేశారు. మున్సిపల్ అధికారులు వార్డుల్లో పర్యటించి కొళాయిలు అక్రమంగా ఎన్ని ఉన్నాయి గుర్తించి సంబంధిత యజమానులపై చర్యలు చేపడతారన్నారు. ఏడాది క్రితం వాటర్‌వర్క్స్ సిబ్బంది పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించారు. కుళాయిలకు మోటార్లు బిగించే వారిని గుర్తించారు. ఆ తరువాత పట్టించుకోవడం మానేశారు. దీంతో కొళాయిలకు మోటార్‌లు బిగించే వారి సంఖ్య దాదాపు పెరిగిపోయింది. తాజాగా కమిషనర్ ప్రకటనతో వాటర్ వర్క్స్ సిబ్బంది ఆకస్మిక దాడులకు సిద్ధమవుతున్నారు. కొళాయిలకు మోటార్లు వినియోగించే వారి సంఖ్య తగ్గితే తప్ప పట్టణవాసులకు పూర్తిస్థాయిలో నీటి సమస్యకు పరిష్కారం లభించినట్టే. ఆదిశగా అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాల్సివుంది.

మట్టి వినాయక ప్రతిమలు వినియోగించండి

● కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు



మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న మంత్రి, తదితరులు

విజయనగరం టౌన్: పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు చెప్పారు. గణపతి ఉత్సవాలకు మట్టి ప్రతిమలు వినియోగించాలని కోరారు. స్పార్క్స్ స్వచ్ఛంద సంస్థ, పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీకి సంబంధించిన కార్యక్రమాన్ని కేంద్రమంత్రి అశోక్ ఆదివారం తన నివాసంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాల వల్ల వాతావరణం కలుషితమవుతుందన్నారు. ఐదా రేళ్లుగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న స్పార్క్స్, పర్యావరణ పరిరక్షణ ప్రతినిధులను ఆయన అభి నందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మీసాల గీత, చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, స్పార్క్స్ ప్రతినిధులు పి.వి.నర్సింహ రాజు, మేకా కాశీవిశ్వేశ్వరుడు, బి.బాబ్జీ, పద్మనాభం, ప్రసాద్‌రెడ్డి, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో 'మెరుగు'

విజయనగరం (ఆంధ్రజ్యోతి): సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో గురజాడ నివాసంలో ఆదివారం మెరుగు కార్యక్రమం నిర్వహించారు. ఔత్సాహిక రచయిత్రులు, కవులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. పీఎస్ఎస్ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సాహితీ స్రవంతి ప్రతినిధులు పి.శ్యామల, దూరి వెంకటరావు, మురళీకృష్ణ, మానాపురం చంద్రశేఖర్, ఈ.వరలక్ష్మీ, కాకినాడ కుసుమ, పల్లి శ్రీనివాసరావు, చిన్న సత్యనారాయణ, కోశాధికారిగా హైమావతి పాల్గొన్నారు. సాహితీ స్రవతి ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి నెలా సాహితీ గోష్ఠి, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మున్ముందు మరిన్ని సాహిత్య కార్యక్రమాలు చేపడతామన్నారు.

బీజేపీ గూటికి మాజీ సైనికులు

దాసన్నపేట: దేశ రక్షణకు సైనికులు చేసిన సేవలు మరువలేనివని బీజేపీ సీనియర్ నాయకుడు పాకలపాటి సన్యాశిరాజు అన్నారు. ఆదివారం ప్రధాని నరేంద్రమోదీ దేశాభివృద్ధికి చేస్తున్న కృషికిగాను 150మంది మాజీ సైనికులు బీజేపీలో చేరారు. వారికి పార్టీలోకి ఆహ్వానిస్తూ కండువా కప్పారు. ఈ సందర్భంగా పాకలపాటి సన్యాశిరాజు మాట్లాడుతూ మాజీ సైనికులు దేశానికి సేవచేసి విశ్రాంతి అనంతరం పార్టీకి సేవలందించడానికి ముందుకురావడం అభినందనీయమన్నారు. దేశరక్షణకు ఎంతోమంది సైనికులు ప్రాణాలు అర్పించారని తెలిపారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు మాట్లాడుతూ భారత సైనికుల సంక్షేమానికి ప్రధాని కృషి చేస్తున్నామని చెప్పారు. మాజీ సైనికులకు ఏడో వేతనం చెల్లించిన ఘనత బీజేపీకే దక్కుతుందని తెలిపారు. ఈసందర్భంగా సీనియర్ నాయకులు కుసుమంచి సుబ్బారావు మాజీ సైనికులను సన్మాంచారు. కార్యక్రమంలో మాజీ సైనికుల అసోసియేషన్ అధ్యక్షుడు దేవర ఈశ్వరరావు, వెంకటరావు, గోపాల రావు, వివేక్, నరసింగరావు, వైకుంఠ రావు, బీజేపీ నాయకులు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సన్యాసిరాజు

పేదల కోసమే ఉచిత వైద్య శిబిరాలు

రింగురోడ్డు: సాయిబాబా బోధన స్ఫూర్తితోనే పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించేందుకు శిబిరాలు నిర్వహిస్తున్నామని సాయి ఎముకల ఆసుపత్రి వైద్య నిపుణుడు, డాక్టర్ ఎ.శ్రీరామమూర్తి అన్నారు. ఆదివారం సాయి ఎముకల ఆసుపత్రి ఆవరణలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రోగులకు వైద్యసేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ సాయితత్వాన్ని అర్థం చేసుకోవాలన్నారు. ప్రేమ, సేవ ఆశయాలతో ముందుకు వెళుతున్నామన్నారు. సాయి ఆసుపత్రిలో లాప్రోస్కోపిక్ సర్జరీలతో పాటు ఎముకలు, కీళ్ళు, వివిధ శారీరక సమస్యలకు శస్త్రచికిత్సలు ఉచితంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి.వి.ఎస్.కుమార్, నాలుగెస్సుల రాజు, పద్మనాభం, ఆర్.ఎస్.ప్రసాద్, ఈశ్వర్, ఎ.ఎస్.ప్రకాశరావు, ముళ్లపూడి సుభద్ర, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీరామమూర్తి

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
99854 11514, 99854 11533, 08942- 281995,

A.C.O:(VZM)	S.R:(VIZIANAGARAM)	(S.KOTA)	365 రోజులు 24 గంటలూ మా సిబ్బంది మీకు అందుబాటులో...
99854 11533	8341080051	9985422247	

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనలు కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
99854 11066, 08942- 281994

K.Krishna, A.O	S.K.Bahudhur:	Bhaskar	Devi Prasad
99854 11522	99854 79944	9985406982	9985430326

365 రోజులు 24 గంటలూ మా సిబ్బంది మీకు అందుబాటు లో...

ఘంటసాల స్మారక కళాపీఠం నూతన కార్యవర్గం

విజయనగరం (ఆంధ్రజ్యోతి): ఘంటసాల స్మారక కళాపీఠానికి నూతన కార్యవర్గం ఆదివారం ఏర్పాటైంది. గౌరవ అధ్యక్షుడిగా పీవీ నర్సింహరాజు, అధ్యక్షుడిగా మేకా కాశీవిశ్వేశ్వరుడు, ప్రధాన కార్యదర్శిగా దవళ సర్వేశ్వరరావు, కోశాధికారిగా వైవీవీ సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా గ్రంధి విష్ణుమూర్తి రాజుతో కార్యవర్గ సభ్యులుగా పలువురు ఎంపికయ్యారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

లక్కవరపుకోట: మండలంలోని మల్లివీడు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిపై ఎల్.కోట పోలీసులు దాడులు చేశారు. పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి నుంచి రూ.3500 స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ ఎం.శ్రీనివాస్ తెలిపారు.

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	: జయజానకి నాయక
న్యూపూర్ణ	: నేనే రాజు నేనే మంత్రి
రంజని	: ఫిదా
శివరంజని	: ఆనందో బ్రహ్మ
హిమగిరి	: గౌతమ్‌నంద
సప్తగిరి	: లై
లీలామహల్	: జయజానకి నాయక
ఎన్‌సీఎస్	: నక్షత్రం

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3

ఆనందో బ్రహ్మ, నేనే రాజు నేనే మంత్రి, జయ జానకి నాయక, లై, అనబెల్

సమాచారం

గ్యాస్ ఏజెన్సీ ఫోన్ నంబర్లు

సాయి ఏజెన్సీ	: 08922-234523
ఎన్‌సీఎస్‌ఏజెన్సీ	: 08922- 224177, 233578
ఎన్‌వీఆర్ ఏజెన్సీ	: 08922-225810
శ్రీనివాసా ఏజెన్సీ	: 08922-224301, 285288

ఆర్టీసీ సమాచారం

విచారణ కేంద్రం	08922 225333
ఫిర్యాదుల విభాగం	7382923726
అడ్వాన్స్ బుకింగ్	08922 234911
టోల్‌ఫ్రీ నంబరు	1800 200 4599

ఎమర్జన్సీ సర్వీసెస్

పోలీస్	100
ఫైర్	101
ఆపద సమయాల్లో	108
బాలల సంరక్షణ కోసం	1098
కేంద్రాసుపత్రి అంబులెన్స్	08922 272124
ఘోషాసుపత్రి అంబులెన్స్	8008553401

రైతుబజారు ధరలు

కూరగాయలు	కిలో (రూ)
టమోటా (దేశవాళీ)	44-00
టమోటా(హైబ్రిడ్)	42-00
వంకాయలు	27-00
బీరకాయలు	22-00
బెండకాయలు	24-00
కాకర కాయలు	22-00
క్యాబేజీ	18-00
గోరు చిక్కుడు	22-00
దొండకాయలు	30-00
క్యారెట్	34-00
బీట్‌రూట్	25-00
ఉల్లిపాయలు	23-00
బంగాళదుంపలు	10-00
అల్లం	58-00
పచ్చిమిర్చి	45-00
క్యాప్సికమ్	50-00
కీర దోస	20-00

బంగారం ధరలు

24క్యారెట్లు (10 గ్రాములు)	30,150-00
22 క్యారెట్లు	27,740-00
వెండి కిలో	40,500-00

అమ్మో.. పందులు!

- వృద్ధులు, చిన్నారులపై దాడులు
- మొక్కుబడిగానే తరలింపు
- అయ్యకోనేరు గట్టుపై సంచారం
- బెంబేలెత్తుతున్న నగరవాసులు



కోనేరు గట్టుపై సంచరిస్తున్న పందులు

దాసన్నపేట: విజయనగరం పట్టణంలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. ఏ వార్డు చూసినా పందులు దర్శనమిస్తున్నాయి. పిల్ల పందులు వృద్ధులు, చిన్నారులపై దాడులకు పాల్పడుతున్నాయి. స్వచ్ఛంద సంస్థలు, వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ అధికారులను కలిసి పందులు పట్టణ శివారులకు తరలించేలా చూడాలని వినతిపత్రాలు ఇచ్చారు. యంతాంగ్రం మాత్రం మొక్కుబడిగానే పనులు చేపట్టి ఆ తర్వాత పట్టించుకోవడం మానేశారు. పందుల పెంపకందారులతో సమావేశం ఏర్పాటు చేసి పట్టణంలోకి పం దులు రాకుండా చూసుకోవాలని ఆదేశాలు జారీ చేసినా వారు బేఖాతరు చేస్తున్నారు. కొందరు పందుల పెంపకందారులు అయ్యకోనేరు ఉత్తరం గట్టుపై పందులను పెంచుతున్నారు. హోటల్‌లోని వ్యర్థాలను తీసుకువచ్చి వాటికి ఆహారాన్ని ఇస్తున్నారు. ఈవిషయమై చెరువు సమీపంలో ఉన్న వారు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారు లేరన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యర్థాలతో చెరువు నీరు కలుషితమవుతోందని, దుర్గంధంతో రోగాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఎప్పుడు దాడిచేస్తాయోనని ఆందోళన చెందుతున్నామని వారు పేర్కొంటున్నారు.

శివారుకు తరలించండి

పందుల నివారణపై మున్సిపల్ కమిషనర్, చైర్మన్‌కు పలుమార్లు వినతులు ఇచ్చినా పట్టించుకోవడం లేదు. గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. వీటిని పట్టణ శివారుకు ఎందుకు తరలించడం లేదో అర్థం కావడం లేదు. పందులు దాడులకు పాల్పడితే మున్సిపల్ యంత్రాంగమే బాధ్యత వహించాల్సి ఉంటుంది.

- సత్తి అచ్చిరెడ్డి, జాతీయ మానవ హక్కుల పాలకసంస్థ జిల్లా అధ్యక్షుడు

గుంపులు గుంపులుగా సంచారం



చెత్తను తింటున్న పందులు

పట్టణంలో ఏ కాలనీకి వెళ్లిన గుంపుగుంపులుగా పందులు సంచరిస్తున్నాయి. ఇవి ఎప్పుడు దాడులకు పాల్పడుతాయోనని పట్టణవాసులు ఆందోళనకు గురవుతున్నారు. పందులు నగరంలో సంచారం లేకుండా చూస్తామని పాలకులు హామీలు ఇస్తున్నారే తప్ప అమలు చేయడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి పట్టణంలో పందులు తిరగకుండా చర్యలు చేపట్టాల్సివుంది.

పంచాయతీలకు స్టాంపుడ్యూటీ నిధులు జమ చేయండి

- పీఆర్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అప్పలనాయుడు



మాట్లాడుతున్న అప్పలనాయుడు

దాసన్నపేట: గ్రామ పంచాయతీలకు రావలసిన రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ వాటా నిధులను ప్రభుత్వం వెంటనే జమ చేయాలని పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం మయూరి జంక్షన్ సమీపంలోని చాంబర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత సంవత్సర కాలంగా గ్రామ పంచాయతీలకు రాష్ట్ర కార్యాలయం నుంచి భూములకు సంబంధించిన స్టాంపు డ్యూటీ ఒక శాతం నిధులు, జిల్లా ట్రెజరీ కార్యాలయం నుంచి జమ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెలా ఇందుకు సంబంధించి గ్రామ పంచాయతీలకు నిధులు జమ చేయవలసిందని అన్నారు. గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన నిధులు ఇవ్వకపోగా, గ్రామ పంచాయతీలకు సంబంధించిన నిధులు జమ చేయకపోవడం అన్యాయమని తెలిపారు. గ్రామ పంచాయతీలను మోసం చేయడమేనని చెప్పారు. దీనిపై కలెక్టర్ చొరవ తీసుకుని ప్రతి నెలా నిధులు గ్రామపంచాయతీలకు జమఅయ్యేటట్టు చూడాలని కోరారు. కార్యక్రమంలో చాంబర్ ప్రతినిధులు రామేశ్వరరావు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులు వృత్తి ధర్మాన్ని పాటించండి

- సంక్షేమ ఫలాలు సామాన్యులకు అందించాలి
- కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు



కేంద్రమంతి అశోక్‌గజపతిరాజును సన్మానిస్తున్న దృశ్యం

దాసన్నపేట: పాత్రికేయులు వృత్తి ధర్మాన్ని పాటించి నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని కేంద్రమంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు అన్నారు. ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పలాలు సామాన్య ప్రజలకు చేరేలా కృషి చేయాలన్నారు. ఎలక్ట్రానిక్ మీడియాను కూడా జర్నలిస్టుల పరిధిలోకి తీసుకువచ్చేలా తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. ఉత్తరాంధ్ర పరిధిలోని మండలాల విలేఖరులకు రైల్వే పాసులు మంజూరు అయ్యేలా కృషిచేస్తానన్నారు. ప్రజలు మంచి వైపు ప్రభావితం అయ్యేలా జర్నలిస్టులు కృషి చేయాలని సూచించారు. సమాజహితం వైపు దృష్టిసారించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు, జిల్లా పరి షత్ చైర్‌పర్సన్ శోభాస్వాతిరాణి, ఎమ్మెల్యేలు మీసాల గీత, కె.ఎ. నాయుడు, చిరంజీవులు, ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్‌తో పాటు ఏపిడబ్ల్యూజె కేంద్రకమిటీ సభ్యుడు ఎ.ఆంజనేయులు, రాష్ట్ర ప్రతినిధులు ఐ.వి.సుబ్బారావు, డి.అచ్చుతరావు, జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు పాక రాజారావు విగ్రహావిష్కరణ

గంట్యాడ: విజయనగరం పట్టణంలోని రింగురోడ్డు వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో పాక రాజారావు విగ్రహాన్ని సోమవారం ఉదయం 9 గంటలకు ఆవిష్కరిస్తున్నట్లు గంట్యాడ మండల వికలాంగుల హక్కుల పోరాట సమతి అధ్యక్షుడు కరక వెంకటరమణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వికలాంగులు అందరూ హాజరుకావాలని కోరారు.

ప్రారంభమైన గణపతి మండపాల నిర్మాణం

శృంగవరపుకోట రూరల్: మండలంలో వినాయకచవితి నవ రాత్రుల సందడి ప్రారంభమైంది. మండపాల నిర్మాణాల్లో యువత నిమగ్నమయ్యారు. ఆదిదేవుడి పండగను చిన్నాపెద్దా తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

రికార్డులు సరిచేస్తున్న ఉపాధి సిబ్బంది

లక్కవరపుకోట: కేంద్ర బృందం మండలంలో పర్యటించనున్న దృష్టిలో ఉపాధి పథకం అధికారులు రికార్డులు సరిచేసుకోవడంలో నిమగ్నమయ్యారు. జిల్లాలో కేంద్ర బృందం పర్యటించనున్న దృష్ట్యా రికార్డులు అందుబాటులో ఉంచాలని, అధికారులు అడిగిన వెంటనే వివరాలు ఇవ్వాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

పొంచివున్న ప్రమాదం



గోస్తనీ నదిపై విరిగిన వంతెన రైలింగ్

జామి: మండలంలోని భీమసింగి రైల్వే గేటు సమీపంలో గోస్తనీ నదిపై ఉన్న వంతెనకు సంబంధించిన రైలింగ్ పలుచోట్ల విరిగిపోయింది. వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలా ఉంటే ఈ రైలింగ్ మరమ్మతులకు గురై ఏళ్లు గడుస్తున్నా మరమ్మత్తులకు నోచుకోలేదు. ఆర్‌అండ్‌బికి సంబంధించిన ఈ వంతెనను సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. వంతెనకు సమీపంలో రైల్వే గేటు ఉండడంతో గేటు పడే సమయాన వందలాది వాహనాలు స్థంభించి పోతాయి. గేటుఎత్తే సమయంలో వాహనాలన్నీ ఒక్కసారిగా కదులుతాయి. ఈసమయంలో ఒకదానిని ఒకటి తప్పించుకునే ప్రయత్నంలో ప్రమాదాలు జరిగే అవకాశముంది. వంతెన రైలింగ్ విరిగి ఉన్న కారణంగా వాహనాలు నదిలో పడిపోయే ప్రమాదముంది. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు త్వరితగతిన మరమ్మతులు చేసి రైలింగ్‌ను సరిచేయాలని వాహనచోదకులు కోరుతున్నారు.

పీఆర్‌సీ బకాయిలు చెల్లించాలి

చీపురుపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు బకాయి ఉన్న 10నెలల పీఆర్‌సీ వెంటనే చెల్లించాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మీసాల అప్పలనాయుడు తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం చాలా మంది తెలంగాణలో ఉద్యోగాలు నిర్వహిస్తున్నారని, అటువంటి వారిని ప్రత్యేక చొరవతో సొంత రాష్ట్రానికి తీసుకురావాలని కోరారు. 1984-96 స్పెషల్ టీచర్ల సర్వీసుకు నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలన్నారు.